పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 108 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 20-7-2026 పేజీలు 12 వేల 5/-


## 3 దాకా గాంధీభవన్‌కు

# రావొద్దు..

- 'సర్' ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ పూర్తయ్యేదాకా క్షేత్రస్థాయిలోనే ఉండండి
- 25 స్థానాల్లో వెనుకబడ్డాం.. బాధ్యులు స్పందించండి
- బీఎల్‌వోల రిపోర్టులపైనే ఆధారపడొద్దు
- పార్టీ బీఎల్‌ఏలను సమర్థంగా ఉపయోగించుకోండి
- సర్‌పై నాయకులు, పార్టీ శ్రేణులకు సీఎం దిశానిర్దేశం

## నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవులు అడగొద్దు..

**హైదరాబాద్, జూలై 19 : మీడియా టుడే**
సర్ ప్రక్రియకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ గడువును ఎన్నికల సంఘం ఆగస్టు 3 వరకు పొడిగించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేశారు. పెరిగిన సమయాన్ని అవకాశంగా తీసుకొని పార్టీ శ్రేణులంతా ఆగస్టు 3వ తేదీ దాకా క్షేత్రస్థాయిలో శ్రమించాలని అన్నారు. ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ పూర్తయ్యేదాకా నామినేటెడ్ పోస్టులని, పార్టీ పదవులని ఎవ్వరూ గాంధీ భవన్‌కు రావొద్దని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా వచ్చినా.. ముఖ్యనాయకులు వారికి అపాయింట్‌మెంట్లు ఇవ్వవద్దని పేర్కొన్నారు. సర్ అంశంలో నియోజకవర్గాల బాధ్యుల పనితీరుపై ఆదివారం ఆయన వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహ్హ?షగౌడ్, మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సర్‌కు సంబంధించి నియోజకవర్గ ఇన్‌చార్జులు, సమన్వయ కర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 119 నియోజకవర్గాలు ఉంటే.. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్ ప్రక్రియపై కేవలం 489 సమావేశాలు జరగాయని అన్నారు. సర్ అంశంలో 25 నియోజకవర్గాల్లో పని తీరు బాగోలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో నాలుగు నియోజకవర్గాల్లో అసలు పనే జరగలేదన్నారు. బాగా వెనుకబడిన నియోజకవర్గాల బాధ్యులు ఇప్పటికైనా స్పందించాలన్నారు. కొందరు నాయకులు హైదరాబాద్‌కే పరిమితమయ్యారని, తమ నియోజకవర్గాల్లో పని చేయట్లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. సోమవారం నుంచి ఆగస్టు 3 వరకు నాయకులంతా క్షేత్రస్థాయిలోనే ఉండి సర్‌పై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. పది మంది ఇన్‌చార్జి మంత్రులు సోమవారం అన్ని జిల్లాల్లో సర్‌పై సమీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఎంపీలు పార్లమెంటు సమావేశాల్లో ఉన్నా.. వారు ఇన్‌చార్జులుగా ఉన్నచోట్ల ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలన్నారు. సరిగా పనిచేయని పక్షంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. పార్టీ సర్ ఇన్‌చార్జులు ఆయా నియోజకవర్గాల్లో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు.. బూత్‌లెవల్ అధికారుల(బీఎల్‌ఓలు) రిపోర్టుల కంటే పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్‌ఏలు) రిపోర్టుల పరిశీలనకే ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. బీఎల్‌ఓల రిపోర్టులపైనే ఆధారపడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పార్టీ బీఎల్‌ఏలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. బాగా పని చేసిన వంద మంది బీఎల్‌ఏలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీతో ఫొటో దిగే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నేతలంతా వచ్చే పది రోజులూ ఎన్నికల ప్రచారం తరహాలో నియోజకవర్గంలో పర్యటించాలని స్పష్టం చేశారు. ఈ నెల 30న మరోసారి పూర్తి స్థాయి సమీక్ష నిర్వహిస్తామని, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా



నివేదికలు తీసుకుంటామని చెప్పారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరింత బాధ్యత తీసుకుని ఇన్‌చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌చార్జ్‌లను సమన్వయం చేయాలని సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. ఇక, టీపీసీసీ చీఫ్ మహ్హ?షగౌడ్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలకు సర్ ప్రక్రియ ఎంతో కీలకమని, నాయకులంతా తమ నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

## రైతుల పాలిట రాక్షసుడు

# రేవంత్‌రెడ్డి: హరీశ్



**సిద్దిపేట జూలై 19 మీడియా టుడే**
బీఆర్‌ఎస్ పాలనలో రైతుల పాలిట కేసీఆర్ అపద్భాందవుడిలా మారితే, కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి రాక్షసుడిలా మారాడని బీఆర్‌ఎస్ డిప్యూటి ఫ్లోర్ లీడర్, హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిలా కాకుండా హిట్లర్‌లా వ్యవహరిస్తున్నాడని, పదవులు ఎవరికి, ఎప్పటికి శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మోటర్లను నడిపించి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సిద్దిపేట జిల్లా అల్లీపూర్ గ్రామం నుంచి రంగనాయకసాగర్ వరకు రైతులు పాదయాత్ర నిర్వహించారు. 15 కిలోమీటర్లు సాగిన పాదయాత్రలో పాల్గొన్న హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాళేశ్వరం నుంచి రంగనాయ కసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్‌లకు నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రతోనైనా సీఎం రేవంత్‌రెడ్డి కండ్లు తెరవాలని, లేదంటే రైతుల కోపా గ్నికి కాంగ్రెస్ ప్రభుత్వం బలికాక తప్పదని హెచ్చరించారు. ప్రస్తుతం కాలం తెచ్చిన కరువు కాదని, కావాలని నీరు విడుదల చేయ కుండా కాంగ్రెస్ తెచ్చిన కరువు ఇదని మండిపడ్డారు.

## 'రేవంత్‌రెడ్డి ఒట్టు అంటే ఆ పని ఫట్టు'

### తెలంగాణ రక్షణసేన అధినేత్రి కల్వకుంట్ల కవిత

**కోరుట్ల, జూలై 19 మీడియా టుడే**
'సీఎం రేవంత్‌రెడ్డి ఏదైనా ఒట్టు వేసి చెబితే.. ఆ పని ఫట్టే' అని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు. రైతులకు సాగునీరు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఆదివారం జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభలో ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో వర్షపాతం తక్కువగా ఉన్నప్పటికీ ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదని మండిపడ్డారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను నింపి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించవచ్చన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు.

## సనాతన ధర్మ పరిరక్షణకు

# కృషి చేయాలి



- ఈటల రాజేందర్
- హనుమాన్ చాలీసా మహాయజ్ఞంలో పాల్గొన్న ఎంపీ
- భారతీయ సంస్కృతిని కాపాడాలని పిలుపు
- ధర్మ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

**హైదరాబాద్, జూలై 19: మీడియా టుడే**
నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన హనుమాన్ చాలీసా మహాయజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధువులు, సంతులు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొని అనంతరం నిర్వహించిన సభలో ప్రసంగించారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా లక్షలాది మంది సాధువులు, సంతులు, కోట్లాది మంది భక్తులు వివిధ రూపాల్లో చేస్తున్న సేవలు అభినందనీయమని ఈటల రాజేందర్ అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ హైందవ ధర్మ పరిరక్షణ కోసం చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ పునరంకిత భావంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశ చరిత్రలో శివాజీ మహారాజ్ సేవలు శాశ్వతంగా నిలిచిపోతాయని తెలిపారు. ప్రపంచ శాంతి, సర్వేజనుల సంక్షేమాన్ని కోరే గొప్ప సంప్రదాయం భారతీయ ధర్మానిదేనని ఈటల రాజేందర్ అన్నారు. ఒకప్పుడు ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిన భారతదేశం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ, ప్రస్తుతం భారతీయ సంస్కృతి, ఆలయాల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.


## పార్లమెంట్ మార్చ్ విజయవంతం

# చేయండి..

### సోనమ్ వాంగ్‌చుక్

- ఆస్పత్రి నుంచి మద్దతుదారులకు సందేశం
- అరెస్టుపై అభ్యంతరం వ్యక్తం
- ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు

**న్యూఢిల్లీ, జూలై 19 మీడియా టుడే**
ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టిన పర్యావరణవేత్త, ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ అరెస్టు అనంతరం సఫ్దర్‌జంగ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆస్పత్రి నుంచి తన మద్దతుదారులకు సందేశం పంపిన ఆయన, ఈ నెల 20న నిర్వహించనున్న పార్లమెంట్ మార్చ్‌ను విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై నిరసనలు కొనసాగుతున్న సమయంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనకు సంఘీభావంగా సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. 21 రోజుల పాటు దీక్ష కొనసాగించిన అనంతరం ఢిల్లీ పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. ఆస్పత్రి నుంచి విడుదల చేసిన సందేశంలో సీజేపీ చేపట్టిన ఉద్యమాన్ని రెండో స్వాతంత్ర్య ఉద్యమంగా అభివర్ణించిన వాంగ్‌చుక్, ప్రజలు పెద్ద సంఖ్యలో పార్లమెంట్ మార్చ్‌లో పాల్గొనాలని కోరారు. భయం లేని, అసమానతలు లేని భారతదేశ నిర్మాణమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. తన నిరాహార దీక్షను అడ్డుకుని అరెస్టు చేయడం అన్యాయమని ఆయన వ్యాఖ్యానించారు. అయితే సోమవారం నిర్వహించనున్న పార్లమెంట్ మార్చ్‌కు అనుమతి లేదని ఢిల్లీ




పోలీసులు స్పష్టం చేశారు. అయినప్పటికీ మార్చ్‌ను నిర్వహించి తీరుతామని సీజేపీ నాయకులు ప్రకటించారు. దీంతో రాజధానిలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై సఫ్దర్‌జంగ్ ఆస్పత్రి వైద్యులు స్పందించారు. దీర్ఘకాల నిరాహార దీక్ష కారణంగా శరీరానికి అవసరమైన ద్రవాలు అందిస్తున్నామని, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోందని వెల్లడించారు. మొదట్లో వైద్యం తీసుకోవడానికి సోనమ్ వాంగ్‌చుక్ నిరాకరించినట్లు వైద్యులు తెలిపారు. కౌన్సెలింగ్ నిర్వహించినప్పటికీ ఆయన అంగీకరించకపోవడంతో కుటుంబ సభ్యుల సహకారం కోరినట్లు వెల్లడించారు. మరోవైపు కోర్టు సూచనల మేరకే ఆయనను అరెస్టు చేసినట్లు ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# అర్హులైన ఒక్కఓటు కూడా కోల్పోవద్దు

## - మహేష్ కుమార్ గౌడ్


**హైదరాబాద్, జూలై 19 మీడియా టుడే**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ అత్యంత కీలకమైందని, అర్హులైన ఒక్క ఓటు కూడా కోల్పోకుండా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా పనిచేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన జూమ్ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, నాయకులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఏమాత్రం నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో పార్టీ నాయకులు ప్రత్యేక దృష్టి సారించి ఓటర్లకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. బూత్ స్థాయిలో జరుగుతున్న పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆగస్టు 3వ తేదీ వరకు నాయకులందరూ ఎస్ఐఆర్ ప్రక్రియపైనే పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించాలని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు పనులను వేగవంతం చేసి బూత్ స్థాయి ప్రతినిధులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ కారణంగా ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.



# ట్రంప్ సంతకానికి విలువ లేదు

- ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ
- అమెరికాపై ఇరాన్ తీవ్ర విమర్శలు
- ఒప్పందం ఉల్లంఘించిందని ఆరోపణ
- ఉద్రిక్తతలు మరింత పెరిగే సూచనలు

**టెహ్రాన్, జూలై 19 మీడియా టుడే**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకానికి ఎలాంటి విలువ లేదని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఇరాన్, అమెరి కా మధ్య కుదిరిన తాత్కాలిక శాంతి అవగాహన ఒప్పందాన్ని అమెరికానే ఉల్లంఘించిందని ఆరోపించారు. ఇరాన్ ప్రజలను ఉద్దేశించి విడుదల చేసిన సందేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది జూన్ 18న ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందాన్ని అమెరికా పదేపదే ఉల్లంఘిస్తోందని ఖమేనీ విమర్శించారు. ఒప్పందాలకు కట్టుబడి ఉండకపోవడం, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడం అమెరికా వైఖరికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ పరిణామంతో ట్రంప్ సంతకం విలువలే నిదని తేలిపోయిందని ఎద్దేవా చేశారు. ఇరాన్‌పై ఒత్తిడి పెంచే ప్రయత్నాలను అమెరికా కొనసాగిస్తే తగిన గుణపాఠం చెబుతా మని మొజ్తబా ఖమేనీ హెచ్చరిం చారు. ప్రతిఘటన శక్తులతో కలిసి తగిన విధంగా స్పందిస్తామని స్పష్టం చేశారు. తమ దేశ భద్రత, సార్వభౌమాది ,కారాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటా మని పేర్కొన్నారు. తాత్కాలిక ఒప్పందం ప్రకారం 60 రోజుల్లో తుది ఒప్పందంపై ఇరు దేశాలు చర్చలు జరపాల్సి ఉన్నప్పటికీ, ఆ ప్రక్రియకు విఘాతం కలిగిందని ఇరాన్ పేర్కొంది. ఇటీవల అమెరికా ఇరాన్‌పై దాడులు జరపగా,



ప్రతిగాఇరాన్ కూడా గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు నిర్వహించినట్లు వెల్లడించింది. దీంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా ఇప్పటికే ఒప్పంద నిబంధనలను ఉల్లం ఘించినందున తాము కూడా అవగాహన ఒప్పందంలోని కొన్ని నిబంధనల అమలును నిలిపివేసినట్లు ఇరాన్ ఉపవిదేశాంగ మంత్రికాజెమ్ ఘరీబాబాది ప్రకటించారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై యువత తిరుగుబాటు

**యువతను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం**

**చిలుకూరు లో ఘనంగా ఏఐవైఎఫ్ జిల్లా 3వ మహాసభలు**

**కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**చిలుకూరు :-జులై 19(మీడియా టుడే )**
దేశాన్ని అభివృద్ధి పేరుతో కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్న కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం యువత భవిష్యత్తుతో ప్రమాదకరంగా చెలగాటమాడుతున్నాయని, యువతను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం ప్రారంభమైందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర ముఖ్య అతిధిగా హాజరై పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ సూర్యపేట జిల్లా 3వ మహాసభలు చిలుకూరు లోని కస్తూరి అప్పారావు హాల్ లో నిర్వహించగా, పెద్ద ఎత్తున జెండాలు చేతబూని యువజన ప్రదర్శన చేస్తూ... విద్య, వైద్య, ఉపాధి హక్కుల కోసం...మార్క్సిజం, లెనినిజం సిద్ధాంతం వర్ధిల్లాలి అంటూ నినాదాలు ఇవ్వడం జరిగింది. ఈ మహాసభల సూచికంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల శ్రీనివాసరావు జెండాను ఎగురవేసి మహాసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర. మాట్లాడుతూ ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ లక్షలాది ఉద్యోగ అవకాశాలను కాలరాస్తుండగా, మరోవైపు కాంట్రాక్టీకరణ, ఔట్‌సోర్సింగ్, గిగ్ ఎకానమీ పేరుతో శాశ్వత ఉద్యోగాలనే అంతం చేసే కుట్ర జరుగుతోందన్నారు . చదివిన యువత ఉద్యోగాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే, పాలకులు మాత్రం ప్రచారాలతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ప్రభుత్వ విద్యా--వైద్య రంగాల నిర్వీర్యం, కార్మిక హక్కుల హరణ వంటి సమస్యలపై కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సమాధానం చెప్పాలని ఏఐవైఎఫ్ సూర్యపేట జిల్లా మహాసభ డిమాండ్ చేస్తోందన్నారు. సూర్యపేట జిల్లాలో పరిశ్రమల కొరత, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం, యువత వలసలు, రైతు కుటుంబాల ఆర్థిక సంక్షోభం, ప్రభుత్వ కళాశాలలు--హాస్టళ్లలో మౌలిక వసతుల లేమి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత, పెరుగుతున్న ప్రైవేట్ విద్యా--వైద్య దోపిడీ యువత జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తున్నాయన్నారు . ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు ప్రజలను అప్పుల్లోకి, నిరాశలోకి నెట్టివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . ఉద్యోగం అడిగితే నిర్బంధం, హక్కులు అడిగితే కేసులు, ప్రశ్నిస్తే అరెస్టులు అనే నిరంకుశ ధోరణిని వారు తీవ్రంగా ఖండించారు. యువతను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే రాజకీయాలకు సూర్యపేట జిల్లా మహాసభ గట్టి హెచ్చరిక జారీ చేయాలని వారు పిలుపునిచ్చారు . సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్ట (యాదాద్రి భువనగిరి జిల్లా)లో జరిగే ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా యువజన ఉద్యమాలకు కొత్త దిశను నిర్దేశిస్తామని చాకలీ ప్రకటిస్తోందన్నారు. “శాంతి, అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం” అనే సిద్ధాంతంతో శాశ్వత ఉద్యోగాల సాధన, కాంట్రాక్టీకరణ--ఔట్‌సోర్సింగ్ రద్దు, గిగ్ వర్కర్లకు పూర్తి కార్మిక హక్కులు, ప్రభుత్వ విద్య--వైద్య రంగాల బలోపేతం, ప్రజా వనరుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం రాజీలేని పోరాటాలను ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు . పాలకులు ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు ఏఐవైఎఫ్‌పోరాటాలు ఆగవని, యువత గళం వినిపిస్తే పాలకులు మెడలు వంచక తప్పదని, ఇదే సూర్యపేట




జిల్లా మహాసభల సందేశమన్నారు. అదే విధంగా సీపీఐ సూర్యపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు. మాట్లాడుతూ నేటి యువత కేవలం ఉద్యోగం సాధించడం మాత్రమే కాకుండా, సమాజాన్ని శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకునే సైద్ధాంతిక అవగాహన కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. “శాంతి,అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం” అనే చాకలీ సిద్ధాంతాన్ని యువతలో విస్తృతంగా తీసుకెళ్లి, ప్రజా సమస్యలపై చైతన్యం పెంపొందిస్తూ ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. రాష్ట్ర మహాసభలు యువతకు సైద్ధాంతిక దిశానిర్దేశం చేసి, ప్రజా ఉద్యమాలను మరింత శక్తివంతం చేసే వేదికగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మహాసభలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ్ళ ధనుంజయ నాయుడు, ఏఐవైఎఫ్ సూర్యపేట జిల్లా కార్యదర్శి చేపూరి కొండల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడెల్లి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగరాజు, సైదులు, వీరన్న, శ్రీను....సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ భాద్యులు బద్దం కృష్ణా రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ సాహెబ్ అలీ, మండవ వెంకటేశ్వర్లు, ఒ.ఎ. లటీఫ్, గుండు వెంకటేశ్వర్లు, బత్తిని హనుమంత రావు, ప్రజా సంఘాల బాధ్యులు పిల్లుట్ల కనకయ్య, రేమిడల రాజు, చిలువేరు ఆంజనేయులు లతో పాటు వివిధ మండలాల నుండి 100మంది కార్యకర్తలు పాల్గొన్నారు

# తైక్వాండోతో క్రమశిక్షణ.. స్పోర్ట్స్ కోటాతో ఉద్యోగ, విద్యా అవకాశాలు

**అచ్చంపేటలో ఘనంగా జిల్లా స్థాయి పాండ్ ఛాంపియన్షిప్-2026**

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 19):**
క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు పోకల మనోహర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు వెన్ను శ్రీనివాసులు అన్నారు.నాగర్‌కర్నూల్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అచ్చంపేట పబ్లిక్ క్లబ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్--2026 పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన సబ్ జూనియర్, క్యాడెట్, జూనియర్, సీనియర్ విభాగాల క్రీడాకారులు క్యోరుగి, పూమ్సే విభాగాల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు పోకల మనోహర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు వెన్ను శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తైక్వాండో వంటి మార్షల్ ఆర్ట్స్ యువతలో ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించే పట్టుదల, ఏకాగ్రతను అలవర్చుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తల్లిదండ్రులు, క్రీడా సంఘాలు మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కే. శ్రీహరి మాట్లాడుతూ తైక్వాండో ఒలింపిక్ క్రీడగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని తెలిపారు. జాతీయ, రాష్ట్ర ప్రభుత్వాల్లో విద్య, ఉద్యోగ అవకాశాల్లో స్పోర్ట్స్ కోటా కింద 2 శాతం రిజర్వేషన్ అమలులో ఉందని చెప్పారు. తైక్వాండో ద్వారా అనేక మంది ప్రభుత్వ ఉద్యోగాలు, బీటెక్ కళాశాలల్లో ప్రవేశాలు సాధించారని గుర్తుచేశారు. ఈ ప్రాంతానికి చెందిన యువత కూడా క్రీడల్లో రాణించి స్పోర్ట్స్ కోటా ద్వారా ఉన్నత అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన 46 మంది క్రీడాకారులను ఆగస్టు 8, 9, 10 తేదీల్లో కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను అక్టోబర్‌లో




మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయినిలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నట్లు వెల్లడించారు. జిల్లా స్థాయి పోటీల నిర్వహణకు ఆతిథ్యమిచ్చి సహకరించిన అచ్చంపేట పబ్లిక్ క్లబ్ నిర్వాహకులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు అంగిరేకుల బిక్షపతి, తైక్వాండో అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు, పబ్లిక్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కానోజ్ మనోహర్ ప్రసాద్, సహాయ కార్యదర్శి మహమ్మద్ ఫయీం, కోశాధికారి పోకల ప్రవీణ్, మాజీ సర్పంచ్ పిల్లి హరిచంద్ర, పబ్లిక్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, గౌరవ సభ్యులు, నాగర్‌కర్నూల్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి బి. శేఖర్, కోచ్‌లు, రెఫరీలు, న్యాయనిర్ణేతలు, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# గోదాల్ గ్రామంలో సర్ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ రివ్యూలో పాల్గొన్న ఎమ్మెల్యే



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 19):**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో సర్ ఓటర్ నమోదు ప్రక్రియ గడువును ఆగస్టు 3వ తేదీ వరకు పొడిగించడం జరిగింది. ఇప్పటివరకు కొన్ని గ్రామాల్లో 75% నుండి 80% వరకు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు అధికారులు నివేదికలు అందించారు. ఇది చాలా సంతోషించదగ్గ విషయం, అని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం గోదల గ్రామంలో ఆదివారం కొనసాగుతున్న సర్ ప్రక్రియ ఓటర్ మ్యాపింగ్ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దిశగా కష్టపడిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.కానీ, మనకు ప్రతి ఒక్క ఓటూ ఎంతో కీలకం, ప్రతి ఒక్క ఓటు మన కోసమే. అందుకే 80% పూర్తయిందని మనం నిర్లక్ష్యం చేయకూడదని. మిగిలిన 20% ఓట్లను కూడా వదలకుండా నమోదు చేయించాలని,నేను మీ అందరికీ ఇచ్చే ముఖ్యమైన సూచన ఏంటంటే: మీరు ఇప్పటికే స్కాన్ చేసిన పేపర్లను (డాక్యుమెంట్లను) మరొక్కసారి క్షుణ్ణంగా రీ-చెక్ చేయండి. ఎక్కడైనా చిన్న తప్పులు దొర్లినా, సాంకేతిక లోపాలు ఉన్నా వాటిని వెంటనే సరిదిద్దండి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే మన లక్ష్యం కావాలని అన్నారు.రాబోయే ఈ రెండు మూడు రోజులు మరింత అప్రమత్తంగా ఉండి, ఈ ప్రక్రియను 100% విజయవంతం చేయాలని డాక్టర్ వంశీకృష్ణ సిబ్బందిని కోరారు.

# రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సన్మానం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 19 :**
ఆర్మూర్ పట్టణంలోని రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యములో జిరాయత్ నగర్ లోగల విద్యా హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమములో రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, సామాజిక వేత్తలు తులసి పట్వారి, ఖాందేష్ సత్యం లకు శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ ఖాందేశ్ మాట్లాడుతూ సామాజిక వేత్త తులసి పట్వారి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రత్యేకంగా పర్యవరణం పైన ప్రజలకు చైతన్య వంతం చేస్తున్న సందర్భములో ఇటీవల జాతీయ సంస్థ పాన్ ఇండియా అనే సంస్థ హైదరాబాద్ లో పర్యావరణం పైన ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో జాతీయ స్థాయిలో పర్యావరణ మిత్ర బిరుదు పొంది మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా తులసి పట్వారికి ఘనంగా సన్మానించడం గొప్ప విషయం అన్నారు. అదేవిదంగా మరొక సభ్యులు సామాజిక వేత్త, ప్రజా సేవకుడు ఖాందేష్ సత్యం ఇటీవల ఆర్మూర్ పట్టు చేనేత సహకార సంఘం డైరెక్టర్ గా అత్యధిక మెజారిటీతో గెలవడం గొప్ప విషయమన్నారు. సంస్థ సభ్యులందరం కలిసి తమవంతు కృషిగా పేద ప్రజలకు ఆదుకునే కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. రక్షా స్వచ్ఛంధ సేవా సంస్థ తరపున రాబోయే రోజుల్లో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు జిందం




నరహరి, ఎస్ జి శ్రీకాంత్, కోశాధికారి గౌనె శ్రీధర్, మీరా శ్రావణ్ సభ్యులు గోక శరత్, ఖోడే శ్రీనివాస్, బండారి నరేశ్, దీపక్, మహేష్, రాజేష్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖాన నందు ఏర్పాటు చేసిన సమగ్ర సవరణ

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 19 న్యూస్,**
ఈ రోజు డాక్టర్స్ కాలనీ డివిజన్ భగత్ సింగ్ నగర్ బస్తీ దవాఖాన నందు ఏర్పాటు చేసిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) కార్యక్రమాన్ని BLOμs తో కలిసి పర్యవేక్షించిన RDO జగదీశ్వర్ రెడ్డి గారు, MRO వేణు గోపాల్ గారు, VRO ఈశ్వర్ గారు,కాంగ్రెస్ పార్టీ దీూూ'ం నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ గారు,ఇమ్రాన్ అలీ గారు, చిన్న గారు,తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయాలి:రేషన్ డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు సాగర్ల శివరావు



**చిలుకూరు:- జూలై 19 (మీడియా టుడే )**
చిలుకూరు మండలంలోని అన్ని రేషన్ కార్డుదారులు తమ రేషన్ కార్డులకు సంబంధించి ఈ-కేవైసీ ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన గడువు జూలై 31 లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని రేషన్ డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు సాగర్ల శివరావు తెలిపారు .రేషన్ కార్డులో నమోదైన ప్రతి సభ్యుడు తప్పనిసరిగా సమీపంలోని చౌకధరల దుకాణానికి వెళ్లి ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులోగా ఈ-కేవైసీ పూర్తి చేయని సభ్యులకు భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రేషన్ సేవల కొనసాగింపులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు,అనారోగ్యంతో బాధపడుతున్నవారు లేదా ఇతర కారణాల వల్ల స్వయంగా చౌకధరల దుకాణానికి హాజరు కాలేని వారి వివరాలను సంబంధిత చౌకధరల దుకాణ డీలర్లకు ముందస్తుగా తెలియజేయాలని సూచించారు. మండలంలోని రేషన్ కార్డుదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసి ప్రభుత్వ సేవలను నిరంతరాయంగా పొందాలని రేషన్ డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు సాగర్ల శివరావు విజ్ఞప్తి చేశారు.

# శ్రీ వెంకటేశ్వర ఆలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 19 :**
ఆర్మూర్ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ఆదివారం స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, పేరుకుపోయిన చెత్త చెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి శుభ్రపరిచారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వచ్ఛ భారత్ నిర్వహించడం మా అదృష్టమన్నారు. ప్రతి రోజు ఆలయానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసరాలను శుభ్రం చేశామన్నారు. ఆలయం చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు మొత్తం తొలగించామన్నారు. దీనికి ఆలయ కమిటీ సభ్యులు సహాయ సహకారాలు అందించారన్నారు. మాన చుట్టుపక్కల ఉన్న ప్రతి గుడి, బడి, ప్రభుత్వ కార్యాలయాలలో ఇటువంటి స్వచ్ఛ కార్యక్రమాలు 63 వారాలుగా నిర్విరామంగా కొనసాగిస్తున్నామన్నారు. ఇకముందు కూడా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గడ్డం సంజీవ్ రెడ్డి, ఆలయ అర్చకులు చిలుకమర్రి ఆనంద్ బాబు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, జంగిడి బోజన్న, సుమన్, కుకింగ్ నరేష్, కృషివర్ధన్, బోడమీది ప్రశాంత్, గుర్రం రాకేష్, ఈనాడు వినోద్ కుమార్, రాహుల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# రాంనగర్‌లో నూతన కార్యవర్గానికి సన్మానం



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 19 :**
ఆర్మూర్ పట్టణంలోని పట్టు చేనేత సహకార సంఘానికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి సహస్రార్జున కమిటీ తరపున ఘనంగా సన్మానిం చారు. పట్టణ కేంద్రంలోని రాం నగర్ లో గల రామాలయంలో ఆదివారం సహస్రార్జున కమిటీ అధ్యక్షులు బోచ్కర్ దత్తాద్రి, కార్యదర్శి డీకే. శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పట్టు చేనేత సహకార సంఘం అధ్యక్షులు గంగా మోహన్ చక్రు, ఉపాధ్యక్షులు షికారి శ్రీనివాస్, కార్యదర్శి బోచ్కర్ లక్ష్మీనారాయణ, కోశాధికారి బదాం రాజ్ కుమార్ లకు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టు చేనేత సహకార సంఘం అధ్యక్షులు గంగామోహన్ చక్రు మాట్లాడుతూ పట్కరీ క్షత్రియ సమాజ్ మరియు పట్టు చేనేత సహకార సంఘ సభ్యుల కోరిక మేరకు ప్రభుత్వ మరియు దాతల సహకారంతో నూతన బిల్డింగ్ నిర్మాణం చేస్తామని, ఓట్లు తొలగిపోయిన సభ్యులను కూడా మళ్లీ సంఘంలో చేర్చుటకు ప్రయత్నం చేస్తామని అన్నారు. సమాజ సభ్యులందరూ ఒకరితో ఒకరు సహకరించుకుంటూ ఐకమత్యంతో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 16 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ థోండి ఈశ్వర్, డీకే శ్రీహరి, డమాంకర్ రవీందర్, నగరి వినోద్, బారడ్ ప్రవీణ్, గట్టడి సత్యనారాయణ, కర్తన్ విజయ్ పాల్, పోహార్ విటోబా శేఖర్, థోండి వినోద్, హజారి ఈశ్వర్, వైద్య గణేష్, జికే విజయేంద్ర, నీరజ్, బచ్చేవాల్ రవి, గట్టడి బాబు, మామిడి లక్ష్మీనారాయణ, బారడ్ అర్వింద్, కార్తీక్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోలూర్ రేషన్ షాపులో ఈకేవైసి ప్రారంభం

**తానూర్ మీడియా టుడే జులై 19**



మండలంలోని కోలూర్ గ్రామ రేషన్ దుకాణంలో ఆదివారం కొత్త రేషన్ కార్డుదారులు కొత్తగా పేర్లు చేర్చుకున్న లబ్దిదారుల కోసం ఈ కే వి సి ప్రక్రియను సర్పంచ్ మాధవ రావు ప్రారంబించారు . ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ విధిగా ఈకేవైసి పూర్తి చేసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ శంకర్ నాయకులు భూమారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వయోజనులందరూ ఓటుహక్కు ఉండాలి

**KLR BLO\T ఇంటింటికి తిరిగి ఎన్యూమరేషన్ ఫామ్స్ ఇస్తున్నారు.**

**RK|ŸÚsÁ+ÿË SIR హెల్ప్ డెస్క్ ను సందర్శించిన కిచ్చెన్న**

**ఘనంగా సన్మానించిన సరూర్ నగర్ కాంగ్రెస్ నేతలు.**



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 19 న్యూస్,**
ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.ఆర్కేపురం డివిజన్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన SIR హెల్ప్ డెస్క్ టెలిఫోన్ కాలనీలో KLR సందర్శించారు. బూత్ నుంచి వచ్చిన మహిళా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫామ్స్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఖూ= మాట్లాడుతూ... నగరంలో ఉండే ఓటర్లు... కొంతమందికి సొంత ఊర్లో ఒకటి, పట్టణంలో మరోకటి ఓటుహక్కును కలిగి ఉంటున్నారని తెలిపారు. రెండుచోట్ల ఓట్లు ఉండటం నేరమని చెప్పారు. వయోజనులందరూ కొత్త ఓటును నమోదు చేసుకోవాలని లక్ష్మారెడ్డి సూచించారు.అనంతరం దీూాలను కలిసి ఓటర్ ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియ ఎలా కొనసాగుతుందని అడిగి తెలుసుకున్నారు. 40శాతానికి పైగా ఓటర్లు తమ ఓటును అప్ డేట్ చేసుకున్నారని కిచ్చెన్నగారికి వివరించారు. ఆర్కేపురం వచ్చిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని సరూర్ నగర్, డాక్టర్స్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ డివిజన్ల నాయకులు, అధ్యక్షులు, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## విద్యుత్తు సరఫరా పునరుద్ధరణే మా లక్ష్యం
### - దూలం మమత సతీష్ గౌడ్



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూలై 19:** కొడకండ్ల మండల కేంద్రంలో విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ సాఫీగా జరిగేలా చేయడమే లక్ష్యంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం పని చేస్తుందని కొడకండ్ల గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శనివారం రోజు కరెంట్ సమస్యలు తగ్గించేందుకు ఎస్సీ కాలనీ లో ఏర్పాటు చేసిన 25 కె.వి ఏ డీటీర్ ను విద్యుత్తు అధికారులతో కలిసి ప్రారంభించారు. డీటీర్ ల ఏర్పాటు కు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ ఎండీ షన్నా, అధికారులు కొమురయ్య, రాకేష్, మహేంద్ర రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
### - సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్




**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూలై19:** కొడకండ్ల మండల కేంద్రంలో నీ అన్ని వసతి గృహాల్లో కనీస వసతులను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ఆదివారం బీసీ హాస్టల్ లో వార్డెన్ అనూష తో కలిసి విద్యార్థులకు నోట్ బుక్స్, ప్లేటు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి విద్యా రంగ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారం తో పని చేస్తున్నట్లు వివరించారు.వ్యక్తి గత శుభ్రతతో పాటుగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యం గా ఉండవచ్చు అని అన్నారు. ప్రతి సంక్షేమ హాస్టల్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ ఎండీ షన్నా, వార్డు సభ్యులు వంశి కృష తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 25 న కొడకండ్ల బయన్న ముత్యాలమ్మ బోనాలు
### సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే జూలై 19:** కొడకండ్ల మండల కేంద్రంలోని ప్రతి ఏడాది ఎంతో వైభోవోపేతంగ నిర్వహించుకునే కాలభైరవ స్వామి(బయన్న), ముత్యాలమ్మ బోనాల పండుగ జరుపుకోవడం కోసం వేద నిర్ణయం మేరకు అన్ని కుల సంఘాల ప్రతినిధుల సమావేశంలో శ్రావణమాసం రెండవ మంగళ వారం ఆగస్టు 25వ తేదీన నిర్ణయించినట్లు సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ తెలిపారు. ఈ బోనాల ఉత్సవాల్లో పాల్గొనేందుకు దేశ నలుమూలన భక్తులు వస్తారని వారి కోసమే ముందస్తు సమాచారం ఇచ్చినట్లు వివరించారు. కార్యక్రమం లో వేద పండితులు పాలకుర్తి గౌతం శర్మ, దక్షిణ మూర్తి, ఉపసర్పంచ్ ఎండీ షన్నా, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుని జ్ఞాపకార్థం గ్రంథాలయానికి పుస్తకాల అందజేత
### మాజీ గ్రంథాలయ చైర్మన్ కీ.శే. పల్లెర్ల ప్రకాష్ జ్ఞాపకార్థం పుస్తకాలు బహుకరించిన మిత్రులు



**మీడియా టుడే వలిగొండ జూలై : 19** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల గ్రంథాలయ మాజీ చైర్మన్ కీర్తిశేషులు పల్లెర్ల ప్రకాష్ జ్ఞాపకార్థం ఆయన మిత్రబృందం ఆదివారం గ్రంథాలయానికి 5000/- రూపాయల విలువైన పుస్తకాలు అందజేశారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ గా కీ.శే. పల్లెర్ల ప్రకాష్ గ్రంథాలయ అభివృద్ధికి అందించిన విశేష సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధ్యక్షులు ఆదిమూలం సోమేష్ మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి గ్రామంలోని విద్యావంతులు, మేధావులు సహకారం అందించాలని కోరారు. పుస్తకాలు అందజేసిన దాతలు మోటె శ్రీనివాస్, మారగోని ఉపేందర్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 9వ వార్డు సభ్యులు కౌడె కృష్ణ మౌనిక, ఎమ్మె వెంకటేష్, మారగోని విష్ణు, మైసోళ్ళ మచ్చగిరి, గొల్ల కిరణ్, జెరిపోతుల సురేష్, దయ్యాల వీరస్వామి, బత్తిని వరుణ్, బత్తని శేఖర్, మైసోళ్ళ నరేష్, గర్దాసు మనోహర్, మునుకుంట్ల సందీప్, కీర్తి సంజు, అంతటి వినయ్ కుమార్, దయ్యాల సురేష్, మైసోళ్ళ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎస్ ఎన్ మూర్తి ఎన్నిక




**నడిగూడెం, జూలై 19(మీడియా టుడే)-:** నడిగూడెం మండలం కేంద్రంలో కొల్లుకోటయ్య ఫంక్షన్ హాల్లో ప్రెస్ క్లబ్ సమావేశం మందుల రాంబాబు అధ్యక్షతన జరిగింది. అనంతరము నూతన కమిటీ అధ్యక్షులుగా ఎస్ ఎన్ మూర్తి, ఉపాధ్యక్షులుగా బుచ్చయ్య లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా కే ఉపేందర్, సహాయ కార్యదర్శిగా ఏనుగుల వంశీ, రమేష్ ,కోశాధికారిగా మహమ్మద్ రఫీ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకులు అఫ్జల్ ,వీరాంజనేయులు , జర్నలిస్టులు శ్రీహరి, గోపి,శ్రీనివాస్ , రఫీ, జహీర్, షాకీర్, వెంకటాచారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మూర్తి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరము పనిచేస్తామని అన్నారు. మూడు దశాబ్దాలుగా పత్రిక రంగంలో పనిచేస్తూ ఎన్నో ప్రజా సమస్యల పై వార్తలు రాసి సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. మండల పాత్రికేయులంతా తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకొని పోతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# బీరప్పగడ్డలో ప్రత్యేక ఓటరు సవరణ అవగాహన కేంద్రం
### - ఇర్షాద్ ఖాన్ ఆధ్వర్యంలో ఓటర్లకు మార్గదర్శకత్వం
### - కొత్త నమోదు, సవరణలపై ప్రజలకు అవగాహన - భారీగా తరలివచ్చిన ముస్లిం బస్తీ ప్రజలు



**ఉప్పల్, జూలై 19(మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ఆధ్వర్యంలో బీరప్పగడ్డ ముస్లిం బస్తీలో ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ఐఆర్) అవగాహన, సహాయ కేంద్రాన్ని నిర్వహించారు.ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవగాహన కల్పించడంతో పాటు, కొత్త ఓటరు నమోదు, పేరు, చిరునామా, వయస్సు సవరణలు, దరఖాస్తుల స్వీకరణ, నోటీసులు అందుకున్న వారు సమర్పించాల్సిన పత్రాలపై వివరాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. వివరాల్లో పొరపాట్లు ఉంటే వెంటనే సవరించుకోవాలని, ఓటు హక్కు పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.కార్యక్రమంలో రామంతాపూర్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ బజార్ జగన్నాథ్ గౌడ్, టీపీసీసీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ సందీప్ భూషణ్, డాక్టర్ ఎ. అంజయ్య, గవ్వల సంతోష్ పాల్గొని ఓటరు జాబితా సవరణ ప్రాధాన్యాన్ని వివరించారు.అల్తాఫ్, రాజశేఖర్, అమీర్, మొహ్సిన్, జునైద్, అఫ్రోజ్ తదితర నాయకులు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు. ముస్లిం బస్తీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ఓటరు సవరణ సేవలను వినియోగించుకున్నారు.

## రైతుల అవసరాల కోసం కాలువ తూమును తెరిచిన మండల పార్టీ అధ్యక్షులు



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 19):** టీపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మరియు రంగినేని శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం, శాయిన్ పేట్ గ్రామంలో చెరువు నిండటంతో, రైతుల పంట పొలాల సాగునీటి అవసరాల కోసం మండల కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు నారాయణ గౌడ్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు లు తూమును తెరిచారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బాంధవుడు, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ కి మనస్పూర్తిగా ధన్యవాదాలు. తెలిపారు మీ నాయకత్వంలో మన గ్రామ రైతుల కళ్ళలో ఆనందం చూడటం ఎంతో బాగుంది. రైతుల అభివృద్ధికి, గ్రామ ప్రగతికి మీరు చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ మంజుల సుభాష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు రాజు, వార్డు నెంబర్ ముత్యాలు, గాల్ రెడ్డి ,మల్లేష్ ,ఆంజనేయులుకృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## హలో ఉద్యమకారుడా చలో హైదరాబాద్
### అమర జ్యోతి వేదిక సచివాలయం ఎదురుగా



**మీడియా టుడే వలిగొండ జూలై : 19** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం జరిగిన పోరాటంలో ఎందరో ఆత్మ బలిదానాలు చేసుకొని లాటి దెబ్బలకు భాష్ప వాయువులకు రబ్బరు బుల్లెట్లకు తట్టుకొని కేసుల పాలై జైలు జీవితం గడిపి ఆస్తులను కోల్పోయి వయసు రీత్యా అర్హతలేక నిరుద్యోగులై ఎందరో కుటుంబాలు రోడ్డున పడ్డారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులను మర్చిపోయిన ఈ రాష్ట్రంలో ఉద్యమకారుల కోసం సాగుతున్న పోరాటంలో గత తొమ్మిది సంవత్సరాల నుండి ఇప్పటివరకు అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో చేసిన ఎన్నో పోరాటాలకు ఈ ప్రభుత్వం ఉద్యమకారుల అంశాన్ని మేనిఫెస్టోలో చేర్చిన విధంగా హైకోర్టు తీర్పు తోడై ప్రభుత్వం ఉద్యమకారుల అంశంపై కేకే కమిటీని ప్రకటించినది. తొలి దశ మలి దశ ఉద్యమకారులను గుర్తించడానికి నూతనంగా ఏర్పడిన కేకే కమిటీ సూచనలు సలహాలు చేయ గలరని ఆహ్వానిస్తుంది జూలై 8వ తేదీన ప్రారంభమై ఈనెల 22 వరకు సమీక్ష సమావేశాలు ప్రతిరోజు ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు జరుగుతున్నాయి. ఈ కార్యాచరణలో భాగంగా 20 జూలై న ఉద్యమకారులు అన్ని సంఘాల ఉద్యమ నాయకులు నాయకురాలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సూచనలు సలహాలు చేసి ఉద్యమకారులకు కేకే కమిటీ ద్వారా న్యాయం జరగాలని తమ సందేశాలను వినతి పత్రాలను సమర్పించాలని ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగేంత వరకు ఉద్యమకారుల ఫోరం అండగా ఉండి పోరాడుతుందని జోగు అంజన్న ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## ఎస్సీ బాలుర కళాశాలను బాలికల పాఠశాలను సందర్శించిన యుఎస్ఎఫ్ఐ నాయకులు



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 19):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎస్సీ బాలుర కళాశాల వసతిగృహం మరియు ఎస్సీ బాలికల పాఠశాల కళాశాల వసతి గృహాలను ఆదివారం యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ఎండి సయ్యద్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మరియు నాణేలమైన భోజనాన్ని అందించాలని,విద్యార్థులకు మెనుప్రకారం భోజనం అందక పేద విద్యార్థులు కడుపు మార్చుకొని పడుకుంటున్నారని వారు అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

## గట్టుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షురాలిగా వజ్రమ్మ ఎన్నిక శాంతి సాయిజెన్ శేఖర్ సన్మానం
### - చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్ష



**ఉప్పల్, జూలై 19 (మీడియా టుడే ప్రతినిధి):** గట్టుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షురాలిగా ఎన్నికైన శ్రీమతి కర్నాటి వజ్రమ్మ వెంకటేశంను నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా శాంతి సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధి కోసం వజ్రమ్మ సమర్థవంతంగా పనిచేసి సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఆమె నాయకత్వంలో చేనేత రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చండూరు మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, సాయిదేవ్ తదితరులు పాల్గొని వజ్రమ్మకు శుభాకాంక్షలు తెలిపారు.

## కార్యకర్తకు పెద్దపీట రాచకొండ శివకుమార్ ఇంటికి వెళ్లిన ఈటల
### - ఆహ్వానాన్ని మన్నించి నివాసానికి విచ్చేసిన మల్కాజిగిరి ఎంపీ
### - కుటుంబ సభ్యులను పరామర్శించి ఆప్యాయంగా పలకరింపు
### - బీరప్పగడ్డలో నాయకులు, కార్యకర్తలు, మహిళల భారీ హాజరు





**ఉప్పల్, మే (మీడియా టుడే ప్రతినిధి):** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ బీరప్పగడ్డలో బీజేపీ యువ నాయకుడు, బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శివకుమార్ ఆహ్వానాన్ని మన్నించి ఆయన నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆప్యాయంగా పలకరించారు.కార్యకర్తలతో ఆత్మీయ అనుబంధాన్ని కొనసాగిస్తూ వారి ఇళ్లకు వెళ్లి పలకరించడం పార్టీ కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. తమ ఆహ్వానాన్ని స్వీకరించి ఇంటికి రావడం మరువలేని సందర్భంగా నిలిచిపోతుందని రాచకొండ శివకుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో చిల్కానగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గోనే శ్రీకాంత్, రెడ్డి సంఘం జాతీయ అధ్యక్షుడు కాంతాల నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు పున్నం రుమాకర్ రెడ్డి, నిదానకవి శ్రీరాములు, బీజేపీ సీనియర్ నాయకులు పిట్ల రామచందర్ ముదిరాజ్, మహంకాళి లక్ష్మణ్, పిట్ల శ్రీనివాస్, మహంకాళి నరసింహ, పాస్తాం సురేష్, కానుకుంట్ల కార్తిక్ రెడ్డి, బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తలకొక్కుల లక్ష్మీనారాయణ, కదారి నరసింహ యాదవ్, తలకొక్కుల మారుతి, బండి ఆంజనేయులు, మారగోని నవీన్ గౌడ్, సామల సురేందర్, తమ్మల శ్రీను, పేరం దేవేందర్, జాంగిర్, పసుపులేటి కృష్ణ, ద్రాక్షారాణి, ఎన్నం మహేష్, కర్రె పవన్, గుమ్మిడిల్లి గుణాకర్, పవన్ సాయి తదితరులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి
### - జాప్యాన్ని సహించేది లేదు: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**సారపాక, జులై 19(మీడియా టుడే):** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార--పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్‌లో జిల్లా అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించి భూముల రీ-సర్వే పనుల పురోగతి, అటవీ--రెవెన్యూ భూ సమస్యలు, పోడు భూముల పరిష్కారం, పాల్వంచ శ్రీనివాసగుట్ట అభివృద్ధిపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో 70 గ్రామాల్లో చేపట్టిన రీ-సర్వేలో ప్రస్తుతం 14 గ్రామాల్లో పనులు కొనసాగుతుండగా, ఐదు గ్రామాల్లో పూర్తయ్యాయని అధికారులు వివరించారు. మిగిలిన గ్రామాల్లో కూడా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా పాల్వంచలో రీ-సర్వే పనుల జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, ఆలస్యాన్ని ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. రీ-సర్వే ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, అవసరమైన సర్వేయర్లు, రోవర్ పరికరాలు, సాంకేతిక సిబ్బందిని సమకూర్చాలని సూచించారు. అటవీ--రెవెన్యూ భూ సమస్యలను రెవెన్యూ, అటవీ, పోలీసు శాఖలు సమన్వయంతో చట్టబద్ధంగా పరిష్కరించాలని, సమస్యాత్మక ప్రాంతాలకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. కొత్తగా పోడు సాగు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, గతంలో పోడు సాగు చేస్తున్న వారి సమస్యలను ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పరిష్కరించాలని సూచించారు. అనంతరం పాల్వంచ శ్రీనివాసగుట్టను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రహదారి నిర్మాణం సహా సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లాలో రీ-సర్వే పనుల పురోగతిని వివరించగా, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ, అటవీ, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ప్రారంభించడం పట్ల హర్షం



**నడిగూడెం, జూలై 19(మీడియా టుడే)-:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు కాగిత రామచంద్రాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండోజు రామయ్య మరియు ఫ్యామిలీ పెన్షనర్ శ్రీమతి షేక్ ఖాసింబీ గార్ల జన్మదినం సందర్భంగా వారి వారి గృహాలను సందర్శించి, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో సన్మానించి, స్వీట్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న నడిగూడెం మండల పెన్షనర్లు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. జూలై నెలలో నేటి వరకు 24 మంది పెన్షనర్లకు సంఘం తరపున జన్మదినోత్సవాలు నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ ఈనెల 17వ తారీకు నుంచి ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను గౌరవ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకంలోని లోటుపాట్లను సవరించి, సమగ్రంగా సమర్థవంతంగా నిర్వహించాలని, విశ్రాంత ఉద్యోగులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్ తో పాటు మండల శాఖ ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, గౌరవ అధ్యక్షులు బండారు నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు అలుగుబెల్లి అప్పారెడ్డి, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ దున్న అంజయ్య సీనియర్ పెన్షనర్ రిటైర్డ్ మండల విద్యాధికారి టి.రంగారెడ్డి మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# అహింసాయుత మహా కరుణా శాఖాహార ర్యాలీ

## -250 థియేటర్లలో బ్రహ్మర్షి పత్రీజీ సినిమాల విడుదల



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 19 : ఆర్మూర్ పట్టణంలో పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ ఆఫ్ ఇండియా పి.ఎస్.ఎస్.ఎం నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో అహింసాయుత మహాకరణ శాకాహార ర్యాలీని ఘనంగా నిర్వహించడం జరిగింది. బ్రహ్మర్షి పత్రీజీ సినిమా విడుదల సందర్భంగా ఆదివారం 250 థియేటర్లలో సినిమాను విడుదల చేయడం జరిగింది. అందులో భాగంగా జీవన్ రెడ్డి మాల్ లో ఈరోజు 1100 మంది ధ్యాన బంధువులు బ్రహ్మర్షి పత్రీజీ సినిమాను వీక్షించారు. ధ్యానం గురించి, శాఖాహారం గురించి, పిరమిడ్ శక్తి గురించి పత్రీజీ చేసినటువంటి అనుభవాలను త్యాగాలను సినిమా రూపకంగా ఎంతో అద్భుతంగా రూపొందించారు. ఈ సందర్భంగా సినిమాకు విచ్చేసిన ధ్యాన బంధువులందరూ ఆర్మూర్ పట్టణంలో శాకాహార ర్యాలీని ఘనంగా నిర్వహించారు. మానవుల ఆహారం శాఖాహారమని, ముక్తికి మార్గం శాకాహారమని, శక్తికి మార్గం శాఖాహారమని జీవహింస మహా పాపమని ఏ జీవిని చంపే హక్కు ఎవరికీ లేదని మూగజీవాలను సంరక్షించాలని ప్రకృతిని కాపాడాలని ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలని నినాదాలు చేస్తూ ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా నుండి మామిడిపల్లి హనుమాన్ మందిరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ధ్యాన బంధువులందరికీ ఉదయం అల్పాహారం మధ్యాహ్నం ధ్యానామృతాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ విశిష్ట అతిథిగా మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్టు సభ్యురాలు లక్ష్మీ కూకట్పల్లి విచ్చేసి అద్భుతమైన ధ్యాన జ్ఞాన సందేశాన్ని అందించారు.నిజామాబాద్ జిల్లాలో ఏ కార్యక్రమాలు నిర్వహించిన వేలాది మంది హాజరై అనేక కార్యక్రమాలు గొప్పగా నిర్వహిస్తున్నారని శాకాహార ర్యాలీలు పిరమిడ్ల నిర్మాణాలు ఎంతో అద్భుతంగా చేస్తున్నారని ఈ సందర్భంగా ఎంతో గొప్పగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి.ఎస్.ఎస్.ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి బొడ్డు దయానంద్, డాక్టర్ అమరవాజి శ్రీనివాస్, ఒడ్డన్న యాదవ్ నూతపల్లి సంతోష్ పి.ఎస్.ఎస్.ఎం జిల్లా సభ్యులు, మనోహర్ రెడ్డి, పోలీస్ గంగారెడ్డి, సబ్బాని ఆర్మూర్ రాజు, కృష్ణ,1500 పైగా ధ్యాన బంధువులు పాల్గొన్నారు.

# చిలుకానగర్‌లో సర్‌పై ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

- ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం
- ఎన్యూమరేషన్ ఫారాలు తప్పనిసరిగా నింపాలని ప్రజలకు విజ్ఞప్తి
- సందేహాల నివృత్తికి కాంగ్రెస్ హెల్ప్‌డెస్కులను సంప్రదించాలని సూచన



ఉప్పల్, జూలై 19 (మీడియా టుడే ప్రతినిధి): ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సూచనల మేరకు చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) కార్యక్రమంపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను ఎలా నింపాలి, వాటిని సంబంధిత బీఎల్‌ఓలకు ఎలా అందజేయాలి అనే విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడం ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎంతో ముఖ్యమని వివరించారు. ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, దానిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా నింపి సంబంధిత బీఎల్‌ఓలకు అందజేయాలని కోరారు. ఫారాలు నింపడంలో ఎలాంటి సందేహాలు ఉన్నా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్కులను సంప్రదించి సహాయం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షురాలు అమరేశ్వరి, డివిజన్ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు కొండ్ర రాములు, పల్నాటి డేవిడ్, మారపాక సాయిలు, కూరెల్లి యాదగిరి, పగడం రాంనర్సయ్య, ఆర్. బలరాం, సుదర్శన్, ఆంజనేయులు, జరిపోతుల చంద్రయ్య, భాను, మహేందర్ రెడ్డి, రాంబాబు, సంధ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల నాటికి ఆలయ పునరుద్ధరణ పూర్తి చేయాలి: మంత్రి పొంగులేటి

- ఆలయ పునరుద్ధరణ పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశం
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలి



భద్రాచలం, జులై 19(మీడియా టుడే): రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార--పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంను దర్శించుకుని ఆలయంలో కొనసాగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్‌లో మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు, వేద పండితులు, అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రత్యేక దర్శనం అనంతరం వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తదితరులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఇంజినీరింగ్ అధికారులు మ్యాప్‌ల ద్వారా పనుల పురోగతిని వివరించారు. మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆలయ పునరుద్ధరణకు రూ.351 కోట్లు, భూసేకరణకు రూ.75 కోట్లు కేటాయించిందని తెలిపారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పునరుద్ధరణ పనులను పూర్తిచేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆలయ గోపురాలు, పురాతన నిర్మాణాల వైభవానికి భంగం కలగకుండా ఆగమశాస్త్రాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం కొత్త స్నాన ఘాట్లు, మౌలిక వసతుల విస్తరణ, తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత వంటి ఏర్పాట్లను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇంజినీరింగ్ శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమించాలని దేవాదాయ శాఖ కమిషనర్‌కు టెలిఫోన్ ద్వారా ఆదేశించారు. ప్రతి పది రోజులకు ఒకసారి పనుల పురోగతిని సమీక్షించాలని, గోదావరి పుష్కరాలకు 15 రోజుల ముందే అన్ని పనులు పూర్తయ్యేలా కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. అవసరమైతే ప్రస్తుతం ఉన్న కార్మికుల కంటే 25 శాతం అదనంగా నియమించి పనులు వేగవంతం చేయాలని, రాతి నిర్మాణాలు, శిల్పకళా పనులను అనుభవజ్ఞులైన నిపుణులతోనే చేపట్టి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, నిర్మాణాలకు అవసరమైన ఇసుకను చట్టబద్ధంగా అందుబాటులో ఉంచడంతో పాటు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. సమావేశంలో దేవాదాయ శాఖ, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, ఆర్కిటెక్ట్ మూర్తి, దేవస్థానం అధికారులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భగవన్నామ యాత్రతో లాంఛనంగా ప్రారంభమైన 95వ ఆషాఢి ఉత్సవాలు

పాండురంగ ఆశ్రమంలో అంగరంగ వైభవంగా ఆషాఢి ఉత్సవాల ప్రారంభం

భక్తి నినాదాలతో మారుమోగిన గ్రామాలు.. భగవన్నామ యాత్రకు వేలాది భక్తులు

కాషాయ జెండాలు విరల నామాలు ఆధ్యాత్మిక శోభతో ఆషాఢి ఉత్సవాలు

భగవన్నామ యాత్రలో పాల్గొన్న వంటేరు ప్రతాప్ రెడ్డి



మర్కూక్ జులై 19(మీడియా టూ డే ) సిద్దిపేట జిల్లా పాండురంగ ఆశ్రమంలో 95 వ ఆశాడి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి లోని గాయత్రి ఆశ్రమం నుంచి భగవన్నామ యాత్రతో ఉత్సవాలు లాంఛనంగా మొదలయ్యాయి. వందలాదిమంది భక్తులు బారులు తీరి పాండురంగ హరి విట్టల.. జై భావానంద జయ రాధాకృష్ణ అని నినాదాలు చేస్తూ విట్టల తిలకాన్ని ధరించి కాషాయ జెండాలు చేత బూని భక్తి తో యాత్రకు హాజరు అయ్యారు. భగవత్ సేవా సమాజం వివిధ గ్రామాల శాఖల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తొలుత అంకిరెడ్డిపల్లిలో ప్రారంభమైన యాత్ర రెండవ మజిలీగా కొండపాక రుద్రేశ్వరాలయానికి చేరుకుంది. అక్కడ రుద్రేశ్వర దర్శించుకున్నానంతరం కుకునూరు పల్లిలో వారాహి అమ్మవారు శివాలయం సందర్శన లో భక్తులు తన్మతత్వం తో భగవన్నామాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి హాజరై స్వయంగా భగవాన్ నామాన్ని ఆలపిస్తూ పాదయాత్ర చేశారు. అక్కడినుంచి స్వామివారి ప్రియ శిష్యుడు రాష్ట్రపతి అవార్డు గ్రహీత రఘురామశాస్త్రి స్థాపించిన గోలోకాశ్రమంలో భజన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ప్రజ్ఞాపురం రామాలయం, మార్కూక్ ఆంజనేయ స్వామి ఆలయం మీదుగా పాండురంగ ఆశ్రమానికి విజయవ ంతంగా చేరుకున్నారు. నృత్యం చేస్తూ తన్మయత్వంతో భక్తులు భజనలు పాడారు. ఈ సందర్భంగా ప్రతి ఊరిలో ఆడపడుచులు మంగళహారతులతో వచ్చి స్వామివారి రథాన్ని తమ గ్రామానికి సాదరంగా ఆహ్వానించారు. పాదయాత్రతో ఉత్సవాలు లాంఛనంగా ప్రారంభమ య్యాయి అని భక్తులు మిగతా రోజుల్లోనే ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# యువత పేరుతో బీఆర్ఎస్ రాజకీయాలు తగవు



ఇబ్రహీంపట్నం, జూలై 19 (మీడియా టుడే): సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో బీఆర్ఎస్ నిర్వహించిన యువ సంగ్రామ సభలో నిరుద్యోగ యువత సమస్యలపై ఆ పార్టీ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని టీపీసీసీ (ఓబీసీ విభాగం) స్టేట్ కోఆర్డినేటర్ వరికుప్పల సుధాకర్ విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఉద్యోగాల భర్తీలో జాప్యం, టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ వంటి ఘటనలతో వేలాది మంది నిరుద్యోగులు నష్టపోయారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపడుతోందని, ఇప్పటివరకు సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసి, టీజీపీఎస్సీ, పోలీస్, డీఎస్సీ తదితర శాఖల్లో నియామక ప్రక్రియను కొనసాగిస్తోందని తెలిపారు. యువతకు రాజకీయాలు కాదు, ఉద్యోగ అవకాశాలు, పారదర్శక నియామకాలే ముఖ్యమని, నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని సుధాకర్ పేర్కొన్నారు.

## తాత్కాలిక అధ్యాపకులు, ఆయా పోస్టుల నియామకం



కోదాడ,జులై 19 (మీడియా టుడే)-: ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో అధ్యాపకులు, ఆయా పోస్టుల తాత్కాలిక నియామకాలు పూర్తిగా మెరిట్ మార్కులు మరియు స్థానిక రిజర్వేషన్ల ఆధారంగా జరిగినాయని కోదాడ ఎంఈఓ సలీమ్ షరీఫ్ తెలిపారు. కోదాడ మండలంలో ఎంపీపీ ఎస్ గర్ల్స్ ఆజాద్ నగర్, శ్రీనగర్ కాలనీ, కాపుగల్లు, చిమిరియాల,నల్లబండగూడెం, రెడ్ల కుంట పాఠశాలలలో నియామక ప్రక్రియ నిబంధనల ప్రకారం జరిగాయని తదుపరి జిల్లా అధికారుల నిర్ధారణ తర్వాత నియామకం జరుగుతాయని తెలిపారు.

## చక్రేశ్వర శివాలయ నూతన ఛైర్మన్‌గా లక్ష్మణ్ పటేల్ , నూతన కమిటీని ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్, పార్టీ నేతలు

### కమిటీ సభ్యులుగా సున్నం గంగాధర్, వీరప్ప నియామకం



మీడియా టుడే: నిజామాబాద్ జిల్లా: బోధన్ మండలం: (జులై 19 ) బోధన్ పట్టణంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన శ్రీ చక్రేశ్వర శివాలయం నూతన ఛైర్మన్ గా. నియమితులైన లక్ష్మణ్ పటేల్ ని, అలాగే ఆలయ కమిటీ సభ్యులుగా సున్నం గంగాధర్, వీరప్పలను నియమించిన. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్, పార్టీ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ నూతన ఛైర్మన్ మరియు కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆలయ సమగ్ర అభివృద్ధికి, భక్తులకు ఎలాంటి లోటు లేకుండా మెరుగైన సేవలు అందించడానికి నూతన కమిటీ ప్రత్యేక కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆలయ సాంప్రదాయాలను, పూజా కార్యక్రమాలను మరింత వైభవంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ బిర్కూర్ బుజ్జి, చంద్రయ్య, నవీన్, నారాయణ, లోకం శ్రీనివాస్, శంకర్ గౌడ్, రవిశంకర్ గౌడ్, ప్రసాద్ కిరాణా, పూజారి లింగం, కన్ను గౌడ్, సాగర్ మరియు బి ఆర్ ఎస్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు గ్రీవెన్స్ హెల్ప్ డెస్క్ ద్వారానే దరఖాస్తుల స్వీకరణ - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 19 ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో.....ఈ నెల 20 వ తేదీన జరిగే ప్రజావాణి కార్యక్రమం హెల్ప్ డెస్క్ ద్వారా దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ నెల 20 వ తేదీన సోమవారం ఉమ్మడి జిల్లా మంత్రివర్యుల సమావేశం సంగారెడ్డి లో ఉన్నందున. జిల్లా కలెక్టర్, తోపాటు వివిధ శాఖల అధికారులందరూ సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశానికి హాజరు కావాల్సి ఉన్నందున . అధికారులు అందుబాటులో ఉండరు ఆరోజున జరగాలిసిన గ్రీవెన్స్ దరఖాస్తుల ని హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## శాకంబరీ దేవిగా ఏడుపాయల వన దుర్గ భవాని మాత దర్శనం



మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 19 ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వనదుర్గ భవాని మాత శాకంబరిదేవిగా దర్శనం. మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయంలో ఆషాడం మాసం మొదటి ఆదివారం పురస్కరించుకొని ఉదయాన్నే ఆలయ అర్చకులు అమ్మవారికి మంజీర జలాలతో అభిషేకాన్ని నిర్వహించి అనంతరం కూరగాయలతో పండ్లు ఫలాలతో శాకంబరీ దేవిగా అలంకరణ చేసి అర్చన హారతి సమర్పించి భక్తులకు దర్శనాన్ని కలగజేశారు. ఆషాడ మాస మొదటి ఆదివారాన్ని పురస్కరించుకొని భక్తులు తెలంగాణ నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా అధికంగా వస్తూ ఉంటారు. అమ్మవారిని దర్శించుకుంటే సకల సౌభాగ్యాలు సిరిసంపదలు కలుగుతాయని, భక్తులకు కొంగు బంగారం గా నిలిచిన అమ్మవారిని దర్శించుకుంటే అన్ని విధాలు మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా ఉండేందుకు ఆలయ ఈవో వీరేశం అలాగే అర్చకులు, తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భక్తులు ఉదయం నుండే అమ్మవారిని దర్శనం చేసుకుంటూ ఉన్నారు.

## సిద్దిపేట జిల్లా మోచి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



గజ్వేల్ జూలై 19(మీడియా టూ డే ) సిద్దిపేట జిల్లా మోచి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గజ్వేల్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా కొండ్లపు ప్రభాకర్‌ను ఎన్నుకోగా ఇతర పదవులకు కూడా సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.తెలంగాణ రాష్ట్ర మోచి సంక్షేమ సంఘం ఆదేశాల మేరకు ఆదివారం గజ్వేల్ పట్టణంలో సిద్దిపేట జిల్లా మోచి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు.రాష్ట్ర నాయకులు బైరి యాదగిరి,బైరి రవి, బైరి పురుషోత్తం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన మోచి కుల బంధువుల సమక్షంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా కొండ్లపు ప్రభాకర్ ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శి బైరి సతీష్(సిద్దిపేట),కోశాధికారి బైరి నారాయణ(హుస్నాబాద్), ఉపాధ్యక్షులుగా బైరి శ్రీనివాస్(సిద్దిపేట),ఓటరికారి సత్యనారాయణ (దుబ్బాక),సింది శ్రీనివాస్(హుస్నాబాద్),సింది మాణిక్యం(చిన్న కోడూరు), జాయింట్ సెక్రటరీగా బైరి రామకృష్ణ(సిద్దిపేట),సింది శ్రీనివాస్ (దుబ్బాక),ప్రచార కార్యదర్శిగా బైరి రమణను(సిద్దిపేట)ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు కొండ్లపు ప్రభాకర్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న మోచి కుల బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.సంఘం అభివృద్ధి, సంక్షేమం కోసం అందరినీ కలుపుకొని పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, చిన్నకోడూరు,బెజ్జంకి ప్రాంతాలకు చెందిన మోచి సంఘ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బస్వాపురం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయాలి

**-ప్రాజెక్టు పరిధిలోని చెరువులను నింపి రైతాంగానికిసాగునీరు అందించాలని**

**-నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించి ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని**

**-సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ డిమాండ్**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 19:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో గల బస్వాపురం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసి ప్రాజెక్టు పరిధిలోని చెరువులను నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో భూములు,ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించి,ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని అన్నారు.ఆదివారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బస్వాపురం ప్రాజెక్టులోనీ నీటిని పరిశీలన చేసిన అనంతరం ప్రాజెక్టు కట్టపైన ఉన్న గేట్ల దగ్గర నీటిని విడుదల చేయాలని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత కీలకంగా రైతాంగానికి ఉపయోగపడే బస్వాపురం ప్రాజెక్టును పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రాజెక్టులో నిలువ ఉన్న 0.6 టీఎంసీల నీటిని వెంటనే విడుదల చేయడం వల్ల జిల్లా పరిధిలోని ఐదారుమం డలాల్లోని చెరువులు నింపితే రైతాంగానికి ఈ వర్షా బావ పరిస్థితులలో సాగుకు ప్రధానంగా ఉపయోగపడుతుందని తెలిపారు. స్థానిక చెరువులు, కుంటలు నింపడం వల్ల భూగర్భ జలమట్టం పెరిగి బోర్లలో,బావుల్లో కూడా నీళ్లు వస్తాయని దీనివల్ల సాగు,త్రాగు నీటి సమస్య కూడా పరిష్కారం అవుతుందని తెలియజేశారు. ప్రాజెక్టులో నీళ్లు ఉన్న వాటిని విడుదల చేసి రైతాంగానికి అందించడం స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్,నీటి పారుదల శాఖ జిల్లా అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నుండే బస్వాపురం ప్రాజెక్టు నిర్వాసితుల విషయంలో,నిధులు కేటాయించడంలో వివక్షత చూపుతోందని విమర్శించారు. వర్షాభావ పరిస్థితులలో నార్లు పోసి నీళ్లు లేక ఎదురుచూస్తున్న రైతాంగానికి ప్రాజెక్టులో ఉన్న నీటిని విడుదల చేసి అందించడంలో కూడా సవితి తల్లి ప్రేమ ప్రభుత్వము చూపిస్తుందని ఎద్దేవ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి నీటిని విడుదల చేయాలని లేకపోతే రైతులను, ప్రజలను సమీకరించి కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని జహంగీర్ హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, బట్టుపల్లి అనురాధ, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ , భువనగిరి మండల పార్టీ కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, కొండ అశోక్, భువనగిరి పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, మండల కమిటీ సభ్యులు మోటె ఎల్లయ్య, కళ్లెం లక్ష్మి నరసయ్య, టౌన్ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, మండల పరిషత్ మాజీ కో– ఆప్షన్ యండి బాబు, బస్వాపురం మాజీ శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, శాఖ సహాయ కార్యదర్శి రాసాల దెవెందర్, నమాత్ పల్లి శాఖకార్యదర్శి జిట్ట అంజిరెడ్డి, సీపీఎం సభ్యులు, రైతులు బండి శ్రీను, తెల్జూరి మాణిక్యం, గోదల వెంకట్ రెడ్డి, కోయగూరి రామచంద్ర, రాసాల బాలయ్య, కన్నమోయిన గంగరాజు, మాటూరి కృష్ణ, కొండ పాండు, గంగన్న బోయిన ఐలయ్య, కూకుట్ల రమేష్, ఉడత బాలయ్య, రాసాల చిత్తారి, కదారి మల్లేశం, కొండ శివశంకర్, పసుల నందు, ఎడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో విద్యుత్ మౌలిక వసతుల విస్తరణకు శ్రీకారం

**- రూ.3.25 కోట్లతో నూతన విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన**

**మరో ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.**



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 16(మీడియా టుడే):** జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు జిల్లా కలెక్టర్ అంకిత్ పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఇల్లందు మండలం రొంపేడు గ్రామంలో రూ.3.25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయగా, టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్‌రోడ్‌లో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.

**నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం కట్టుబడి ఉంది..**

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా కొత్త ఉపకేంద్రాల ఏర్పాటు, విద్యుత్ లైన్ల ఆధునీకీకరణ, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాల పెంపు వంటి పనులను వేగవంతంగా చేపడుతున్నట్లు తెలిపారు. కొత్త ఉపకేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ లోడ్ తగ్గి, వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు.

**సింగరేణి అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం...**

తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని భట్టి విక్రమార్క అన్నారు. సంస్థ ఉత్పత్తి సామర్థ్యాల పెంపు, ఉద్యోగుల సంక్షేమం, ప్రాజెక్టుల ప్రభావిత నిర్వాసితులకు న్యాయం చేయడం ప్రభుత్వ ప్రాధాన్యమని తెలిపారు. సింగరేణి కార్మికులతో పాటు విద్యుత్ శాఖ ఉద్యోగుల భద్రత కోసం ప్రమాద బీమా పథకాలు అమలు చేస్తున్నామని, ప్రభుత్వ ఉద్యోగులకు రూ.1.20 కోట్ల ప్రమాద బీమా రక్షణ కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

**గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు...**

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో విస్తృత కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పోడు భూముల హక్కులు పొందిన గిరిజన రైతులకు 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకం ద్వారా ఉచిత సౌర విద్యుత్, బోర్‌బావులు, పంపుసెట్లు, డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.

**విద్యుత్ సేవల్లో సాంకేతికతకు ప్రాధాన్యం..**

విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్‌ఫ్రీ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే 'పవర్ అంబులెన్స్' సేవల ద్వారా ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లు, అవసరమైన పరికరాలతో కూడిన సాంకేతిక బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 165 పవర్ అంబులెన్స్‌లు సేవలందిస్తున్నట్లు వెల్లడించారు.జిల్లాలో విద్యుత్ వ్యవస్థ మరింత బలోపేతం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రొంపేడు, ముత్యాలంపాడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ఉపకేంద్రాల ద్వారా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. విద్యుత్ లోడ్ సమతుల్యమై వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన విద్యుత్ మౌలిక సదుపాయాల పనులను సకాలంలో పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రామదాస్ నాయక్, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డాన్స్ మాస్టర్స్, డాన్సర్స్, యాంకర్స్

# ఈవెంట్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక



**ఇల్లందు, జూలై 19, మీడియా టుడే:-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాన్స్ మాస్టర్స్, డాన్సర్స్, యాంకర్స్ ఈవెంట్ ఆర్గనైజర్స్ అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి వృత్తి అభివృద్ధి, పరస్పర సహకారం, సంక్షేమం కళాకారుల హక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డాన్స్ మాస్టర్స్, డాన్సర్స్, యాంకర్స్ ఉ ఈవెంట్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ నూతన జిల్లా కమిటీ ఎన్నికలు ఇల్లందులోని ఎంఆర్జీ నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా ఏ. శ్రీకాంత్ (ఇల్లందు), ప్రధాన కార్యదర్శిగా కంచర్ల ప్రవీణ్ (పాల్వంచ), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శేఖర్ (ఇల్లందు), ఉపాధ్యక్షులుగా ప్రవీణ్ (కొత్తగూడెం), కార్యదర్శులుగా రమేష్ (పాల్వంచ), అశోక్ (ఇల్లందు), కోశాధికారిగా భాను (పాల్వంచ), ప్రచార కార్యదర్శులుగా రాధిక (కొత్తగూడెం), పావని (పాల్వంచ) మరియు గౌరవాధ్యక్షులుగా దండు సారయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికల ప్రక్రియను సీనియర్ డాన్స్ మాస్టర్ కదారి వెంకటేష్ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు జిల్లాలోని కళాకారుల సంక్షేమం, ఐక్యత, వృత్తి పరమైన అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా డాన్స్, యాంకరింగ్ మరియు ఈవెంట్ రంగాలకు సంబంధించిన కళాకారులకు శిక్షణా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.-- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డాన్స్ మాస్టర్స్, డాన్సర్స్, యాంకర్స్ ఉ ఈవెంట్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ (BMDAEA)

# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు భారీ షాక్

**ఆలేరులో నియోజకవర్గం నుండి టీఆర్పీలోకి భారీ చేరికలు**

**బీసీల రాజ్యాధికారమే లక్ష్యం- ప్రజల విశ్వాసమే టీఆర్పీ బలం**

**పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**



**మీడియా టుడే, జూలై19/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు తమ పార్టీలకు రాజీనామా చేసి టీఆర్పీలో చేరారు. పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొమిరిశెట్టి నర్సింహులు ఆదేశాలతో పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బొమ్మల రామారం మండల అధ్యక్షులు శ్రీనాథ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లోజన్ నాయక్,ఆలేరు మండల అధ్యక్షులు చింతపండు వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నాయని విమర్శించారు. బీసీలకు రాజకీయ,ఆర్థిక,సామాజిక, రాజ్యాధికారం కల్పించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. బీసీల హక్కుల కోసం, సమాన అవకాశాల కోసం, సామాజిక న్యాయం కోసం టీఆర్పీ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో మార్పు కోరుకునే ప్రజలు టీఆర్పీ వైపు అడుగులు వేస్తున్నారని, గ్రామం గ్రామాన పార్టీకి పెరుగుతున్న ఆదరణకు ఈ చేరికలే నిదర్శనమని మల్లన్న పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా టీఆర్పీ ఎదుగుతోందని, రాబోయే రోజుల్లో మరిన్ని భారీ చేరికలు ఉంటాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వంశీ నాయక్, సందీప్, బాల నరసింహ, తోట వెంకటేష్, నందు, నితిన్, శ్రీధర్, లోజన్, భాను చందర్, శ్రీకాంత్ చారి, ధారా సింగ్, కోటేశ్, వెంకటేష్, రవి, గుడెపు శ్రీనివాస్, ఎర్ర కృష్ణ, గడిపే పరశురాములు, సుక్క స్వామి, కందుల రాజు,తదితరులు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు.

# కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి నీటిని వెంటనే వోడుదల చేయాలి

**లేకుంటే పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేస్తాం.**

**మార్కుక్ ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షుడు మొండి రమేష్**


**మర్కూక్ జూలై 19 మీడియా టూ డే**



మర్కుక్ మండల పరిధిలోని కొండపోచమ్మ నీటి నిల్వ కేంద్రం నుండి కాలువల ద్వారా సాగు నీటిని వెంటనే విడుదల చేయాలని ఎం.ఆర్.పి.ఎస్ మార్కుక్ మండల అధ్యక్షుడు మొండి రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ఆదివారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొండపోచమ్మ నీటి నిల్వ కేంద్రం నుండి వచ్చే కాలువలకు నీటిని ఆపివేయడంతో ఆ కాలువలపై ఆధారపడిన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కాలువలకు నీరు రాకపోవడంతో అధికంగా పేద రైతులే నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువల నీటిపైనే ఆధారపడి అప్పులు చేసి తమ భూములను సాగుకు అనువుగా మార్చుకున్న పేద రైతులు ఇప్పుడు పంటలు లేక బతుకుదెరువు కోల్పోయే పరిస్థితిలో ఉన్నారని చెప్పారు.ప్రతి రోజు నీరు ఇవ్వడం సాధ్యం కాకపోయినా కనీసం వారానికి రెండు నుండి మూడు సార్లు అయినా కాలువల ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల జీవితాలతో ప్రభుత్వం ఆటలు ఆడటం మంచిది కాదని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని లేకుంటే రైతులందరినీ కూడగట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మొండి రమేష్ స్పష్టం చేశారు.

# మెదక్ పట్లోళ్ల నారాయణరెడ్డి ఇండోర్ స్టేడియం అభివృద్ధికి కోసం మంత్రికి లేఖ

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 19**




మెదక్ పట్టణంలోని పట్లోళ్ల నారాయణరెడ్డి ఇండోర్ స్టేడియంనురూ 9 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వానికి విజ్ఞప్తిమెదక్ జిల్లా కేంద్రంలోని పీఎన్ఆర్ ఇండోర్ స్టేడియాన్ని ఆధునికీకరించేందుకు అవసరమైన నిర్మాణ, మరమ్మతు పనుల ప్రతిపాదనలను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారులు పంపించారు. జిల్లా యువజన ఉ క్రీడల అధికారి (ఎఫ్ఏసీ) జి.రమేష్ 2026 జూలై 6న ఈ మేరకు అధికారిక లేఖను పంపారు.ఈ ఏడాది ఏప్రిల్ 15న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఇంజినీరింగ్ అధికారులు పీఎన్ఆర్ ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించి, అవసరమైన అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. దీనికి అనుగుణంగా జిల్లా అధికారులు పలు అభివృద్ధి పనులను ప్రతిపాదించారు. ఇండోర్, అవుట్‌డోర్ లైటింగ్ మరమ్మతులు, మూడు బ్యాడ్మింటన్ కోర్టులకు గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు, పైకప్పు లీకేజీల నివారణ, కొత్త వాల్ మౌంటెడ్ ఫ్యాన్ల ఏర్పాటు, స్టేడియం పక్కన 10 షట్టర్ల నిర్మాణం, విద్యుత్ వ్యవస్థ మరమ్మతులు, ఓపెన్ జిమ్ ఏర్పాటు, రెండో అంతస్తులో రెండు హాళ్ల నిర్మాణం, బాత్రూముల అభివృద్ధి, ప్రేక్షకుల సీటింగ్ సామర్థ్యం పెంపు, స్టేడియం మరియు ప్రహరీ గోడలకు పెయింటింగ్, తాగునీటి సౌకర్యం, కార్యాలయ ఫర్నిచర్ కొనుగోలు, వాచ్‌మన్ గది నిర్మాణం, సీసీ కెమెరాల ఏర్పాటు, నెలవారీ నిర్వహణ నిధుల మంజూరు, పరిశుభ్రత కోసం ఇద్దరు సిబ్బందిని నియమించేందుకు అనుమతి ఇవ్వాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మంత్రి వాకిటి శ్రీహరికి లేఖ రాయడం జరిగింది. ఈ ప్రతిపాదనలకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేస్తే మెదక్ జిల్లా క్రీడాకారులకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడంతో పాటు పీఎన్ఆర్ ఇండోర్ స్టేడియం రాష్ట్ర స్థాయి క్రీడా కేంద్రంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని క్రీడాకారులు అభిప్రాయపడుతున్నారు

# కార్పెంటర్.రంగుపుల్లయ్య మృతికి బ్రహ్మయ్య సంతాపం

**నేలకొండపల్లి జూలై 19 మీడియా టుడే ప్రతినిధి**



నేలకొండపల్లి గ్రామానికి చెందిన కార్పెంటర్.రంగు పుల్లయ్య.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం మృతి చెందారు.రంగు పుల్లయ్య మరణవార్త తెలుసుకున్న నేలకొండపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య మృతుడు పుల్లయ్య నివాసానికి చేరుకుని, పుల్లయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య. పుల్లయ్యకుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు.కార్యక్రమంలో నేలకొండపల్లి టౌన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య, కోనాయిగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్ కోటి సైదిరెడ్డి,నేలకొండపల్లి మండల సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం, రంగు ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గొంగిడి సునిత మహేందర్ రెడ్డి

**మీడియా టుడే, జూలై19/ఆలేరు ఆర్సీ:**



ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం నాడు(తేదీ:18/07/2026 రోజున)జగదీష్ రెడ్డి అందుబాటులో లేనందున, ఆదివారం రోజు హైదరాబాద్‌లోని వారి నివాసంలో గొంగిడి సునిత మహేందర్ రెడ్డి కలిశారు,ఈ సందర్భంగా వేదపండితులు జగదీష్ రెడ్డికి వేదాశీర్వచనం చేశారు. అనంతరం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ప్రసాదాన్ని,శేషవస్త్రాన్ని జగదీష్ రెడ్డికి సునిత మహేందర్ రెడ్డి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య, ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, శరాశి రాజేష్ యాదవ్ పాల్గొన్నారు.

# రక్తసంబంధం

**మీడియా టుడే, జూలై19/ఆలేరు ఆర్సీ:**

రక్తసంబంధం నిజమైన తోడు: ప్రపంచంలో ఎన్ని సంబంధాలు ఉన్నా, మనం పుట్టకతోనే పొందే పవిత్రమైన బంధం రక్తసంబంధం. కష్టాల్లో ఉన్నప్పుడు అందరికంటే ముందుగా స్పందించేది మన సొంత రక్తం పంచుకు పుట్టినవారే.కల్మషం లేని ప్రేమ: ఎన్ని గొడవలు జరిగినా, ఎంత దూరం ఉన్నా అవసరమైనప్పుడు ఒక్కటిగా నిలబడే శక్తి కేవలం రక్తసంబంధాలకే ఉంటుంది.ఆపదలో అండ: "మన అనుకునేవాడు పక్కన ఉంటే వచ్చే ధైర్యమే వేరు." ఆ ధైర్యాన్ని, భరోసాను ఇచ్చేదే రక్తసంబంధం.సుఖదుఃఖాల భాగస్వామి: మనం సాధించిన విజయాలను చూసి మనకంటే ఎక్కువగా సంతోషించేది, మనం ఓడిపోయినప్పుడు మనల్ని ఓదార్చేది మన కుటుంబమే.మార్చలేని బంధం: స్నేహితులను, పరిచయస్తులను మనం ఎంచుకోవచ్చు. కానీ రక్తసంబంధాలను దేవుడు మనకు బహుమతిగా ఇస్తాడు. కాలం మారినా, పరిస్థితులు మారినా మారనది ఈ ఒక్క బంధం మాత్రమే.ఒక చిన్న మాట: బంధాలు నిలవాలంటే రక్తసంబంధం ఎంత ముఖ్యమో ఒకరినొకరు అర్థం చేసుకోవడం, గౌరవించుకోవడం కూడా అంతే ముఖ్యం. ప్రేమానురాగాలు ఉన్నప్పుడే ఆ రక్తసంబంధానికి సంపూర్ణమైన అందం వస్తుంది.

## తాజ్ పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ కు లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు

**శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు, అధికారులు, గ్రామస్తులు**



**మీడియా టుడే,జూలై 19/ఆలేరు ఆర్సీ:** హైదరాబాద్ రవీంద్ర భారతి కళావేదికలో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ వారు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ వారి అర్ ఎస్ కె ఫౌండేషన్ ద్వారా చేస్తున్నటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి 'లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ ' అవార్డు ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రముఖ సినీ నటులు పృథ్వి రాజ్ చేతుల మీదుగా బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మీ లాంటి సామాజిక సేవా కార్యక్రమాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలు ఎంతో మందికి స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇలాంటి అవార్డులు మాకు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి తొడ్పాటు అందిస్తాయని ఎల్లవేళలా మాకు వెన్నంటి ఉండి నడిపిస్తున్న గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డా, పట్నం కమలా మనోహర్ మరియు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 19:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో జమ అయిన నిధులను పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డు నుండి కార్మికులకే చెందాలని చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ మాట్లాడుతూ సంక్షేమ బోర్డు సిఐటియు కార్మికులు పోరాడి సాధించుకున్న జమైన డబ్బులను కార్మికులకు అవసరాలకే ఉపయోగించాలని అనవసరంగా జీవో 12 ను రద్దు చేయాలని పెండింగ్ లో ఉన్న క్లైంలను పూర్తి చేయాలని సి ఎస్ సి ని హెల్త్ సెంటర్ ను రద్దు చేయాలని సహజ మరణం ప్రమాద బీమా పరిహారం సంక్షేమ బోర్డు ద్వారానే చెల్లించాలని సంక్షేమ బోర్డు నుండే కార్మికులకు పనిముట్లు లోన్లు ఇవ్వాలని ఇండ్లు లేని కార్మికులకు అందరికీ ఇండ్లు ఇవ్వాలని అదేవిధంగా 50 సంవత్సరాలు నిండిన వారికి పదివేల పెన్షన్ ఇవ్వాలని కొత్తగా తీసుకొచ్చిన కార్మికులకు నష్టపరిచే లేబర్ కోర్లను రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి యాదాద్రి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నాలో కార్మికులందరూ పాల్గొని తన హక్కులను కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భవనగిరి పట్టణ కన్వీనర్ గంధ మల్ల మాతయ్య ఉడుత సోములు కత్తెరపాక శంకర్ రాము బాల నరసింహ లక్ష్మీనారాయణ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీరప్పగడ్డ నల్ల పోచమ్మ మహోత్సవంలో ఇర్షాద్ ఖాన్ ప్రత్యేక పూజలు

**- భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు**

**- సమాజంలో ఐక్యతకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదం: ఇర్షాద్ ఖాన్**

**- నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు**



**ఉప్పల్, జూలై 19 (మీడియా టుడే ప్రతినిధి):** బీరప్పగడ్డలో ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందీప్ భూషణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా. అద్ల ఆంజయ్య తదితర నాయకులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులను కలిసి మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావం, సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసి నిర్వహించే మహోత్సవాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. మహోత్సవానికి ఆహ్వానించి ఆత్మీయంగా ఆతిథ్యం ఇచ్చిన జంగయ్య, శ్రావణ్, శ్రీకాంత్, కృష్ణ, రవి, జగన్తో పాటు వారి కుల సంఘ సభ్యులకు ఇర్షాద్ ఖాన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, కాలనీ ప్రజలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు. శ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఇర్షాద్ ఖాన్ ఆకాంక్షించారు.

## వర్షాలుకురవాలని,పాడిపంటలుసమృద్ధిగాపండాలనిగ్రామ దేవతకు ఘనంగా పూజలు



**నేలకొండపల్లి జూలై 19 మీడియా టుడే ప్రతినిధి**

సకాలంలో వర్షాలు కురవాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ ఆదివారం నేలకొండపల్లి పట్టణంలో నేలకొండపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం బొడ్రాయి (నాభిశిల)కి మహిళలు ఘనంగా జలాభిషేకం చేశారు. నేలకొండపల్లి గ్రామానికి ఎలాంటి విపత్తులు రాకుండా, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి. ఆధ్వర్యంలో జలబిందులతో ఈ ప్రత్యేక పూజలుగ్రామస్తులుభక్తిశ్రద్ధలతో చేశారు. నేలకొండపల్లి గ్రామంలో బొడ్రాయి. గ్రామ రక్షణ దేవతగా భావిస్తారు. వర్షాలు లేక కరవు పరిస్థితులు ఏర్పడినప్పుడుగ్రామానికి ఏదైనా కీడు జరుగుతుందనిపించినప్పుడు ఇలాంటి జలాభిషేకాలు,శాంతి పూజలు చేయడం తరతరాలుగా వస్తున్న ఆచారం. శీలం వెంకటలక్ష్మి సర్పంచ్ నేతృత్వంలో గ్రామస్తులంతా మహిళలు కలిసికట్టుగాఈ పూజా కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొల ఉషారాణి. పగిళ్ల శైలజ. చట్టు ప్రియాంక. తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు కోతలు,లో-వోల్టేజ్ సమస్యలతో తీవ్ర నష్టాల ఊబిలోకి రైతాంగం

**ఆలేరు మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్ ఆందోళన**

**మీడియా టుడే, జూలై19/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారైంది అన్నదాతల పరిస్థితి అని ఆలేరు మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆలేరు ప్రాంతంలో రైతులకు కరెంట్ కష్టాలు వర్ణనాతీతమని పేర్కొన్నారు. ఓ పక్క వివిధ కారణాలవల్ల చేతికొచ్చిన పంట మొత్తం తుడిచిపెట్టుకుపోతే మరో పక్క అప్పులు చేసి మరీ మరోసారి పంటలు వేసిన రైతును విద్యుత్ సమస్య వేధిస్తోందన్నారు. తెలంగాణలో వర్షాభావం,విద్యుత్ సమస్యలు అన్నదాతలను తీవ్రంగా వేధిస్తున్నాయని, ఎల్-నినో ప్రభావంతో వర్షాలు లేక, మరోవైపు కరెంటు కోతలు, లో-వోల్టేజ్ సమస్యల వల్ల బోరుబావులు నడవడం కష్టమై పంటలు ఎండిపోతున్నాయి. ఈ సంక్షోభం రైతులను తీవ్ర నష్టాల ఊబిలోకి నెడుతోందని, లో వోల్టేజ్ ప్రాబ్లం అసలే వర్షాలు లేక సతమతమవుతున్న రైతులు మధ్యలో ఈ కరెంటు కోతల వల్ల తమ పంట పొలాలు ఎండిపోవడానికి కారణం అవుతున్నాయని అన్నారు. తెలంగాణలో సాధారణ వర్షపాతం కన్నా 40 శాతం వరకు లోటు నమోదవుతోంది. సరైన తేమ లేక విత్తనాలు మొలకెత్తక, వరి వంటి ప్రధాన పంటల నారుమళ్లు ఎండిపోతున్నాయి. లో-వోల్టేజ్ మరియు అప్రకటిత విద్యుత్ కోతలు రైతులకు పెద్ద తలనొప్పిగా మారాయి. లో-వోల్టేజ్ హెచ్చుతగ్గుల వల్ల మోటార్లు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయి. మరమ్మతుల కోసం రైతులు వేల రూపాయలు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. వర్షాలు లేకపోవడంతో రైతులు పూర్తిగా బోరుబావుల పైనే ఆధారపడ్డారు. అయితే, విద్యుత్ సక్రమంగా అందకపోవడంతో పంటలు ఎండిపోయే ప్రమాదంలో పడ్డాయి. వివిధ మండలాల్లో విద్యుత్ లో వోల్టేజీ సమస్య రైతులను తీవ్రంగా వేధిస్తోంది. విద్యుత్ వినియోగం పెరగడంతో పలు మండలాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగడంలేదు. పగటిపూట 9 గంటల విద్యుత్ సరఫరా చేస్తామన్న ప్రభుత్వ హామీ ఎక్కడా అమలు కావడంలేదు. కొన్ని చోట్ల 9 గంటల విద్యుత్?ను కుదించి 6 నుంచి 7 గంటలు మాత్రమే ఇస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. అది కూడా షెడ్యూల్ ప్రకారం కాకుండా విడతల వారీగా ఇస్తుండటంతో రైతులకు ఇబ్బందులు తప్పడంలేదు. విద్యుత్ కోతలు,విద్యుత్? లో వోల్టేజీ తో పంటలు పూర్తి స్థాయిలో తడవడంలేదు. పంట కీలక దశలో "లో వోల్టేజీ" సమస్యతో కళ్లముందే ఎండుతున్న పంటలు ఓ వైపు, కాలిపోతున్న మోటార్లను మరోవైపు చూసి రైతులు గుండెలు బరువెక్కుతున్నాయి. వేలకు వేలు పోసి మోటార్లే మరమ్మతు చేయించాలో లేక పంటకు పెట్టుబడులే పెట్టాలో తెలియక కర్షకులు తలలు పట్టుకుంటున్నారు. సాధారణంగా 350 నుంచి 400వోల్టులు రావాల్సిన విద్యుత్ 200 నుంచి 250కి పడిపోవడంతో మోటార్లు కాలిపోతున్నాయి. దీంతో పాడైన మోటార్లను బయటకు తీయడం వాటి స్థానంలో కొత్తవి లేదా మరమ్మతులు చేసిన వాటిని ఉంచడం తలకు మించిన భారంగా మారుతోంది. పెరిగిన డిమాండ్ కారణంగా విద్యుత్ లో వోల్టేజ్ సమస్య ఎదురవుతోందని, రైతులను ఆదుకోవలసిన పాలకులు కల్లబొల్లి మాటలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని బొట్ల పరమేశ్వర్ తీవ్రంగా విమర్శించారు.

## బస్వాపురం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసి ప్రాజెక్టు పరిధిలోని చెరువులను నింపి రైతాంగానికి సాగునీరు అందించాలి

**నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించి, ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ డిమాండ్**



**మీడియా టుడే, జూలై19/ఆలేరు ఆర్సీ:** బస్వాపురం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసి ప్రాజెక్టు పరిధిలోని చెరువులను నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో భూములు, ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించి, ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని అన్నారు. ఆదివారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బస్వాపురం ప్రాజెక్టులోనీ నీటిని పరిశీలన చేసిన అనంతరం ప్రాజెక్టు కట్టపైన ఉన్న గేట్ల దగ్గర నీటిని విడుదల చేయాలని " ధర్నా " కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం జహంగీర్ మాట్లాడుతూ జిల్లా అత్యంత కీలకంగా రైతాంగానికి ఉపయోగపడే బస్వాపురం ప్రాజెక్టును పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రాజెక్టులో నిలువ ఉన్న 0.6 టీఎంసీల నీటిని వెంటనే విడుదల చేయడం వల్ల జిల్లా పరిధిలోని ఐదారు మండలాల్లోని చెరువులు నింపితే రైతాంగానికి ఈ వర్షా బావ పరిస్థితులలో సాగుకు ప్రధానంగా ఉపయోగపడుతుందని తెలిపారు. స్థానిక చెరువులు, కుంటలు నింపడం వల్ల భూగర్భ జలమట్టం పెరిగి బోర్లలో, బావుల్లో కూడా నీళ్లు వస్తాయని దీనివల్ల సాగు, త్రాగు నీటి సమస్య కూడా పరిష్కారం అవుతుందని తెలియజేశారు. ప్రాజెక్టులో నీళ్లు ఉన్న వాటిని విడుదల చేసి రైతాంగానికి అందించడం స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, నీటి పారుదల శాఖ జిల్లా అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నుండే బస్వాపురం ప్రాజెక్టు నిర్వాసితుల విషయంలో, నిధులు కేటాయించడంలో వివక్షత చూపుతోందని విమర్శించారు. వర్షాభావ పరిస్థితులలో నార్లు పోసి నీళ్లు లేక ఎదురుచూస్తున్న రైతాంగానికి ప్రాజెక్టులో ఉన్న నీటిని విడుదల చేసి అందించడంలో కూడా సవితి తల్లి ప్రేమ ప్రభుత్వము చూపిస్తుందని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి నీటిని విడుదల చేయాలని లేకపోతే రైతులను, ప్రజలను సమీకరించి కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని జహంగీర్ హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ, బట్టుపల్లి అనురాధ, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ , భువనగిరి మండల పార్టీ కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, కొండ అశోక్, భువనగిరి పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, మండల కమిటీ సభ్యులు మోటె ఎల్లయ్య,కళ్లెం లక్ష్మి నరసయ్య, టౌన్ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, మండల పరిషత్ మాజీ కో- ఆప్షన్ యండి బాబు, బస్వాపురం మాజీ శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, శాఖ సహాయ కార్యదర్శి రాసాల దెవెందర్, నమాత్ పల్లి శాఖకార్యదర్శి జిట్ట అంజిరెడ్డి, సీపీఎం సభ్యులు, రైతులు బండి శ్రీను, తెల్జూరి మాణిక్యం, గోదల వెంకట్ రెడ్డి, కోయగూరి రామచంద్ర, రాసాల బాలయ్య, కన్నమోయిన గంగరాజు, మాటూరి కృష్ణ, కొండ పాండు, గంగన్న బోయిన ఐలయ్య, కూకుట్ల రమేష్,ఉడత బాలయ్య,రాసాల చిత్తారి, కదారి మల్లేశం,కొండ శివశంకర్, పసుల నందు,ఎడ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్ పేటకు వచ్చే రోడ్డు మార్గంలోని వాగుపై వంతెన నిర్మాణ చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి వినతిపత్రం అందచేత

**మీడియా టుడే, జూలై19/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని ఆలేరు-బహదూర్ పేట రోడ్డు మార్గంలోని వాగుపై వంతెన నిర్మాణం చేయించాలని ఆదివారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్యని ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, బహదూర్ పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు పిఏసీఎస్ డైరెక్టర్ వట్టిపల్లి శ్రీనివాస్ ఆలేరు నుండి బహదూర్ పేటకి వచ్చే రోడ్డు మార్గంలో వాగు ఉండడం వలన వర్షా కాలంలో ప్రజలు రైతులు వాగు ధాటి పోవడానికి ఇబ్బందిగా ఉండడంతో ఒక వంతెన ఏర్పాటు చేయాలి అని కోరటం జరిగింది. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య ఈసారి వాగు నుండి వర్షపు నీరు ఎక్కువ రాకుండ కింద నుండి పైపు లైన్ వేయించ్చి వచ్చే వర్షా కాలం వరకు వంతెన నిర్మిస్తా అని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ జనగామ ఉపేందర్ రెడ్డి,ఆలేరు పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఏజాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజన భాస్కర్,బహదూర్ పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కూళ్ల సిద్దులు,కూళ్ల నర్సింహులు,కర్రె సత్తయ్య,ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు ఊత పవన్, గజరాజు ప్రకాష్, పుప్పాల రాజేష్,తదితరులు పాల్గొనడం జరిగింది.



## పల్లెర్ల చేనేత సహకార సంఘం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడి కి పాలకవర్గం సభ్యులకు సన్మానం

**సన్మానించిన గ్రామ సర్పంచు తండ మంజుల నర్సింహ గౌడ్,**

**పిఏసీఎస్ డైరెక్టర్ కోడిత్యాల పద్మ నరేందర్ గుప్తా, -**

**చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు ఏలూరి సుదర్శన్**



**మీడియా టుడే, జూలై19/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల చేనేత సహకార సంఘ భవనంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు పొడుగు వెంకటేశంని,పాలక వర్గ సభ్యులను గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్ , పిఏసిఎస్ డైరెక్టర్ కోడిత్యాల పద్మ నరేందర్ గుప్తా, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత సహకార సంఘం అభివృద్ధికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు . అనంతరం చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్ ని , పిఏసిఎస్ డైరెక్టర్ కోడిత్యాల పద్మ నరేందర్ గుప్తా ని , చేనేత సంఘం మాజీ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ ని , మాజీ ఉపాధ్యక్షులు సాయిని అశోక్ ని , మాజీ డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్ ని , ఏలే నిర్మలని , గుర్రం మల్లేషంని , ఏలూరి చంద్రకళ ని శాలువతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం , ఉపాధ్యక్షులు కందగట్ల వెంకటేష్ , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం , డైరెక్టర్లు గుర్రం మల్లేషం , వట్నాల వెంకటేష్ , జంజీరాల సోమయ్య , ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు ,రాపోలు శ్వేత వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు .

## ఈషా ఫౌండేషన్ గ్రామోత్సవ్ త్రో బాల్ విజేతగా ఆత్మకూరు (ఎం)మండలంకు చెందిన రాణి రుద్రమదేవి జట్టు



**మీడియా టుడే, జూలై19/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్స్ లో ఈషా ఫౌండేషన్ నిర్వహిస్తున్న గ్రామోత్సవ్ క్రీడత్సవాలలో భాగంగా మాహిళా త్రో బాల్ క్రీడలో వివిధ విభాగాలలో పోటీ పడి శనివారం జరిగిన ఫైనల్లో ఆత్మకూరు(ఎం) మండలంకు చెందిన రాణి రుద్రమదేవి జట్టు కోటమర్తికి చెందిన జట్టుపై గెలుపొంది యాదాద్రి భువనగిరి జిల్లా విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా జట్టు సభ్యులైన రచ్చ పల్లవి,మల్లం శ్రీలత, తవిటి హేమలత,ఆశ మమత, బొడ్డు సరిత,రాచమల్ల హర్షిత, మోలుగురి లక్ష్మీ ప్రహర్షిత, మోలుగురి మయూరిలను పలువురు అభినందించారు.

## సర్ గడువునుఆగష్టు31వరకు పొడిగించాలి

**బి ఎస్ పినేలకొండపల్లిమండల అధ్యక్షుడు బొడ్డు బాబురావు**



**నేలకొండపల్లి జూలై 19 మీడియా టుడే ప్రతినిధి**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో బాగంగాఎన్యుమరేషన్ దరఖాస్తులస్వీకరణ గడువును ఆగష్టు31వ తేదీ వరకు పొడిగించాలని బహుజన సమాజ్ పార్టీ (బి ఎస్ పి ) నేలకొండపల్లి మండల అధ్యక్షుడు బొడ్డు బాబురావు డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన నేలకొండపల్లిలో మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ.మరింత మంది బూత్ స్థాయి సిబ్బందినీ నియమించి అర్హుల ఓట్లు పోకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి సంబంధిత సిబ్బందికివెంటనేఅందజేయాలని బాబురావు కోరారు.సర్ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తు చేసుకుంటేనే ఓటరు జాబితాలో పేరు ఉంటుందని పేర్కొన్నారు.కాగా ఆగష్టు 3 వ తేదీ వరకు ఉన్న దరఖాస్తుల స్వీకరణ గడువును ఆగష్టు 31వరకు పొడిగించాలని బాబురావుకోరారు.అవసరమైతే నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవడానికి మరింత మంది అదనపు సిబ్బందిని నియమించాలని ఆయన కోరారు.

## శిల్పారామంలో భరతనాట్య ప్రదర్శన

**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై 19**



శిల్పారామం మాదాపూర్ వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి శ్రీమతి మేధా వ్యాకర్ణ తన ప్రదర్శనలో అమ్మ ఆనంద దయాని, వల్లి దేవసేన స్తుతి , ఆనంద తాండవేశ్వరున స్తుతి అంశాలను ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్రీమతి సబియా శిష్య బృందం మూషిక వాహన, పుష్పాంజలి, జతిస్వరం, కాలభైరవాష్టకం, భామాకలాపం, ఆనంద తాండవం, రాసలీల కృష్ణ, అన్నమాచార్య కీర్తనలు ప్రదర్శించి మెప్పించారు.

## మైనర్ బాలికలపై అత్యాచారాలు చేసే దుర్మార్గులకు కఠినమైన శిక్ష వేయాలి - హానీ రాజా



**భద్రాద్రి కొత్తగూడెం, మీడియా టుడే**

-పాల్వంచలో జరిగే తెలంగాణ గిరిజన సమాఖ్య ముఖ్య అతిథిగా ఢిల్లీ నుండి తెలంగాణ మూడవ గిరిజన సభకు అతిథిగా వచ్చిన జాతీయ నాయకురాలు హనీ రాజా కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో దేశవ్యాప్తంగా మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు దాడులు జరుగుతున్నాయి వీటంతటికి కారణం యువతను పెడతోవ పట్టిస్తున్న గంజాయి , బెల్టు షాపులు కారణాలు, వీటికి అలవాటు పడిన యువత తల్లి చెల్లి అనే తేడా తెలవకుండా అమానుషమైన నేరాలు చేస్తున్నారు, ఇలాంటి నేరాలు చేసేదోషుల నిజనిర్ధారణ చేసి పోక్సో కేసులు పెట్టి విచారణ ద్వారా కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం చేయాలి.ఆడబిడ్డల భద్రత ప్రతి సమాజం యొక్క బాధ్యతదోషులకు కఠిన శిక్షలు అమలు చేయాలి...బాధితులకు ఆలస్యం చేయకుండా తక్షణ న్యాయం అందించాలని మహిళా సమాఖ్య ద్వారా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మున్నాలక్ష్మి , అంగన్వాడి రాష్ట్ర కార్యదర్శి సీతామాలక్ష్మి,కుమారి, వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మజ, ఆర్గనైజ్ సెక్రెటరీ కరిష రత్నకుమారి, సహాయ కార్యదర్శి మామిడాల ధనలక్ష్మి, టౌన్ సెక్రటరీ షేక్ షాహిన్, టౌన్ ఆర్గనైజ్ సెక్రటరీ రాణ కైసర్, జిల్లా నాయకురాలు షమీమ్, నాగమణి, సునీత, తదితరులు పాల్గొన్నారు

## ఎస్‌బీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరి సాగుపై రైతులకు అవగాహన

**- ఎల్‌నినో పరిస్థితుల్లో శాస్త్రీయ సాగు పద్ధతులు పాటించాలి: ఏఈఓ డా. కొమరం లక్ష్మణ్ రావు.**



**మణుగూరు, జూలై 19 (మీడియా టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కమలాపురం గ్రామంలో ఎస్‌బీఐ ఫౌండేషన్ కార్పొరేట్ సామాజిక బాధ్యత (జూ=) కార్యక్రమంలో భాగంగా, భారతీయ వరి పరిశోధన సంస్థ (ఐసీఏఆర్--ఐఐఆర్ఆర్), హైదరాబాద్ ఆధ్వర్యంలో నేరుగా విత్తే వరి (డైరెక్ట్ సీడెడ్ రైస్--డీఎస్ఆర్) సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించి, ఆధునిక సాగు విధానాల ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా రీసెర్చ్ అసోసియేట్ డా. ఎస్. కవిరాజు మాట్లాడుతూ, డీఎస్ఆర్ విధానం ద్వారా నీటి వినియోగం గణనీయంగా తగ్గడంతో పాటు కూలీల కొరత సమస్యను అధిగమించవచ్చని తెలిపారు. కలుపు యాజమాన్యం, సాగు ఖర్చుల నియంత్రణ, ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ మెరుగైన దిగుబడులు సాధించేందుకు ఈ పద్ధతి అనుకూలమని వివరించారు. రైతుల ఆదాయం పెంచడంలో డీఎస్ఆర్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, అనంతరం డీఎస్ఆర్ సాగుకు అవసరమైన మ్యాట్లను రైతులకు పంపిణీ చేశారు.వ్యవసాయ విస్తరణ అధికారి డా. కొమరం లక్ష్మణ్ రావు మాట్లాడుతూ, ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రాధాన్యంగా తీసుకోవాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు సిబ్బందితో పాటు గ్రామ రైతులు బత్తుల శ్రీను, మునిగల బిక్షం, ఉప్పట్ల వెంకటేశ్వర్లు, రమణయ్య, కోర్స శీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు మరియు ఆయాల తాత్కాలిక జాబితా విడుదల

**చిలుకూరు:-జూలై 19(మీడియా టుడే )**

ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రీ ప్రైమరీ స్కూల్లో ఇన్స్ట్రక్టర్లు మరియు ఆయాల భర్తీ చేయమని ఆదేశాలు జారీ చేయడం జరిగింది చిలుకూరు మండలంలో జెర్రిపోతుల గూడెం, శీతల తండాలో ప్రాథమిక పాఠశాలకు మంజూరైన ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్స్ మరియు ఆయా పోస్టుల నియమాకానికి సంబంధించిన సెలక్షన్ జాబితాను చిలుకూరు మండల విద్యా వనరుల కేంద్రంలో పబ్లిష్ చేసినట్లు మండల విద్యాధికారి శ్రీమతి ఎన్ జి శివకుమారి తెలియజేశారు

# బుల్లెట్ ట్రైన్ సాధనకై ఐక్యంగా ఉద్యమించాలి

**జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలపై ఒత్తిడి తెస్తాం**

**ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ఆరుట్ల జానకి రెడ్డి**



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్ :** సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధన కు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల తో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సూర్యాపేట వంటి ప్రధాన వాణిజ్య, విద్యా, పారిశ్రామిక కేంద్రాన్ని బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ నుంచి తొలగించడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు దశాబ్దాలుగా సూర్యాపేటకు రైల్వే సౌకర్యం వస్తుందని చెబుతున్నప్పటికీ ఇప్పటికీ ఆ కల నెరవేరలేదన్నారు. తాజాగా ప్రతిపాదిత మూడో అలైన్‌మెంట్‌లో సూర్యాపేటను పక్కన పెట్టడం ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛను దెబ్బతీసిందని పేర్కొన్నారు. పట్టణానికి ఉన్న వాణిజ్య ప్రాధాన్యం, జనాభా, విద్యా సంస్థలు, పారిశ్రామిక సంస్థలు, రైస్ మిల్లులు మరియు జాతీయ రహదారి 65పై ఉన్న వ్యూహాత్మక స్థానాన్ని దృష్టిలో ఉంచుకొని బుల్లెట్ ట్రైన్ మార్గంలో సూర్యాపేటను తప్పనిసరిగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధన కోసం దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తీసుకువచ్చి బుల్లెట్ ట్రైన్ సాధిస్తామని అన్నారు. అవసరమైతే ప్రజాభిప్రాయ సేకరణ, ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. 20న బుల్లెట్ ట్రైన్ సాధనకై సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా ధర్నాకు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ గా ఆరుట్ల జానకి రెడ్డి ఎన్నిక బుల్లెట్ ట్రైన్ సాధనకై నూతన కమిటీని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎన్నుకున్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ గా ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆరుట్ల జానకి రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు గౌరవ సలహాదారులుగా పెద్దిరెడ్డి గణేష్, చెన్నోజు రమణాచారి ని ఎన్నుకున్నారు. అన్ని పార్టీలు ప్రజా సంఘాల నుండి కో కన్వీనర్ గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ, పెద్దిరెడ్డి రాజా, మల్లు నాగార్జున రెడ్డి, మందారి డేవిడ్ కుమార్, కొత్తపల్లి శివకుమార్, బూర వెంకటేశ్వర్లు, వరికుప్పల వెంకన్న, గట్ల రమాశంకర్, ఇస్మాయిల్, మీలా మహదేవ్, కొల్లి మధుసూదన్ రావు, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, నూకల సుదర్శన్ రెడ్డి, అనువులపురి రవిబాబు, పెద్దిరెడ్డి గణేష్, తల్ల మల్ల హసేన్, చిన్నోజు రమణాచారి, మట్టి పెల్లి సైదులు, భూపతి రాములు, పేర్ల నాగయ్య, తుక్కాని మన్మధ రెడ్డి, చల్లమల్ల నరసింహ, అనంతుల మధు,రేపాక లింగయ్య, ఆవుల నాగరాజు, పోలే బోయిన కిరణ్, గుండాల సందీప్, నవిల ఉపేందర్, ధనియాకుల శ్రీకాంత్, సట్టు నాగయ్య, నల్లెడ మాధవరెడ్డి, ఎండి ఫక్రుద్దీన్, తంగుళ్ల జనార్ధన్, బోల్లెద్దు వెంకటరత్నం, నీలా శ్రీనివాస్, షేక్ నజీర్, నారా బోయిన వెంకట్, కక్కిరేణి చంద్రశేఖర్, మధు గౌడ్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

## పినపాక నియోజకవర్గంలో రూ.50 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం

**- గిరిజన విద్య, రహదారులు, గ్రామీణ మౌలిక వసతులు, ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యం.**

**- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 19(మీడియా టుడే):** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార--పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆదివారం పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం, మణుగూరు, బూర్గంపాడు మండలాల్లో విస్తృతంగా పర్యటించి రూ. 50 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.గిరిజన విద్యాభివృద్ధి, రహదారుల నిర్మాణం, గ్రామీణ మౌలిక వసతుల కల్పన, పేదల గృహ కల సాకారం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు.

**గిరిజన విద్యకు రూ.2.50 కోట్ల భరోసా..**

అశ్వాపురం మండలం గొందిగూడెం బాలుర ఆశ్రమ పాఠశాలలో రూ. 2.50 కోట్ల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేశారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆశ్రమ పాఠశాలలను అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్ది విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసానికి అనుకూల వాతావరణం కల్పిస్తామని చెప్పారు.

**రూ.22 కోట్ల బీటీ రహదారి ప్రారంభం..**

అశ్వాపురం--మొండికుంట మధ్య రూ. 22 కోట్లతో నిర్మించిన బీటీ రహదారిని మంత్రి ప్రారంభించారు. ఈ రహదారి అందుబాటులోకి రావడంతో గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి ఊతం లభిస్తుందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**గ్రామ పాలన బలోపేతానికి నూతన పంచాయతీ భవనం..**

అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామంలో రూ. 22 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందుబాటులోకి రావడంతో పాటు గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలుకు ఈ భవనం దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు.

**సమితి సింగారంలో రూ.3.50 కోట్ల అభివృద్ధి పనులు..**

మణుగూరు మండలం సమితి సింగారంలో గుట్టమల్లారం--కట్టుమల్లారం మధ్య రూ. 1 కోట్ల బీటీ రోడ్డు, సాయినగర్--లంకమల్లారం మధ్య రూ. 2.50 కోట్ల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ పనులతో వర్షాకాలంలో రాకపోకల ఇబ్బందులు తొలగి గ్రామాల మధ్య అనుసంధానం బలోపేతం అవుతుందని తెలిపారు.

**ఇందిరమ్మ ఇంటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం..**



బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజరలో లబ్ధిదారు ఆవుల రమణ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన సొంత నివాసం కల్పించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని, ప్రతి అర్హ కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా సబ్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం నిధులతోటి గ్రామ పంచాయితీలు నడిపిస్తున్నారు

**మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి**



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 19**

ఆదివారం రోజు ఇల్లంతకుంట మండల బీజేపీ అధ్యక్షులు భూమళ్ళ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వెల్జిపూర్ గ్రామంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముత్యాల జగన్ రెడ్డి , మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ పాల్గొన్నారు ఈసమావేశంలో ముఖ్య అతిథి ముత్యాల జగన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం అయ్యే దిశగా ప్రతి కార్యకర్త నడుం కట్టి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీయే అధికారంలోకి వస్తుంది అని తెలియజేశారూ. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామ పంచాయితీలను నడిపిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు . మండలంలోని ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయి కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేయడానికి కార్యకర్తలు నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాల పై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తిని సాయి గౌడ్, మాజీ మండల అధ్యక్షులు జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పండుగ లక్ష్మణ్, దూది సుధీర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ కుమార్, మండల కార్యదర్శి పెంటల వేణు, గూడెపూపల్లి సర్పంచ్ గూడెల్లి స్వప్న భాస్కర్, ముస్కాన్ పేట ఉపసర్పంచ్ దాసరి లావణ్య శ్రీనివాస్, మండల కార్యవర్గ సభ్యులు భార్గవ్ రెడ్డి, చిట్యాల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు బుట్టి మోహన్, మారవేని శ్రీశైలం, కుడుముల శ్రీహరి, గజ్జల రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# 5వ జాతీయ జావెలిన్ దినోత్సవం

**రాష్ట్ర అథ్లెటిక్స్ మీట్‌కు నాగర్‌కర్నూల్ జిల్లా క్రీడాకారుల ఎంపిక**

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూలై 19**

వచ్చే నెల 7వ తేదీన హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న 5వ జాతీయ జావెలిన్ దినోత్సవ వేడుకలు మరియు 1వ తెలంగాణ రాష్ట్ర కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ (అండర్-6, 8, 10, 12 కిడ్స్ ఈవెంట్స్), అలాగే అండర్-14, 16, 18, 20 బాలురు, బాలికలు మరియు పురుషులు, మహిళల రాష్ట్ర అథ్లెటిక్స్ మీట్ కోసం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు ఈరోజు కల్వకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ విషయాన్ని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 150 మందికి పైగా క్రీడాకారులు ఈ ఎంపికల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.జిల్లా స్థాయి ఎంపికలను తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్ ఠాకూర్ మరియు కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బృంగి ఆనంద్ కుమార్ సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా బాలాజీ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ, ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జాతీయ జావెలిన్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నీరజ్ చోప్రా సాధించిన విజయాలు దేశ యువతలో జావెలిన్ త్రో పట్ల ఆసక్తిని పెంచడమే కాకుండా అథ్లెటిక్స్ క్రీడల అభివృద్ధికి విశేష ప్రేరణగా నిలిచాయని పేర్కొన్నారు. తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు రాష్ట్రంలోని యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అథ్లెట్లను తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు.కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన చిన్నారులను గుర్తించి రాష్ట్రానికి, దేశానికి భవిష్యత్ అథ్లెట్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి ఎంపికల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు తన చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు మరియు బహుమతులను అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్ ఠాకూర్, కల్వకుర్తి



మున్సిపల్ చైర్మన్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ చిత్తరి శ్రీనివాసులు, జీడిపల్లి సర్పంచ్ అంజి, నాయకులు సంతు యాదవ్, జమ్ముల శ్రీకాంత్, శివ, భాస్కర్, దున్న భాస్కర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, ఉపాధ్యక్షులు అంజయ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్, ఉపాధ్యాయులు, పీఈటీలు రాజేందర్, భాస్కర్, మల్లేశ్, జ్యోతి, క్రీడాకారుల తల్లిదండ్రులు లక్ష్మణ్, పద్మజ, పాండు, మాలేకా బేగం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముడుపు పోచమ్మకు ప్రత్యేక పూజలు

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 19 :



ఆర్మూర్ పట్టణంలో ఆరు పంతల రైతు సంఘాలు సర్వసమాజ్ ఆధ్వర్యంలో ఊరపండుగ జాతర జరుకోవడానికి ఆదివారం ముడుపు వేయడం జరిగింది. ముదిరాజ్ గల్లీలో ముడుపు పోచమ్మకు ప్రత్యేక పూజలు చేసి ముడుపులు వేసి మొక్కులు కోరుకున్నారు. రైతులు, ప్రజలు బాగుండాలని, పడి పంట బాగుండాలని వర్షలు తృప్తిగా కూరవాలని ప్రజలందరిని క్షేమంగా చూడాలని అమ్మ వారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్వసమాజ్ అధ్యక్షులు కొట్టల సుమన్, రైతు సంఘాల అధ్యక్షులు కలిగొట గంగాధర్, మగ్గిడి రాజేశ్వర్, బొల్లు పోతన్న, నరడి మల్లయ్య, డబ్బా లింగం, భూపతి, పెద్దకపులు, సర్వసమాజ్ కార్యవర్గ సభ్యులు ఊరడి ద్యావతి వాళ్ళు పాల్గొనడం జరిగింది.

# మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా గిర్నాటి జనార్దన్.

మందమర్రి, జులై 19,(మీడియా టుడే ).



మందమర్రి మండలం ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా గిర్నాటి జనార్ధన్ ( చిర్రకుంట ) నియమితులయ్యారు. జిల్లా ఉప సర్పంచ్ల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు బోట్ల కార్తిక్ నియామక పత్రాన్ని గిర్నాటి జనార్ధన్ కు అందచేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ఉప సర్పంచ్ ల హక్కులకు, సౌకర్యాల కల్పన కొరకు శాయశక్తుల పని చేస్తానని తెలిపారు.

# ఘనంగా మంగళ్ పాండే జయంతి వేడుకలు

మందమర్రి, జులై 19,(మీడియా టుడే ).



భారత ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు మంగళ్ పాండే జయంతి వేడుకలు రిటైర్డ్ ఆర్మీ జవాన్ రాజేష్ కుమార్ పివాహల్ రాణి పివ్హాల్ ఘనంగానిర్వహించారు. ఆదివారం పట్టణం లోని తమ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లోని బల్లియా జిల్లాలో జన్మించిన మంగళ్ పాండే 1857 సిపాయిల తిరుగుబాటుకు (మొదటి స్వాతంత్ర్య సంగ్రామం) ఆద్యుడిగా, బ్రిటిష్ పాలనపై తొలిసారిగా సాయుధ తిరుగుబాటు చేసిన యోధుడిగా ఆయన దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారనీ ఆయన సేవలను కొనియాడారు. బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ సైన్యంలో (34వ బెంగాల్ స్థానిక పదాతిదళంలో) సైనికుడిగా పనిచేసిన ఆయన ఆవు, పంది కొవ్వుతో తయారు చేసినట్లు ఆరోపణలు ఉన్న 'ఎన్‌ఫీల్డ్' తూటాలను ఉపయోగించడానికి నిరాకరించి, మార్చి 29, 1857న బరాక్‌పూర్‌లో బ్రిటిష్ అధికారులపై ఆంగ్లేయ సైన్యంలో హవాల్దార్ గా పనిచేస్తున్న మాత దిన్ వాల్మీకి తో కలిసి తిరుగుబాటు జెండా ఎగురవేశారన్నారు. బ్రిటీష్ సైనికులు ఉపయోగించే తూటాలకు ఆవు, పందికొవ్వును పూస్తున్నారని ఆయనకు వివరించి తిరుగుబాటు చేసిన గొప్ప దేశభక్తులనీ అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడ టానికి ఆయనను ప్రేరేపించి తిరుగుబాటు చేశారన్నారు.బ్రిటిష్ అధికారులపై ధిక్కారం కారణంగా మంగళ్ పాండే ను ఏప్రిల్ 8, 1857న బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసిందన్నారు. విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల పోరాట గాథలు వివరించేందుకే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి వారిలో దేశభక్తిని పెంపొందించే చర్యలు చేపడుతున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



కాగజ్ నగర్, మీడియా టుడే, జూలై 19

కాగజ్ నగర్ పట్టణంలో స్థానిక వినయ్ గార్డెన్ లోకొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు పెద్దపల్లి కిషన్ రావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి పటేల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసన మండలి సభ్యులు దండే విఠల్ పటేల్, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం పటేల్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ పటేల్, ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య పటేల్ పాల్గొన్నారు. జిల్లా మున్నూరు కాపు సంఘం నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు పెద్దపల్లి కిషన్ రావుతో పాటు నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం బలోపేతం సామాజిక అభివృద్ధి యువతకు అవకాశాల కల్పన సంక్షేమ కార్యక్రమాల విస్తరణ తదితర అంశాలపై నాయకులు ప్రసంగించనున్నారు.యువత ప్రోత్సాహం విద్యా--ఉపాధి అవకాశాల విస్తరణ సామాజిక ఐక్యత సాధనే సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ అభ్యున్నతికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, మున్నూరు కాపు కులబాంధవులు భారీ సంఖ్యలో హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.గౌరవ అతిథులుగా మంచిర్యాల పట్టణ మేయర్ ధర్ని మధుకర్ పటేల్, ఆదిలాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ పటేల్, బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దేవా స్వాతి రమేష్ బాబు పటేల్, నిర్మల్ మున్సిపల్ చైర్‌పర్సన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి పటేల్ హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు.కౌటాల, బెజ్జూర్, చింతలమానేపల్లి, సిర్పూర్ (టి), పెంచికల్పేట్, కాగజ్‌నగర్ మండలం, కాగజ్‌నగర్ పట్టణం, దహెగాం, ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాని, వాంకిడి, జైనూర్, కెరమెరి మండలాలకు చెందిన మున్నూరు కాపు కులబాంధవులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జగడం సత్యనారాయణ, జిల్లా కోశాధికారి మణికొండ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కుంభకోణాలపై సీబీఐ తో విచారణ జరిపించాలి

**రైతుల సమస్యలపై త్వరలో కలెక్టరేట్ ముందు ధర్నాలు**

**- సెప్టెంబర్ 26న జాబ్ మేళా - రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ**

**విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్**




మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

సింగరేణిలో జరుగుతున్న కుంభకోణాలపై తక్షణమే సిబిఐ చేత విచారణ జరిపించాలని, వాటాల వారిగా పంచుకుంటున్న అధికారులను, ప్రజాప్రతినిధులను అరెస్ట్ చేయాలని మాజీ ఎమ్మెల్సీ , తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్ డిమాండ్ చేసారు. ఖమ్మం లోని మామిళ్ల గూడెం లో ఆర్ ఎల్ డి పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దిలీప్ కుమార్ మాట్లాడుతూ.సింగరేణి వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, బొగ్గును వాటాల వారీగా పంచుకుని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఆంధ్రా కాంట్రాక్టర్ల పెత్తనం పెరిగిపోయిందని, అధికారుల చేతివాటం పెరగడం వల్ల సింగరేణి మనుగడ దెబ్బ తినే ప్రమాదముందన్నారు. ఈ వ్యవహారం పై దర్యాప్తు చేపట్టి దోషులను అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో నకిలీ విత్తనాల వ్యవహారం కూడా తారా స్థాయిలో ఉందని, రైతులకు వెన్నంటే ఉండే విధంగా తమ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో కలెక్టరేట్ ల ముందు ధర్నాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తమ పార్టీ నేతృత్వంలో సెప్టెంబర్ 26న పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు దిలీప్ కుమార్ తెలిపారు. అదే రోజు అవినీతి రహిత సమాజ నిర్మాణానికి 'లక్ష్యం కోసం....లక్ష సైన్యం' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. త్వరలో జరుగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం- నల్లగొండ-వరంగల్ నియోజకవర్గం నుండి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్.ఎల్.డి పార్టీలో చేరారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జానీ మహమ్మద్, జిల్లా ఉపాధ్యక్షుడు మోత్కురి వెంకటేశ్వర చారి, రాష్ట్ర అధికార ప్రతినిధి పి. వీరప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. నర్సింహ రావు, రాష్ట్ర కార్యదర్శి విశాల్, రాష్ట్ర కోశాధికారి గిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నోజు వెంకట రమణ చారి, మహిళా జిల్లా అధ్యక్షురాలు ఇటుకల లత, జిల్లా నాయకురాలు బండి నాగమణి తదితరులు తెలిపారు.

# మెడికల్ బోర్డుల నిర్వహణలో నిర్లక్ష్యం కార్మికులకు తీవ్ర అన్యాయం

**కాపు కృష్ణ - టిబీజీకేఎస్ కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వంపై, గుర్తింపు సంఘాలపై విమర్శలు**

భద్రాద్రి కొత్తగూడెం, జులై 19(మీడియా టుడే): సింగరేణి కార్మికుల సంక్షేమానికి సంబంధించిన కీలక అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం, గుర్తింపు కార్మిక సంఘాలు ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ విమర్శించారు. కొత్తగూడెం కార్పొరేట్ టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంవత్సరానికి మూడు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన గుర్తింపు సంఘాలు 17 నెలలుగా ఒక్క బోర్డు కూడా నిర్వహించలేదని ఆరోపించారు. ఇటీవల నిర్వహించిన మెడికల్ బోర్డులో అర్హులైన కార్మికులకు కూడా అన్యాయం జరిగిందని, గత బోర్డులతో పోలిస్తే అన్‌ఫిట్‌గా ప్రకటించిన వారి సంఖ్య గణనీయంగా తగ్గిందని అన్నారు.మైనింగ్ సిబ్బంది, టెక్నీషియన్లకు అనుకూల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించిన సంఘాలు, ప్రస్తుతం "ఫిట్ ఫర్ జనరల్ అసిస్టెంట్"గా ప్రకటించిన కార్మికులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మికుల ప్రయోజనాల కంటే ప్రచారానికే గుర్తింపు సంఘాలు ప్రాధాన్యత ఇస్తున్నాయని విమర్శించారు.తాడిచర్ల--2 బ్లాక్ లీజును తమ విజయంగా ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్, బీజేపీ నాయకుల వ్యాఖ్యలను ఆయన ఖండించారు. 2013 నుంచే ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంటూ, కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కోయగూడెం ఓసీ--3, సత్తుపల్లి ఓసీ--3, మణుగూరు డీప్‌సైడ్, శ్రావణపల్లి తదితర బొగ్గు బ్లాక్‌లను నామినేషన్ పద్ధతిలో సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పూసల వీరభద్రం, కార్పొరేట్ ఏరియా వైస్




ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సంయుక్త కార్యదర్శి వశికర్ల కిరణ్, సెంట్రల్ కమిటీ సభ్యుడు కాగితం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**తెలంగాణ స్టేట్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యాదర్సులు బి.రాజయ్య, ఎస్.బుచ్చి రెడ్డి**




మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :


విశ్రాంత ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యాదర్సులు బి.రాజయ్య, ఎస్.బుచ్చి రెడ్డి డిమాండ్ చేశారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ...2013 సి ఆర్ సీ ఏరియర్స్ పై యాజమాన్యం చెల్లించవలసిన పిఎఫ్ కాంట్రిబ్యూషన్ ను పీఎఫ్ కమిషనర్ ఆఫీస్ కు త్వరగా పంపించాలని కోరారు. టీజీఎస్ఆర్టిసి విశ్రాంత ఉద్యోగులకు 2017 పిఆర్సి బకాయిలను 9 సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు చెల్లించలేదన్నారు. 2021 పి ఆర్ సి ని అమలుపరచి విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన 2017, 2021 పి ఆర్ సి ఎరియర్స్ చెల్లించాలని కోరారు. సూపర్ లగ్జరీ సర్వీసులో విశ్రాంత ఉద్యోగులకు, వారి జీవిత భాగస్వాములకు ఉచిత ప్రయాణం చేసేందుకు అనుమతించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగుల వైద్య సదుపాయాలు, మందుల పంపిణీ, మెంబర్షిప్ గతంలో తార్నాక ఆసుపత్రిలో విశ్రాంత ఉద్యోగులకు రెండు నెలలకు సరిపడా మందులు ఇచ్చేవారని, ప్రస్తుతం కేవలం ఒక నెలకు మాత్రమే ఇస్తుండటం వల్ల వివిధ జిల్లాల నుండి వచ్చే వృద్ధులైన విశ్రాంత ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో లాగే ఒకేసారి రెండు నెలలకు మెడిసిన్ ఇచ్చే విధానాన్ని తిరిగి అమలు చేయాలని కోరారు. అన్ని జిల్లాల ఆసుపత్రులలో కూడా అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేటట్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు వివిధ కారణాల వల్ల తార్నాక ఆసుపత్రిలో మెంబర్షిప్ తీసుకోలేకపోయిన విశ్రాంత ఉద్యోగులందరికీ సభ్యత్వం పొందేందుకు మరొక్కసారి అవకాశం కల్పించాలని కోరారు. ఆర్టీసీలో స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్న ఉద్యోగులు మరణించినప్పుడు వారి కుటుంబాలకు 30 వేల దహన సంస్కారాల సహాయాన్ని వర్తింపజేయాలన్నారు. ఆర్టీసీలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగి ప్రతి సంవత్సరం ఎస్ఆర్బిసి లైఫ్ సర్టిఫికెట్ను అనారోగ్య రీత్యా మూడు సంవత్సరములు దాటిన వారికి ఈ నెల నుండి లైవ్ సర్టిఫికెట్ ఇవ్వడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. విశ్రాంతి ఉద్యోగులు బయట జిల్లాల నుండి తార్నాక హాస్పిటల్కు ట్రీట్మెంట్ కోసం వచ్చే సందర్భంలో హైదరాబాద్ హెడ్ క్వార్టర్ లో ఉండవలసి వస్తుందని, వారికి సిబిఎస్ లో గాని జేబీఎస్ లో గాని ఉన్న రెస్ట్ రూమ్ లో ఫోర్ బెడ్స్ ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రీజనల్ ప్రెసిడెంట్ బివి రావు, రీజనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.లీల, కరీంనగర్ జోనల్ సెక్రటరీ జెజె రత్నం, ఆర్.వి భద్రం పాల్గొన్నారు.

# ఇదేం టెట్ గురూ

**బోధించే సబ్జెక్ ఒకటి.. టెట్ సిలబస్ మరొకటి - పరీక్ష విధానంపై ఉపాధ్యాయుల అభ్యంతరం**

**డీఎస్సీ తరహాలోనే నిర్వహించాలని డిమాండ్ -సమీక్షకు కమిటీ వేయాలని విజ్ఞప్తి**

**ఈనెల 21న ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టెట్ నోటిఫికేషన్**




మీడియా టుడే, జూలై19/ఆలేరు ఆర్సీ:

విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయులకే ఇప్పుడు టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్ష పెద్ద సవాల్‌గా మారింది. తాము బోధించే సబ్జెక్టులతో సంబంధం లేని అంశాలపై ప్రశ్నలు రావడంతో ఏళ్ల తరబడి అనుభవం ఉన్న టీచర్లు అర్హత సాధించలేకపోతున్నారు.¯ ఒండేళ్లలోపు టెట్ తప్పనిసరిగా అర్హత సాధించాలని గతేడాది సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు తీర్పు వెలువరిచడంతో టెట్ పరీక్ష రాయాలంటేనే టీచర్లు తలలు పట్టుకుంటున్నారు. పరీక్ష విధానం, సిలబస్‌లో మార్పులు చేసి, బోధించే సబ్జెక్టుకు సంబంధించి ప్రశ్నలు అడగాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. దశాబ్దాల క్రితం బీఈడీ పూర్తి చేసిన తమను సంబంధం లేని సిలబస్ నుంచి ప్రశ్నలు అడగడాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు.చెప్పేదొకటి.. రాసేది మరొకటి..టెట్ పేపర్-1, పేపర్-2 రెండు పేపర్లు ఉంటాయి. పేపర్ 1 ఎస్జీటీ (సెకండరీగ్రేడ్ టీచర్)లకు ఉంటుంది. వీరందరూ ఒకే పేపర్ రాస్తారు. వీరికి 3 వ తరగతి నుంచి 8వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్, గణితం, సైన్స్, సోషల్ విభాగం లో ప్రశ్నలు ఉంటాయి. అలాగే డీఎడ్‌లో నేర్చుకున్న సైకాలజీ, మెథడాలజీ ప్రశ్నలు ఉంటాయి. వీటితో పాటు విద్యాకమిటీలు, విద్యాహక్కు చట్టం, మూల్యాంకనంపై ప్రశ్నలు ఉంటాయి. 150 ప్రశ్నలకుగాను బీసీ అభ్యర్థులకు 75, ఓసీ అభ్యర్థులకు 90, ఎస్సీ ఎస్టీ దివ్యాంగ అభ్యర్థులకు 60 పాస్ మార్కులుగా నిర్దేశించారు. పేపర్-1లో పెద్దగా వివాదాలు ఉండవు. 8వ తరగతిలోపే ప్రశ్నలు సరళి ఉంటుంది.. పైగా సర్వీస్ టీచర్లు తమ బోధనలో అన్ని సబ్జెక్టులు బోధిస్తారు. కానీ వివాదమంతా పేపర్-2లోనే! స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) గణితం టీచర్లకు పేప ర్2లో బయాలజీ సైన్స్ ప్రశ్నలు కూడా ఇస్తారు. అలాగే హైస్కూల్ స్థాయి తెలుగు ఇంగ్లిష్ ప్రశ్నలు అడుగుతారు. దీంతో టీచర్లు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇక స్కూల్ అసిస్టెంట్ బయాలజీ టీచర్ల పరిస్థితి దయనీయంగా ఉంది. వీరికి హైస్కూల్ స్థాయి గణితం ప్రశ్నలు ఇస్తుండడంతో అధిక శాతం ఉపాధ్యాయులు పరీక్షలో తప్పుతున్నారు. అంతేకాకుండా తెలుగు, ఇంగ్లిష్ సబ్జెక్టుల ప్రశ్నలు కూడా అడుగుతుండటతో ఇబ్బంది పడుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ సోషల్ టీచర్లకు కూడా ఇంగ్లిష్, తెలుగు సబ్జెక్ట్ నుంచి హైస్కూల్ స్థాయి ప్రశ్నలు రావడంతో వీరికి కూడా ఇబ్బందులు తప్పడం లేదు. సోషల్ నుంచి అడిగే ప్రశ్నలు మాత్రమే వీరికి ఊరటనిస్తున్నాయి. జూన్లో నిర్వహించిన టెట్ పరీక్షకు 23,623 మంది హాజరుకాగా, అందులో కేవలం 8,809 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. అదే సమయంలో నిరుద్యోగ అభ్యర్థులు 91,405 మంది పరీక్ష రాయగా 41,735 మంది పాస్ అయ్యారు.భాషా పండితుల పరిస్థితి అగమ్యగోచరం: భాషా పండితులకు పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. లాంగ్వేజ్ పండిట్ తెలుగు, హిందీ.. స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ, ఇంగ్లిష్ బోధించే వారికి తమ సబ్జెక్టుతో సంబంధం లేకుండా పేపర్-2లో గణితం, సోషల్ పరీక్ష రాయాలన్న నిబంధన ఆందోళ నకు గురిచేస్తుంది. తాము బోధించే సబ్జెక్టుల నుంచి గణితం, సైకాలజీ, సైన్స్, సోషల్ కు సంబంధించిన ప్రశ్నలు ఇస్తున్నారని వాపోతున్నారు. ప్రధాన డిమాండ్లు ఇవీ: డీఎస్సీ తరహాలోనే టెట్ కూడా సబ్జెక్టుల వారీగా నిర్వహించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. తాము బోధించే సబ్జెక్టుల నుంచే అత్యధికంగా ప్రశ్నలు అడగాలని, అర్హత మార్కులు తగ్గించాలని, జాతీయ స్థాయిలో కమిటీ వేసి టెట్లో సంస్కరణలు తీసుకురావాలని కోరుతున్నారు. ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న తరహాలో భాషా పండితులకు ప్రత్యేకంగా పేపర్-3 తీసుకురావాలనే డిమాండ్ ఉంది. ఈనెల 21న ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టెట్ నోటిఫికేషన్ ను ప్రభుత్వం జారీచేయనుంది. సెప్టెంబర్ 7 నుంచి 11వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి.ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు టెట్ నిర్వహణలో మార్పులు చేయాలని కోరుతున్నారు.టెట్ పరీక్షలను దృష్టిలో పెట్టు కొని నిర్ణీత కాలవ్యవధిలో టీచర్లకు ఆయా సబ్జెక్టుల్లో రిఫ్రెషింగ్ కోర్సులు నిర్వహిస్తే తప్ప ఈ పరిస్థితిలో మార్పు ఉండదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రిఫ్రెషింగ్ కోర్సులు టీచర్లకు వారి సబ్జెక్టుల్లో కూడా సానబెట్టినట్లు అవుతుందని అంటున్నారు.

## నేరేడుచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఈరోజు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు శ్రీమతి శ్రీవల్లి సాధారణ ప్రసవం



**నేరేడుచర్ల, మీడియా టుడే, రిపోర్టర్: జూలై 19:**

ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి మరో నిదర్శనంగా నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు ప్రభుత్వ ఉపాధ్యాయు రాలు శ్రీమతి శ్రీవల్లి విజయవంతంగా సాధారణ ప్రసవం ద్వారా 2.5 కిలోల బరువున్న పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. తల్లి, శిశువు ఇద్దరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్లు వైద్యులు తెలిపారు. శ్రీమతి శ్రీవల్లి ప్రభుత్వ పాఠశాలలో నిడమనూరు లో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ టీచర్ గా విధులు నిర్వహిస్తుండగా, ఆమె భర్త శ్రీ వినోద్ పలకవీడు మండలం కల్మెట్ తండా ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు గా సేవలందిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులైన ఈ దంపతులు ప్రభుత్వ వైద్యసేవలపై నమ్మకంతో నేరేడుచర్ల ప్రభుత్వ ఆసుపత్రిని ఎంపిక చేసుకోవడం విశేషం. వైద్యాధికారి డా. పున్న నాగిని నేతృత్వంలోని వైద్య బృందం అత్యంత నైపుణ్యంతో ప్రసవాన్ని విజయవంతంగా నిర్వహించింది. తల్లి, బిడ్డ ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నేరేడుచర్ల పీహెచ్‌సీకి డా. పున్న నాగిని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం, ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉండటంతో సాధారణ ప్రసవాల సంఖ్య పెరుగుతోందని వైద్యులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులే ప్రభుత్వ వైద్యసేవలను విశ్వసించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకోవడం ప్రజలకు ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు అభినందించారు.

## వరుణదేవుడి కోసం కప్పకాముడు(కప్పతల్లి)ఆట గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు

**మీడియా టుడే,జూలై 19/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో ఆదివారం రోజు వానదేవుని కోసం పూజలు నిర్వహించారు. వానలు 1నెల 18 రోజులు కావస్తున్నప్పటికీ ముఖం చాటేస్తున్నాయి. రోహిణి కార్తె నుంచి ఆరుద్ర కార్తె వరకు ఆశించిన వర్షాలు పడకపోవడంతో చిరుజల్లులైన కురవకపోవడంతో లింగరాజుపల్లి గ్రామంలో ఆత్మకూరు(ఎం)మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి మరియు ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి ఆధ్వర్యంలో గ్రామంలో సాంప్రదాయ ఆట కప్పకాముడు (కప్పతల్లి) ఆట ఆడుతూ గ్రామ బొడ్రాయికి గ్రామ దేవతలకు బిందెలతో మహిళలు నీరు నింపి వానమ్మా వానమ్మా ఒక్కసారి వచ్చిపోవా అంటూ వరుణ దేవుడిని ఆటపాటలతో ఊరు తిరుగుతూ కట్టేకు గొంగ్రు కప్ప వేపాకులపై ఉంచి పసుపు కుంకుమ వేసి ఇంటిఇంటికి తిప్పుతూ బిందెల నుండి బాయి దగ్గర నీళ్లు తెచ్చి పోస్తున్నారు. ఇలా చేయడం ద్వారా వర్షం వస్తుందని వారు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మహిళలు,రైతులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి స్కీం పై అవగాహన సదస్సు

**ఖమ్మం జూలై 19(మీడియా టుడే)**




ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జడ్జి ఆదేశాల మేరకు కొనిజర్ల మండలం బసవపురంలోని రైతు వేదిక నందు జాగృతి స్కీం పైన ఘనంగా ప్రోగ్రాం చేయడం జరిగింది ఈ యొక్క ప్రోగ్రాం ని ఉద్దేశించి పారా లీగల్ వాలంటీర్లు కోయిన్ని శంకర్రావు మానస బండి కోమలత తేరాల మాధవి లత మాట్లాడుతూ జాగృతి స్కీమ్ గురించి, ఉచిత న్యాయ సేవలు ఉచిత న్యాయ సలహాలు ఉచిత న్యాయ సహాయం గురించి ప్రజలకు వివరించడం అవగాహన కల్పించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, ఎంపీడీవో, ఐకెపి ఏపీఎం అంగన్వాడీ టీచర్స్ పారా లీగల్ వాలంటీర్స్ ఆశ కార్యకర్తలు గ్రామదీపికలు గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## పనులు వేగవంతంగా పూర్తి చేయాలి-ఎమ్మెల్యే



**కోదాడ, జూలై 19 (మీడియా టుడే)-:**

కోదాడ పట్టణంలో రూ 26 కోట్లతో నిర్మాణం చేస్తున్న 100 పడకల హాస్పిటల్ పనులను ఆదివారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పరిశీలించారు .హాస్పిటల్ నిర్మాణ పనులు వేగవంతం గా చేపట్టాలని కాంట్రాక్టర్ ను సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ దశరథ తదితరులు పాల్గొన్నారు.

## రామానుజమ్మ మృతి బాధాకరం సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**నడిగూడెం, జూలై 19(మీడియా టుడే)-:**



నడిగూడెం గ్రామానికి చెందిన ఎద్దు రామానుజమ్మ మృతి బాధాకరమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మృతురాలు నివాసం వద్ద ఆమె పార్థీహ దేహం పై పూల మాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, దున్నా మనీషా ప్రదీఫ్,పోలేబోయిన విజయ నాగరాజు, మామిడి రామకృష్ణ, కాసాని శైలజ సతీష్, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస, పందిరి వెంకటరెడ్డి, కాసాని వెంకన్న, గుండు శ్రీను,గుండు పాపయ్యా, కాసాని శివకృష్ణ, గుండు గోపాలకృష్ణ, నక్కా పుల్లయ్య తదితరులు ఉన్నారు.

# పల్లె దవాఖానాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- స్లాబు కూలిపోయే దశలో ఉన్న పల్లె దవాఖాన భవనం**

**వ్యకాస, ఐద్వా, డివైఎఫ్ఐ, ఆధ్వర్యంలో పాలడుగు పల్లె దవాఖాన సమస్యల అధ్యయనం.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

వైరా రూరల్ మండల పరిధిలో గల పాలడుగు గ్రామంలో గల పల్లె దవాఖాన సెంటర్ ను వ్యకాస, ఐద్వా, డివైఎఫ్ఐ బృందం సందర్శించి సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. ఈ సబ్ సెంటర్ పరిధిలో మూడు గ్రామాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుంది. ఈ సెంటర్ పరిధిలో బీపీ రోగులు 400 మంది, షుగర్ రోగులు 305 మంది, మరియు ఆరోగ్య సమస్యలకు ఈ హాస్పిటల్కు అనేకమంది రోగులు రోజు వస్తు పోతుంటారని అక్కడ పనిచేస్తున్న సిబ్బంది రోగులు బృందం దృష్టికి తెచ్చారు. అదేవిధంగా ఆరోగ్య సబ్ సెంటర్ భవనం స్లాబు పెచ్చులు ఊ డి, గోడలు పగిలిపోయి ప్రమాదకరంగా ఉందని, ఈ సబ్ సెంటర్ నందు త్రాగునీరు, బాత్రూములు మౌలిక సదుపాయాలు లేవని బృందం దృష్టికి వచ్చాయి. ఈ సందర్భంగా వ్యకాస, అధ్యక్ష కార్యదర్శులు బాణాల శ్రీనివాసరావు, తూము సుధాకర్, ఐద్వా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్ నాగుల్ పాషా మాట్లాడుతూ మూడు గ్రామాలకు చెందిన ప్రజలకు ఆరోగ్యం సేవలు అందించాల్సిన ఆసుపత్రి భవనం స్లాబ్ పెచ్చులు ఊడి, గోడలు పగిలిపోయి ప్రమాదకరంగా కూలిపోయే దశలో ఉందని ఇట్టి ఆసుపత్రికి కొత్త భవనం మంజూరు చేయాలని, ఆసుపత్రిలోని మౌలిక సదుపాయాలను ప్రభుత్వం వెంటనే కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేము అధికారంలోకి వస్తే వైద్య విద్యా రంగాలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం వైద్య, విద్య రంగాలకు బడ్జెట్లో తగినన్ని నిధులు కేటా యించ చలేదని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. మూడు గ్రామాల్లోని రోగులకు, బీపీ షుగర్ మందులు, వ్యాక్సిన్లు ఇతర వ్యాధులకు మందులు సరిపడా ప్రభుత్వం అందజేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమైంది కావున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆయా గ్రామాల్లోని దోమల నివారణకు పారిశుధ్య కార్యక్రమాన్ని అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా రూరల్ అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ, షేక్ సైనాబి , షేక్ హుస్సేన్ బి, షేక్ మజీద్ బి, షేక్ రెహానా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పౌర సమాజం నిరసన

**-కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి**

**సోనమ్ వాంగ్ చుక్ అక్రమ అరెస్టును ఖండించండి -సీసీ ఏ ప్రదర్శన.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవి కి రాజీనామా చేయాలని లేదా కేంద్ర ప్రభుత్వమే అతన్ని క్యాబినెట్ నుంచి తొలగించాలని ప్రత్యామ్నాయ పౌర సమూహ వేదిక కోరింది అనేకమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులు పడ్డ నేపథ్యంలో విద్యామంత్రి రాజీనామా చేయనందుకు నిరసనగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మెగాససే అవార్డు గ్రహీత పర్యావరణవేత్త సాంకేతిక నిపుణుడు సోనం వాంగ్సుక్ గత 22 రోజులుగా ఆమరణ నిరాహార దీక్షను చేస్తున్నఅతన్ని అక్రమంగా అరెస్టు చేసి హాస్పటల్లో బంధించడాన్నీ సి సి ఏ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసన గా ఈరోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో వివిధ రాజకీయ పార్టీల వారు ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు, విద్యార్థులు యువకులు మేధావులు పెద్ద ఎత్తున వరంగల్ క్రాస్ రోడ్ సెంటర్ నుండి కేబుల్ బ్రిడ్జి వరకు ప్రదర్శన నిర్వహించారుఈ కార్యక్రమంలో నాయకులు విజయ్, ఐ వి రమణారావు, రవి మారుతి, కాకి భాస్కర్, కిషోర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , దండి సురేష్ ,శేషగిరి , సురేందర్. సిపిఐ నాయకులు,బషీర్ , సుదర్శన్ రెడ్డి సిపిఎం నాయకులు, బందెల వెంకయ్య, రమేష్ మాస్ లైన్ నాయకులు మహబూబ్ అలీ బిఆర్ఎస్ నాయకులు



ఉడుగు వెంకటేశ్వరరావు ,ఎర్రమల్ల శ్రీనివాస్, పెరుమాళ్ళపల్లి శ్రీనివాసులు, శోభన్ , ధరావత్ రాములు, సాయిబాబా, దేవయ్య, కిషన్ నాయక్ ఎతపవ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# సోనమ్ వాంగ్ చుక్ చేపట్టిన దీక్షాకు అండగా నిరసన

**కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని: మాల సంఘం డిమాండ్**

**ఘనంగా అంబేద్కర్ జ్ఞాన మాల నిర్వహణ**



**ఎడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్ జూలై 19**

పర్యావరణ, విద్యావేత్త సోనం వాంగ్ చుక్ గత 21 రోజులుగా చేస్తున్న నిరాహార దీక్ష కు అండగా నిలుద్దాం అని జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు గుజ్జుక పరుశురాం శనివారం పిలుపునిచ్చారు. ఆయన పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆదివారం దమ్మాయిగూడ డివిజన్ ఆర్జీకే కాలనీలోని చైతన్యభూమి అంబేద్కర్ విగ్రహం వద్ద మాల సంఘం ఆధ్వర్యంలో జ్ఞానమాల కార్యక్రమం అనంతరం నిరసన తెలిపిన సంఘం నేతలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడువారాలుగా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద సిజేపి తో కలిసి నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు, టెక్నికల్, పేపర్ లీకేజీల పై కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రముఖ పర్యావరణ, విద్యావేత్త సోనమ్ వాంగ్ చుక్ చేపట్టిన నిరహార దీక్షను శనివారం అర్ధ రాత్రి పోలీసులు వచ్చి ఆయనను హాస్పిటల్ కు తరలించడం.. కేంద్ర ప్రభుత్వం నిరాహార దీక్ష ను చెడగొట్టే కుట్రేనని, దీనిని వ్యతిరేకిస్తూ సోనం వాంగ్ చుక్ కు దేశంలోని యువత, ప్రజలు అండగా నిలబడాలని జిల్లా వ్యాప్తంగా విద్యార్థి, యువత, వారి తల్లిదండ్రులను పరుశురాం కోరారు. ఆయన దీక్షా ను భగ్నం చేసే కుట్రలో బాగంగా దేశావ్యాప్తంగా వివిధ రంగాలలో పని చేస్తున్న నిపుణులు, ప్రజలు, విద్యావేత్తలు, యువత తీవ్ర ఆందోళనలకు గురౌతున్న క్రమంలో వెంటనే కేంద్ర ప్రభుత్వం పరీక్షల అవకతవకలులో జరిగిన తప్పిదాలకు జవాబుదారితనానికి విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ఒప్పించేలా చేయాలని, లేదా ప్రధాని నరేంద్రమోడీ, అమిత్ షా లు ధర్మేంద్ర ను మంత్రి పదవినుండి భర్తరఫ్ చేసి, సోనమ్ వాంగ్ చుక్ కు ఎలాంటి ప్రాణహాని జరుగకుండా చూడాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల మంచి భవిష్యత్ కొరకు విద్యావ్యవస్థలో పారదర్శకమైన జవాబుదారీతనాన్ని కోరుతున్న సోనమ్ వాంగ్ చుక్ డిమాండ్ న్యాయమైనది, ప్రజాస్వామికమైనదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని నిరసిస్తూ మాల సంఘం నేతలు చేసిన నినాదాలతో అంబేద్కర్ ప్రాంగణం (చైతన్య భూమి) దద్దరిల్లింది. కార్యక్రమంలో ఆర్జీకే కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోలాటి రాజు, ముఖ్యసలహా దారులు, అబ్బులు, యాటా రాజు, రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గౌతమ్, కోశాధికారి పాడుగుల రూప చంద్రమౌళి, ఈశ్వరి, సీనియర్ నాయకులు చెన్నయ్య, చంద్రమౌళి, సాయి బాబా, జయమయ్య, కనకరాజు, వినాయక రావు, వెంకటేశ్వర రావు, మనోజు, ప్రవీణ్, అప్పారావు, జనార్దన్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురిసి రైతన్నలు సుభిక్షంగా ఉండాలని పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు

**ఏటూరునాగారం, మీడియా టుడే:**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం 13వ వార్డుకు చెందిన మహిళలు గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతన్నలు పండించిన పంటలు సమృద్ధిగా దిగుబడి ఇవ్వాలని, గ్రామ ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ ఆదివారం పోచమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆషాఢ మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఆలయానికి చేరుకున్న మహిళలు ముందుగా అమ్మవారి ఆలయాన్ని శుభ్రపరిచి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం పోచమ్మ అమ్మవారికి పవిత్ర జలాలతో నీళ్ల అభిషేకం నిర్వహించి, కుంకుమాభిషేకం, పంచదార అభిషేకం చేశారు. సంప్రదాయ పద్ధతిలో కొబ్బరికాయలు కొట్టి, పసుపు, కుంకుమ సమర్పించి, దీపారాధన నిర్వహించారు. మహిళలు భక్తిగీతాలు ఆలపిస్తూ అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, వాగులు జలకళతో నిండిపోవాలని, భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగిపోవాలని ప్రార్థించారు. రైతులు అప్పుల బాధల నుంచి బయటపడి పంటలు సమృద్ధిగా పండించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, గ్రామంలో ప్రతి కుటుంబం సుఖశాంతులతో జీవించాలని, ఎలాంటి అంటువ్యాధులు, ప్రకృతి విపత్తులు సంభవించకుండా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మొక్కులు చెల్లించారు. పూజల అనంతరం మహిళలు ప్రత్యేక హారతులు ఇచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.



గ్రామంలో ఐకమత్యం, శాంతి, సుభిక్షం నెలకొనాలని కోరుతూ సామూహికంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు మహిళలు, గ్రామ పెద్దలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఆర్టీసీ గడ్‌చందా బస్సు

**- కూలిన విద్యుత్ తీగలతో తప్పిన పెను ప్రమాదం.**





**భైంసా జూలై 19 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

:భైంసా డిపోకు చెందిన గడ్‌చందా వెళ్లే ఆర్టీసీ బస్సు దేగాం గ్రామం వద్ద విద్యుత్ ఇనుప స్తంభాన్ని ఢీకొనడంతో విద్యుత్ తీగలు ఒక్కసారిగా కిందపడిపోయి పెను ప్రమాదం తప్పింది. ఘటన సమయంలో సమీపంలో చిన్నారులు ఆడుకుంటుండటంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించింది. అయితే డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని కాలనీవాసులు ఆరోపించారు. స్థానికుల వివరాల ప్రకారం, భైంసా డిపోకు చెందిన టా 18 ౨ 0973 నంబర్ గల గడ్‌చందా బస్సు ఆదివారం భైంసా నుంచి బయలుదేరి దేగాం గ్రామానికి చేరుకున్న సమయంలో విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో స్తంభానికి అమర్చిన విద్యుత్ తీగలు ఒక్కసారిగా కిందకు పడిపోయాయి. అయితే బస్సు డ్రైవర్ ముత్తన్న ప్రమాదాన్ని పట్టించుకోకుండా బస్సును ఆపకుండా ముందుకు వెళ్లిపోయాడని గ్రామస్థులు ఆరోపించారు. ఘటన అనంతరం సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి, గ్రామ ప్రజలతో కలిసి బస్సు తిరిగి వచ్చే వరకు వేచి ఉండి దేగాం గ్రామంలో బస్సును నిలిపివేశారు. డ్రైవర్, కండక్టర్‌ను నిలదీసి ప్రమాదానికి గల కారణాలపై వివరణ కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ బస్సు డీఎం మేనేజర్‌తో మాట్లాడుతూ, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాన్ని వెంటనే తొలగించి రోడ్డు పక్కన కొత్త స్తంభం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బస్సులో సుమారు 50 మంది ప్రయాణికులు ఉన్నారని, విద్యుత్ తీగలు బస్సుపై పడితే పెద్ద ప్రాణనష్టం జరిగేదని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి విద్యుత్ శాఖ సిబ్బందితో సమన్వయం చేసి తాత్కాలికంగా విద్యుత్ తీగలను సరిచేయించి, కాలనీలోని ఇళ్లకు తిరిగి విద్యుత్ సరఫరా పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనపై స్పందించిన అధికారులు, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామస్థులు మాత్రం నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# పిట్లంలో వర్షాల కోసం ప్రత్యేక నమాజ్

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 19**



పిట్లం మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ఆదివారం ముస్లిం సోదరులు మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా రెండు రకాత్‌ల సలాతుల్ ఇస్తిస్కా (వర్ష ప్రార్థన) నమాజ్‌ను సామూహికంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక నమాజ్‌కు మౌలానా ముఫ్తీ జంషీద్ నాయకత్వం వహించి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లాహ్‌ను వేడుకుంటూ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# వర్షాలు కురవాలని పూజలు

**కాగజ్ నగర్, మీడియా టుడే జూలై 19**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుతూ గ్రామస్థులు మహిళలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిర్పూర్ నియోజక వర్గంలో వర్షాలు కురిసి పంటలు పండాలని పసిడి పంటలతో పాటు ప్రజలంతా పిల్లా పాపలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ గ్రామ దేవత లక్ష్మి దేవత గ్రామ పొలిమేరు భీమన్న ఆలయాల్లో పాలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో డప్పు చప్పుళ్ళతో విధులగుండ నీళ్లతో చల్లపరుస్తూ ర్యాలీగా భీమన్న ఆలయం పోచమ్మ ఆలయం వద్దకు చేరుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు గ్రామస్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించిన కంబాపూర్ గ్రామస్థులు

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూలై 19:**



పిట్లం మండలం కంబాపూర్ గ్రామంలో ఆదివారం గ్రామస్థులు కట్ట మైసమ్మతో పాటు గ్రామ దేవతలకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో సుఖశాంతులు, రైతులకు మంచి పంటలు కలగాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారినిదర్శించుకున్నారు.

# కొండాపూర్‌లో కన్నులపండువగా జగన్నాథ రథయాత్ర!

**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై 19**



కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలో జగన్నాథ రథయాత్ర అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. బంజారాహిల్స్ ఇస్కాన్ టెంపుల్ మరియు హరే కృష్ణ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వేడుకను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ యాదవ కురుమ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రఘునాథ్ యాదవ్ ప్రత్యేక పర్యవేక్షణలో జరిగిన ఈ పవిత్ర యాత్రలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని, జగన్నాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్ర యాత్రకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. హరినామ సంకీర్తనలు, భక్తుల జయజయధ్వానాల మధ్య జగన్నాథుడి రథం ముందుకు సాగింది. భక్తులంతా స్వామివారిని దర్శించుకుని, పూజలు నిర్వహించి తరించారు.

# అనంతగిరి ముత్యాల పోచమ్మను దర్శించుకున్న S S . కేబుల్ యాజమాన్యం కూర అంజిరెడ్డి దంపతులు

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 19**



ఇల్లంతకుంట మండలములోని అనంతగిరి శ్రీ ముత్యాల పోచమ్మను ఆదివారం రోజు ఉదయం ఎస్ ఎస్ , కేబుల్ యాజమాన్యం సభ్యులు కూర అంజిరెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు వారికి అనంతగిరి గ్రామ ఉప సర్పంచ్ బాలకిషన్ , ఆలయం డైరెక్టర్ ముత్యం గౌడ్ తో పాటు ఆలయ పూజారులు చెలిపూరి రాజు. చెలిపూరి సత్యం. చెలిపూరి పవన్ తో పాటు పలువురు కూర అంజిరెడ్డి దంపతులకు మరియు కుటుంబ సభ్యులకు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ముత్యాల పోచమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి కూర అంజిరెడ్డి దంపతులకు శాలువాలతో సన్మానించడము తో పాటు అమ్మవారి ప్రసాదం వారికి అందించడం జరిగింది. తదనంతరం కూర అంజిరెడ్డి మాట్లాడుతూ ముత్యాల పోచమ్మను దర్శించుకున్న నాకు చాలా సంతోషంగా ఉందని వారి అనుగ్రహం అందరిపై ఉండాలని పాడి పంట ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకోవడం జరిగింది అని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ డైరెక్టర్లు గ్రామ ఉప సర్పంచ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నేడు కోదాడకు మంత్రి ఉత్తమ్ రాక

## రూ.258 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు శంకుస్థాపన

**కోదాడ, జూలై 19 (మీడియా టుడే)-:**



కోదాడలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మరో కీలక అభివృద్ధి ప్రాజెక్టు సిద్ధమైంది. మంత్రి ఉత్తమ్ సోమవారం సాయంత్రం 5 గంటలకు మున్సిపాలిటీ పరిధిలోని రంగా థియేటర్ సమీపంలో రూ. 258 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుతో పట్టణంలో పరిశుభ్రత, మౌలిక వసతులు మరింత మెరుగుపడనున్నాయి.

# ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి.. "మన వార్డు -- మన బాధ్యత" కార్యక్రమం



**జగదేవపూర్, జూలై 19 (మీడియా టుడే)**

జగదేవపూర్ మండలం వెంకటాపూర్ (బి.జి) గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ ఆధ్వర్యంలో "మన వార్డు -- మన బాధ్యత" కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆదివారం రెండు వార్డులను సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నారు. తొలి విడతలో మొదటి, రెండో వార్డులను సందర్శించి ఇళ్ల పరిసరాలు, తాగునీటి ట్యాంకులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు పరిశుభ్రత అత్యంత ముఖ్యమని తెలిపారు. ఇళ్ల చుట్టూ నీరు నిల్వ లేకుండా చూడాలని, తాగునీటి ట్యాంకులను తరచూ శుభ్రం చేయాలని, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే వేయాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాబు, వార్డు సభ్యులు కనకమ్మ, మాధవి, బాలమణి, బాలరాజు, రవి, యాదగిరి, సుధాకర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కిషోర్, ఆరోగ్య కమిటీ అధ్యక్షుడు బలరాం, గణేష్, యువకులు వెంకటేష్, భాస్కర్, యాదగిరి, నర్సింలు, బాల వికాస్ మండల్ కోఆర్డినేటర్ రమేష్, ఎంపీడబ్ల్యూలు లక్ష్మణ్, బుచ్చమ్మ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# గడ్డమల్లయ్యగూడలో ఉచిత ఆరోగ్య శిబిరం

**యాచారం, జూలై 19 (మీడియా టుడే):**



మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ గ్రామంలో సర్పంచ్ అర్చన మంగా జంగయ్య ఆధ్వర్యంలో అద్వయ హాస్పిటల్ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సలహాలు, మందులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అర్చన మంగా మాట్లాడుతూ, "గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు ముందుకు వచ్చిన అద్వయ హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఇలాంటి ఆరోగ్య శిబిరాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయి. ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి ఇటువంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు. శిబిరంలో డాక్టర్ ఈ. ప్రియతం రెడ్డి, డాక్టర్ డి. శ్రావణి రెడ్డి ఆధ్వర్యంలో బీపీ, షుగర్ , ఈసీజీ, సీబీపీ, లివర్ ఫంక్షన్ టెస్ట్, కిడ్నీ ఫంక్షన్ టెస్ట్, హెచ్‌బీఏ1సీ, గ్రూప్ టెస్ట్ తదితర ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అద్వయ హాస్పిటల్ అడ్వైజర్ కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ గౌర లక్ష్మణ్, వార్డు సభ్యులు వెంకటేష్,మమత ,శ్రీరాములు, జంగయ్య,నీలమ్మ,జయమ్మ, శ్రీశైలం,శివాని, శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు బీరప్ప,జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ యార వెంకటేష్,సురేష్ రెడ్డి,అంజయ్య, అర్చన చంద్రయ్య. గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపురంగ్రామపంచాతీ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి



**నేలకొండపల్లి జూలై 19 మీడియా టుడే ప్రతిరోజు**

నేలకొండపల్లి మండల పరిధిలోని సదాశివపురం గ్రామంలో దాదాపు 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ. గృహ నిర్మాణ. సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి. సదాశివపురంగ్రామపంచాయతీ సర్పంచ్ పాలపాటి సురేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆదరపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి. ఆర్డీవో శ్రీనివాస్. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు. పాలేరు డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంపల ప్రమీల. నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలిగోవిందరావు. సదాశివపురం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నాగేల్లి పుల్లమ్మ. వార్డుమెంబర్లు. నోసిన నాగరాజు. దుంపలభవాని. బీమాల అలివేలు. బీమాల సునీత. బుల్లెద్దు చైతన్య. తమ్మి నాగమణి. నేలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్య. నేలకొండపల్లి మండల తాసిల్దార్ రాంప్రసాద్. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధు. సదాశివ పురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. బీమాల కోటేశ్వరరావు(మరి అన్న) ఇందిరమ్మ కమిటీ సభ్యులు. దుంపల సుధాకర్. మేళ్లచెరువు నాగేశ్వరరావు. ఎంగ్రాతి శ్రీను. దుంపల బాలస్వామి. మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంపల శౌరి. నోసిన లక్ష్మయ్య. పాలపాటి రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంబావి మండలం పోలీస్ స్టేషన్లో మంత్రి అనుచరుల ఆదేశాలతో

# చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న అధికారులు

**అది తప్పా ఒప్పా కాదు తాము చెప్పిందే చేయాలన్న మంత్రి అనుచరుల ఆర్డరు!**

**నిషయా స్థితిలో పోలీస్ అధికారులు రెండున్నర సంవత్సరంలో ఐదు మంది ఎస్సైలు బలి**

**మంత్రి అనుచర్ల ఆదేశాలు కాదంటే ఎస్సై గార్లకు ఎస్పీ అటాచ్మెంట్ బదిలి లేదా సస్పెండ్!**

**అధికార పార్టీ గ్రూప్ రాజకీయాలతో పోలీస్.రెవెన్యూ అధికారులకు ముందు నుయ్యి వెనక గొయ్యి**

**ఎటు వెళ్లినా నుయ్యి గొయ్యి లో పడుతున్న అధికారులు**

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జులై 19**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామ పంచాయతీ పోస్ట్ మ్యాన్ గౌతం వృధాప్య. వికలాంగుల పెన్షన్ కుసంబంధించిన విషయములో రెండు లక్షలు దోపిడీ గత వారం రోజుల క్రితం జరిగింది పోస్ట్ మ్యాన్ స్థానిక పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది స్థానిక ఎస్సై ఇందులో మైనర్ బాలుడు తరుణపై అనుమానంతో స్థానిక పోలీసులు పోలీస్ స్టేషన్ కు పిలిపించి మంత్రి ముఖ్య అనుచరుడు ఒప్పుకుంటే దెబ్బలు ఉండవ్. నేనున్నానంటూ బలవంతముగా ఒప్పించారని మైనర్ బాలుడు వాపోయారు. మంత్రి అనుచరుల ఆదేశంతో అతని ముందే విచక్షణ రహితంగా కొట్టారు చివరకి తరుణ్ మైనర్ బాలునికి సంబంధించిన సామాజిక వర్గం ఎస్సైని నిలదీసి ఎలాంటి సమాచారం లేకుండా మైనర్ బాలుని ఏ విధంగా కొట్టారని నిగ్గదియగా పూర్తి వివరాలు సేకరిస్తామని పిర్యాదు చేసిన పోస్ట్ మ్యాను గౌతమును పోలీస్ స్టేషన్ కు పిలిపించి పోలీసులు కొట్టారని ఇదెక్కడి న్యాయం అని పలువురు చర్చించుకుంటున్నారు. చివరకు అదే డిపార్ట్ మెంట్ లో పని చేసే అయ్యవారిపల్లికి సంబంధించిన జాఫర్ అనే వ్యక్తి పై విచారణ చేస్తూన్న క్రమములో మంత్రి అనుచరుల ప్రమేయంతో కేసు పక్క దారి మళ్లించి పిర్యాదు చేసిన పోస్ట్ మ్యాన్ గౌతంకు 80.000 అదే డిపార్ట్ మెంట్ లో పని చేసిన అయ్యవారిపల్లికి సంబంధించిన జాఫర్కు పోస్ట్ మ్యాన్ కు 80.000 రూపాయలు తరుణ్ మైనర్ బాలునికి 40. 000 రూపాయలు జరిమానా వేసి ఈ డబ్బులు తీసుకో కేసు లేదు. పాసు లేదు ఇంకా వెళ్లండి అని చేతులేత్తేసిన పోలీసులు దొంగను పట్టుకొని చట్టము ముందు నిలపెటాల్సిన పోలీసులు చట్ట వ్యతిరేకంగా అస్సలు దొంగను తపించారా!! ఇందులో మతలబు ఏమిటి ఇందులో మంత్రి అనుచరుల ప్రమేయమా ? పోలీసులకు ముడుపులా ? లేక రెండా ? పోలీసులు ఏది ఏమైనా ఇలాంటి నిర్ణయాలకు కారకులు ఎవ్వరు పైఅధికారులు దివ్య దృష్టితో చూడాల్సిన అవసరం ఉందని చట్ట పరిధిలో పని చేస్తే నేర చరిత్ర అదుపులో ఉంటుందని ఇలా దొంగలను గుర్తించి గుర్తించనట్లు డ్రామాలు ఆడితే జరుగబోయే నేర చరిత్ర పెరుగుతుందని ఇప్పటికే ఈ మండలములో జరిగిన మంత్రి స్వంత ఊరి పరిధిలో జరిగిన ఓడ్ల దొంగతనం సస్పెన్షన్ లక్ష్మీపల్లి గ్రామ పరిధిలో జరిగిన బొడ్డు శ్రీధర్ రెడ్డిని అత్యంత దారుణ మర్డర్ సస్పెన్షన్ ఇంకా వెలుగులోకి రాని కేసులు ఎన్నో సార్లు చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్లో జరిగిన కాఫ్పర్ దొంగలను పట్టుకుని చట్టానికి అప్పచెప్పలేని చేతకాని వ్యవస్థలా పోలీస్ సంస్థ వున్నదా భవిష్యత్లో శాంతి భద్రతలు గాలిలో దీపమేనా ? పై విషయం అంతటికి మంత్రి ముఖ్య అనుచరుల ఆగడాలే అంటున్న స్థానిక మండల ప్రజలు.




## ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నుండి

# ఉద్యమకారుల ఫోరం అధ్యక్షునికి ఆహ్వానం

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం**

**ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు : శీలం స్వామికి ఆహ్వానం**

**మీడియా టుడే వలిగొండ జూలై :19**



తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నుండి ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామిని సంప్రదింపుల సమావేశంలో పాల్గొనేందుకు తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఆహ్వానం పంపారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టాల్సిన విధానాలు చర్యలపై సమగ్ర నివేదికను రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ ఉద్యమంలో వివిధ దశల్లో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులతో కమిటీ సంప్రదింపులు సమావేశాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగా శీలం స్వామిని కమిటీ ఆహ్వానించింది. ఈ ఆహ్వానం వలిగొండ తెలంగాణ ఉద్యమానికి ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు.

# మహబూబ్ నగర్‌లో మ్యాడ్ మంకీస్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్. జూలై19(మీడియా టుడే:-**

మహబూబ్ నగర్ నగరం, తిరుమల హిల్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "మ్యాడ్ మంకీస్" రెస్టారెంట్‌ను ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నగర అభివృద్ధిలో భాగంగా ఆధునిక వసతులతో కొత్త వ్యాపార సంస్థలు ఏర్పడటం ఆనందదాయకమని తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రెస్టారెంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, కార్పొరేటర్లు ఎంపీ ప్రవీణ్ కుమార్, రమేష్ రెడ్డి, ప్రశాంత్ నాయకులు రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పట్టణంలో రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలి

## -సుంకరి జంగయ్యగౌడ్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 19:**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న రోడ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సుంకర జంగయ్య గౌడ్ సంబంధిత అధికారులను కోరుతున్నారు.పట్టణంలోని ప్రధాన రహదారులు తవ్వి పనులు ప్రారంభించినప్పటికీ, వాటిని సకాలంలో పూర్తి చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై గుంతలు, దుమ్ము,బురద కారణంగా వాహనదారులు, పాదచారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే ఈ రోడ్లపై అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అత్యవసర సేవలైన అంబులెన్స్‌లు, పాఠశాల బస్సులు, ప్రజా రవాణా వాహనాలు కూడా రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. వ్యాపారులు సైతం దుమ్ము,ట్రాఫిక్ సమస్యల కారణంగా నష్టపోతున్నట్లు చెబుతున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ పరిస్థితిని అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే గుర్తించి, యుద్ధప్రాతిపదికన రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేసి, సురక్షితమైన రాకపోకలకు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనుల వేగాన్ని పెంచి,నాణ్యతతో కూడిన రోడ్లను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

# వ్యక్తికేంద్రాల ఇన్చార్జిల సమావేశం

## పాల్గొన్న బిజెపి పాలేరు ఇంచార్జ్ నున్నారవికుమార్

**నేలకొండపల్లి జూలై 19 మీడియా టుడే ప్రతినిధి**




ఆదివారం నేలకొండపల్లిలో శక్తి కేంద్ర ఇన్చార్జిల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ పాలేరు నియోజకవర్గ ౖ రవికుమార్ పాల్గొన్నా రు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.సర్ ప్రక్రియ లో భాగంగా హెల్ప్ డెస్కులు ఏర్పాటుచేసి బి ఎల్ ఏ టు లను బూత్ అధ్యక్షులు పూర్తిస్థాయిలో పనిచేసి కొత్త ఓటర్లను చేర్చే విధంగా. డబల్ ఓట్లను తీసివేయటం చేయాలని ఆయన చెప్పారు. ప్రతి పోలింగ్ బూత్ కమిటీలనుపూర్తిస్థాయిలో ఏర్పాటుచేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని. రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వాటిని ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రవికుమార్ పిలుపునిచ్చారు. పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త నాయకుడు ప్రజా ఉద్యమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. జరిగింది. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు సుధాకర్ ఉపాధ్యక్షుడు పురాణం దివాకర్ ,కొండహర్షవర్ధన్.మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు. బాజా రామకృష్ణ. సీనియర్ నాయకులు నున్నా వెంకటేశ్వర్లు, సురేపల్లి జ్ఞాన రత్నం, సోషల్ మీడియా కన్వీనర్ కందరబోయిన గోపి. తదితరులు పాల్గొన్నారు.

# పదవి ఉన్నా లేకున్నా పాలేరు ప్రజల గుండెల్లో తనే లీడర్

## కందాల ఉపేందర్ రెడ్డి

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : పదవులు రావచ్చు,పోవచ్చు,కానీ జనాల గుండెల్లో సంపాదించుకున్న స్థానం ఎప్పటికీ చెరిగిపోదు.మాట ఇస్తే వెనకడుగు వేయడు మాజీ పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిజనం ఆపదలో ఉంటే చూస్తూ ఊరుకోడు.ఫోన్ చేస్తే సామాన్య కార్యకర్త అయినా గుర్తుంచుకొని ఫోన్ లిఫ్ట్ చేసి ఆప్యాయంగా పలకరిస్తాడు. పాలేరు ప్రజలు ఎవరు ఫోన్ చేసిన ఫోన్ ఎత్తి సామాన్య మనిషిలాగ అప్పుడు ఇప్పుడు మాట్లాడుతూనే ఉంటాడు. రైతుకు అండగా, పేదవాడికి నీడగా నిలిచిన మనసున్న నాయకుడు.రైతు బిడ్డల కోసం – సొంత డబ్బుతో రైతు వేదికను ఏర్పాటు చేశాడు.పేద విద్యార్థుల కోసం – లక్షల్లో ఫీజు సాయం చేశాడు. అనారోగ్యంతో ఉన్నోడి కోసం – సొంత ఖర్చుతో కార్పొరేట్ వైద్యం అందించాడు. అడిగింది లేదనడు.. లేనిది ఉందనడు, ఇది తన నైజం,కష్టమొస్తే నేనున్నానంటూ, ముందుండే ధీరుడు, ప్రజా సేవలోనే తన మార్గం ఒక చుక్కాని , చనిపోయిన ప్రతి కుటుంబానికి ?10,000 ఆర్థిక సహాయం అందించి ఓదార్చే మంచి మనసు,పదవిలో ఉన్నా లేకున్నాపాలేరు గుండె చప్పుడు కందాళ.

# చేబర్తిలో వర్షాల కోసం కప్పతల్లి ఆట ఆడిన చిన్నారులు

**చిన్నారుల వినూత్న నిరసన కప్పతల్లి ఆట**

**వర్షాల కోసం దేవుడిని ప్రార్థిస్తూ కప్పతల్లి ఆట**



**మర్కూక్ జూలై 19మీడియా టూ డే**

రాష్ట్రంలో వర్షాలు ఆలస్యం కావడంతో సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి గ్రామంలోని చిన్నారులు వినూత్నంగా నిరసన తెలిపారు. వర్షాలు పడాలని కోరుతూ గ్రామంలోని బాలబాలికలు కప్పతల్లి ఆట ఆడి అందరినీ ఆకట్టుకున్నారు.గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు చెందిన చిన్నారులు ఒక కప్పను తీసుకువచ్చి దానికి చిన్న కుండను కట్టి, ఊరేగింపుగా గ్రామ వీధుల్లో తిరిగారు.కప్పా కప్పా వర్షం కురిపించు పంటలు పండించు అంటూ పాటలు పాడుతూ ఇంటింటికి తిరిగి బియ్యం సేకరించారు.సేకరించిన బియ్యంతో పొంగలి వండి గ్రామ దేవతకు నైవేద్యం పెట్టారు. అనంతరం కప్పను నీటి కుంటలో వదిలిపెట్టి వర్షం కోసం ప్రత్యేక పూజలు చేశారు.ఉపాధ్యాయులు చెప్పిన మాటల్లో చిన్నారుల మాటల్లో వర్షాలు లేకపోతే పంటలు పండవని. అందుకే మేము కప్పతల్లి ఆట ఆడాం.త్వరగా వర్షం పడాలి" అని చిన్నారులు అమాయకంగా చెప్పారు.ఈ తరహా సంప్రదాయ ఆటను చిన్నారులు ఆడటంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పిల్లల భక్తిని చూసి దేవుడు కరుణించి వర్షం కురిపించాలని కోరుకున్నారు.

# హ్యాండ్లూమ్ వివర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ దాసి శంకర్ కి కార్యవర్గానికి సత్కారం

**మీడియా టుడే, జూలై19/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కటకం వెంకటేశం మరియు సామల సిద్ధులు ఆదివారం రోజు ఆలేరు హ్యాండ్లూమ్ వివర్స్ కో- ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన దాసి శంకర్ కి మరియు వారి కార్యవర్గానికి శాలువాలు కప్పి చిరు సత్కారం చేసినారు.

# ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా నరేష్, సాయికృష్ణలు ఎన్నిక



**మీడియా టుడేఏటూరునాగారం, జూలై 19,**

ఏటూరునాగారం మండల కేంద్రంలోని సీబీఎస్ బ్యాంకు ఫస్ట్ ఫ్లోర్ లో ఆదివారం ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల ఫోటో గ్రాఫర్స్ సర్వ సభ్య సమావేశం అధ్యక్యుడు వాసుదేవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాని ముఖ్య అథిదిగా ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడదాసు సునిల్ కుమార్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్ వృత్తి నమ్ముకుని జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరు సంఘం చేపట్టిన కార్యక్రమాలకు సహకరించాలన్నారు. అంతేకా కుండా నూతనంగా ఫోటో స్టూడియోలు పెట్టుకున్న వారు, ఔట్ డోర్ ఫోటో గ్రాఫర్లు ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘంలో శాశ్వత సభ్యత్వాలు, కుటుంబ భరోసా స్కీంలు తీసుకోవాలని కోరారు. శాశ్వత సభ్యత్వాల ద్వార సభ్యులకు కలిగే లబ్దీలను ఆయన వివరించారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల ఫోటో గ్రాఫర్స్ నూతన కమిటి ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షులుగా మడిగల సురేష్ (సాయిరాం స్టూడియో), కార్యదర్శిగా చిదురాల సాయికృష్ణ (సాయిక్రిష్ణ స్టూడియో)లను ఏక గ్రీవంగా ఎంపిక చేశారు. కోషాధిరిగా గడదాసు వెంకటేశ్వర్లు (దేవా స్టూడియో), ఉపాధ్యక్షులుగా చిదురాల వాసుదేవ్ ( వెన్నెల స్టూడియో), సహాయ కార్యదర్శిగా పింగిళి లక్ష్మణ్ రెడ్డి (లక్కి ఫోటోగ్రాఫర్), ప్రచార కార్యదర్శిగా బండి రమేష్ (సదాశివ స్టూడియో), కార్యవర్గ సభ్యులుగా వంగరి రాజశేఖర్, మంచాల నర్సింహారావు, అమరాజు రాజెంద్రప్రసాద్, బోడ సారయ్య, బూర వెంకటేశ్వర్లు, పెద్దబోయిన బాలకృష్ణలను ఎనుకున్నారు. నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శి, కోషాధికారులకు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిపురం చంద్రశేఖర్, లొటపెటల సర్వేశ్వరరావు, చిదురాల గంగాధర్, చిదురాల శంకర్ భవాని, బట్టు గోపి, గుండ్లపెల్లి కార్తీక్, భూక్య రవింద్రనాధ్ ఠాగూర్, ఎర్రల్ల నాగరాజు, ప్రదీప్, గణేష్ లు పాల్గొన్నారు.

# చిగురుమామిడి మండల బీజేపీ ఉపాధ్యక్షుడిగా పెసరి హరీష్

**గురుమామిడి మండల రిపోర్టర్**
**మీడియా టుడే , జూలై 19**


చిగురుమామిడి మండలం భారతీయ జనతా పార్టీ నూతన మండల కమిటీలో మండల ఉపాధ్యక్షుడిగా పెసరి హరీష్ నియమితులైన సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పెసరి హరీష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చిగురుమామిడి మండల బీజేపీ అధ్యక్షులు పోలోజు సంతోష్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నూతన మండల కమిటీ ఏర్పాటుకు మార్గదర్శకత్వం వహించి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ , జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా చిగురుమామిడి మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తానని, ప్రతి కార్యకర్తతో కలిసి పార్టీని ప్రజల్లో మరింత బలంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. అలాగే పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తతో సమన్వయంతో పనిచేస్తూ, పార్టీ అధికారంలోకి వచ్చే దిశగా నిరంతరం సేవలందిస్తానని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని కల్పించిన పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వానికి, తనకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రతి బీజేపీ కుటుంబ సభ్యులకు పెసరి హరీష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# మహబూబ్ నగర్ ప్రాజెక్టుల సాధనకు కృషి చేస్తాం

## ఎంపి మల్లు రవి. -బీడు భూముల సాగునీటి సమస్య పరిష్కారానికి సమిష్టి కృషి అవసరం

### - అంతర్రాష్ట్ర సమన్వయం కీలకం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్‌నగర్. జూలై19(మీడియా టుడే):-**

ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రాజెక్టుల సాధనకు తనవంతు కృషి చేస్తానని నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి పేర్కొన్నారు . మహబూబ్ నగర్ నగరంలోని క్రౌన్ ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బీడు భూముల సాగునీటి సమస్యలు, పెండింగ్ ప్రాజెక్టులపై విస్తృత రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపితో కలిసి , ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ రైతుల యొక్క ప్రయోజనాలే తమకు ముఖ్యం అని ఆయన చెప్పారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో రైతులను మోసం చేసిందని, ప్రాజెక్టులు పూర్తి చేయకుండానే పూర్తి చేసినట్లుగా హంగామా చేసిందన్నారు. ఈ పరిస్థితి చూస్తే మళ్ళీ నాటి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన ఉద్యమమే గుర్తుకు వస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేస్తే బీడు భూములను సస్యశ్యామలం చేయవచ్చని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాలు కలిసి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాలమూరు జిల్లా వలసల జిల్లాగా, వెనుకబడిన ప్రాంతంగా ఉండేదని, కానీ ప్రస్తుతం అన్ని విధాలా అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్, ఆర్థిక వ్యవస్థ కూడా బలంగా ఉండడమే కాదు అప్పట్లో కొత్త రాష్ట్రం కాబట్టి బ్యాంకులు కూడా విరివిరిగా సహాయం చేశాయని, కాని ఇప్పుడు పరిస్థితి అలా లేదని డబ్బు రీపేమెంట్ చేస్తే కానీ నిధులు బ్యాంకులు ఇవ్వలేవని , అయినా పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు కోసం బడ్జెట్ లో 5,6 వేల కోట్లు కేటాయించవచ్చు కాని వాటితో ప్రాజెక్టు పూర్తి కాదని కనీసం 30 వేల కోట్లు కావాలని ఆయన చెప్పారు. నిజాలను నిర్భయంగా చెప్పాలని , నిజాయితీగా మాట్లాడాలని, అలా మాట్లాడితే సమస్య పరిష్కారం లభిస్తుందని ఆయన చెప్పారు. ఇలాంటి రౌండ్ టేబుల్ సమావేశాల్లో రైతులను కూడా భాగం చేయాలని, సమస్యలపై స్పష్టమైన అవగాహన కల్పించి, సరైన పరిష్కార మార్గాలను చూపుతాయని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మహబూబ్ నగర్ వెనుకబాటు పరిస్థితులు, సాగునీటి ప్రాజెక్టుల లోపాలే ప్రధాన కారణమని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత కూడా మన మహబూబ్ నగర్ నీటి బాధల ద్వారానే వచ్చిందన్న విషయాన్ని గుర్తుచేసిన ఆయన, ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా మహబూబ్ నగర్ మట్టి బిడ్డ రేవంత్ రెడ్డి ఉండడంతో పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు 90 శాతం పూర్తయిందని చెప్పడం వాస్తవానికి విరుద్ధమని విమర్శించారు. ఉద్దండాపూర్ వద్ద పనుల పరిస్థితి ఆశించిన విధంగా లేదని అక్కడ బొందల గడ్డను తలపిస్తుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని జేఏసీ నాయకులకు సూచించారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్య పద్ధతుల్లో అన్ని వేదికలపై పెండింగ్ ప్రాజెక్టులపై చర్చలు జరిపి ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ ఆరోపణలకంటే రైతుల భవిష్యత్తు ముఖ్యమని, పార్టీలకు అతీతంగా నిజాయితీతో పనిచేస్తేనే శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అలాగే అంతర్రాష్ట్ర సమన్వయం ప్రాధాన్యతను వివరించిన ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టు ఎలా జీవనాడిగా మారిందో, అలాగే తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు రైతులకు ప్రాణాధారంగా మారాలని తెలిపారు. కృష్ణా నది నీటి వినియోగంపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు కలిసి చర్చలు జరిపితేనే స్థిర పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. పాలమూరు ప్రాంతానికి సాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యతగా ఉందని, ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రాజెక్టులు పూర్తి అయితే లక్షల ఎకరాలకు నీరు అందడంతో రైతుల జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. ఇటీవల తుంగభద్ర డ్యామ్ కొత్త గేట్ల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హాజరై గేట్లను ప్రారంభించడమే కాకుండా, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆర్‌డీఎస్ అంశంపై చర్చించి సహకారం కోరిన విషయాన్ని వెల్లడించారు. రాజకీయ ఆరోపణలకంటే కార్యాచరణపై దృష్టి పెట్టి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లాలని, పాలమూరు అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సహకారంతో అన్ని ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి నాయకులు సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఫరూఖ్ హుస్సేన్, జెఎసి నాయకులు బెక్కం జనార్ధన్, వీరబ్రహ్మాచారి, సీనియర్ సిటిజన్స్ ఫోరం నాయకులు జగపతి రావు, కార్పొరేటర్లు ఎంపి ప్రవీణ్ కుమార్, రమేష్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సి.యం సహాయ నిధి పేదలకు వరం:యం.సి కోటిరెడ్డి

**హాలియా టౌన్ నల్లగొండ జిల్లా మీడియా టు డే రిపోర్టర్**

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం, హాలియా పట్టణంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైననల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి గారు.నియోజకవర్గంలో పలు గ్రామాలకు చెందిన 50 మందికి మంజూరైన 15 లక్షల 50వేల రూపాయల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బి.ఆర్.యస్ పార్టీ శ్రేణుల సమక్షంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.యం సహాయ నిధి పేదలకు వరం లాంటిది అని,ఆపద సమయంలో పేద ప్రజల వైద్యానికి సి.యం సహాయ నిధి భరోసా కల్పిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ ముఖ్య సలహాదారుడు పురుషోత్తం,సర్పంచ్ లు కూన్ రెడ్డి భాస్కర్ రెడ్డి,షేక్ కరీం,హాలియా పట్టణ బి.ఆర్.యస్ మాజీ అధ్యక్షుడు.వడ్డే సతీష్ రెడ్డి,మరియు మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ సీనియర్ నేతలు, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్న చిన్నారికి ఆపన్నహస్తం:

## రూ. 50,000 ఆర్థిక సాయం అందించిన బీఆర్ఎస్ నేతలు

**ములుగు జిల్లా వేంకటాపురం మండలం జులై19(మీడియా టుడే)**



బెస్తగూడెం గ్రామానికి చెందిన గుండారపు రాజేష్, మమత దంపతుల 7 ఏళ్ల కుమార్తె జాహ్నవి 'బ్రౌన్ క్యాన్సర్' అనే తీవ్రమైన ఆరోగ్య సమస్యతో బాధపడుతోంది. చిన్నారికి మెరుగైన వైద్యం అందించే క్రమంలో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోందని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు మరియు ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత గారు వెంటనే స్పందించారు.మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి అండగా నిలిచిన నాయకులు, చిన్నారి వైద్య చికిత్స కోసం తమ వంతు సహాయంగా రూ. 50,000/- (యాభై వేల రూపాయలు) నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న వారికి సాయం చేయడం తమ బాధ్యతని, చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాడూరి రఘు, బట్టు గోపి, మంచర్ల నాగేశ్వరావు, బట్టు నాగేందర్, రెబ్బల సత్యం, బట్టు కొమరయ్య, ఎర్రల్ల సారయ్య మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది..

# రైతులంతా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి

## కురుమిద్ద సర్పంచ్ పులగూర్ల కృష్ణారెడ్డి

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధిజులై 19**



ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలంటే రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని కురుమిద్ద గ్రామ సర్పంచ్ పులగూర్ల కృష్ణారెడ్డి కోరారు.ఇప్పటికీ కొంతమంది రైతులు నమోదు చేయించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, వారు ఇక ఆలస్యం చేయకుండా రేపు ఉదయం 10 గంటల నుంచి బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు .భవిష్యత్తులో యూరియా బుకింగ్‌తో పాటు పలు ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానంగా ఉండనున్నందున ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, సిబ్బంది సహకారంతో నమోదు ప్రక్రియ నిర్వహిస్తారని,గ్రామంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పులగూర్ల కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

మీడియా టుడే

సోమవారం, జూలై 20, 2026

# ప్రతిభకు గుర్తింపు నెమ్మది రిత్విక్‌కు బ్రౌన్ అండ్ బ్లాక్ బెల్ట్

**మౌలాలిలో ఘనంగా కరాటే బెల్ట్ పరీక్షలు**

**ముఖ్య అతిథిగా ఉప్పల్ జోన్ అదనపు డీసీపీ ఎన్. వెంకటరమణ**

**వంద మంది విద్యార్థుల పాల్గొనికతో విజయవంతమైన బెల్ట్ పరీక్షలు**




**ఉప్పల్, జూలై 19 (మీడియా టుడే ప్రతినిధి):** కరాటే ఫెడరేషన్ ఆఫ్ షోటోకన్ ఇండియా ఆధ్వర్యంలో గణేష్ మాస్టర్ నిర్వహణలో మౌలాలిలో కరాటే బెల్ట్ పరీక్షలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఉప్పల్ జోన్ అదనపు డీసీపీ ఎన్. వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై బెల్ట్ పరీక్షలను ప్రారంభించి విద్యార్థులను అభినందించారు.వివిధ ప్రాంతాల నుంచి సుమారు వంద మంది కరాటే విద్యార్థులు, కరాటే మాస్టర్లు, శిక్షకులు ఈ బెల్ట్ పరీక్షల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించిన పరీక్షలు విజయవంతంగా ముగిశాయి.మాస్టర్ శివ శిక్షణలో క్రమశిక్షణతో సాధన చేస్తున్న నెమ్మది రిత్విక్ బెల్ట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి బ్రౌన్ అండ్ బ్లాక్ బెల్ట్ సాధించాడు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ ఎన్. వెంకటరమణ చేతుల మీదుగా రిత్విక్‌కు బ్రౌన్ అండ్ బ్లాక్ బెల్ట్‌తో పాటు ధ్రువపత్రాన్ని అందజేసి ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎన్. వెంకటరమణ మాట్లాడుతూ, కరాటే విద్య విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలను పెంపొందించడంతో పాటు ఆత్మరక్షణకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.గణేష్ మాస్టర్ మాట్లాడుతూ, నిరంతర సాధన, పట్టుదల, క్రమశిక్షణతోనే ఉన్నత విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు. మాస్టర్ శివ మాట్లాడుతూ, నెమ్మది రిత్విక్ సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కరాటే మాస్టర్లు, శిక్షకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇస్కాన్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర

## "హరే రామ హరే కృష్ణ" నామస్మరణతో మార్మోగిన పట్టణం



**మీడియా టుడే : నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం: (జూలై 20)** బోధన్ పట్టణంలో ఆధ్యాత్మికతకు, సమానత్వానికి ప్రతీకగా నిలిచే ప్రపంచ ప్రసిద్ధ పూరీ శ్రీ జగన్నాథ రథయాత్ర వేడుకగా .స్థానిక ఇస్కాన్ భక్త బృందం, అశోక్ నిత్యదాస్ ప్రభు, రాధికా మాతాజీ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి అలివేణి మంగ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. రథాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించిన రథంపై శ్రీ జగన్నాథ, బలభద్ర, సుభద్ర దేవి విగ్రహాలను కొలువుదీర్చి ఊరేగింపుగా తీసుకెళ్లారు. అచన్ పల్లి అలివేణి మంగ ఆలయం నుండి ప్రారంభమైన రథయాత్ర అంబేద్కర్ చౌరస్తా, కొత్త బస్టాండ్ వయా టీటీడీ కళ్యాణ మండపం వరకు సాగింది. పూర్తి మార్గమంతా పట్టణ వీధులు "హరే రామ హరే కృష్ణ" నామస్మరణతో వార్మోగిపోయాయి.ఈ రథయాత్రలో ప్రత్యేక ఆకర్షణలు భక్తుల కాకట్టుకున్నాయి ఇస్కాన్ భక్త బృందం నేతృత్వంలో హరినామ సంకీర్తనలు చిన్నారుల భరతనాట్యం, కూచిపూడి ప్రదర్శనలు భక్తులను అలరించాయి భక్తులకు ఒక లక్ష పది వేల కాకినాడ కాజా, లను స్వామి వారి ప్రసాదంగా పంపిణీ చేశారు.రథం వెళ్తున్న మార్గమంతా భక్తులు నీరాజనాలు పలికి భక్తిని చాటుకున్నారు. టీటీడీ కళ్యాణ మండపం వద్దకు రథయాత్ర చేరుకోవడంతో వేడుకలు ఘనంగా విజయవంతంగా ముగిశాయి. అనంతరం నిర్వాహకులు భక్తులందరికీ స్వామివారి మహా అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ రథయాత్ర బోధన్ భక్తుల్లో ఆధ్యాత్మిక శోభను నింపిందని ఇస్కాన్ నిర్వాహకులు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా కోట వీరస్వామి నియమాకం



**మీడియా టుడే గరిడేపల్లి జూలై 19:** హైదరాబాద్ అమర జ్యోతి పరంగణంలో లో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న చైర్మన్ వెంకటాచారి నగరికంటి కిరణ్ కలిసి సూర్యాపేట జిల్లా తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం అధ్యక్షులుగా కోటవిరస్వామి నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో దగా పడ్డటువంటి కళాకారులందరిని ఏకం చేస్తూ తెలంగాణ ఉద్యమంలో నిష్పక్షపాతంగా తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన నిరుద్యోగ కళాకారుల కు ఉద్యోగం వచ్చేదాకా ఉద్యమిస్తానని, దగాపడ్డ కళాకారులందరినివేకం చేస్తూ తెలంగాణ సారధిలోఉద్యోగాల సాధనకై ధనవంతు కళాకారులను కలుపుకొని కృషి చేస్తానని మాట్లాడారు, నాపై నమ్మిక ఉంచి ఈ పదవిని నాకు ఇచ్చినటువంటి రాష్ట్ర కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఉద్యమ కళాకారులు,పేరాల యాదగిరి జీవాది ప్రవీణ్ కుమార్,కొంద్రు కుమార్ నగర కంటి చిరంజీవి,పొడపంగు దేవయ్య, పందిరి సైదులు,కంజర శీను డాక్టర్ సలీం పాల్గొన్నారు



# నూతన కార్యవర్గం ఎన్నిక

**రాయికల్-మీడియా టుడే-జూలై 19:** రాయికల్ ఆర్యవైశ్య పట్టణ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా గంప ఆనందం, ప్రధానకార్యదర్శిగా చింత అశోక్, కోశాధికారిగా అనంతుల సంపత్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కమిటీ నిర్వాహకులు ఎలుగందుల సత్యనారాయణ, చౌడారపు లక్ష్మీనారాయణ, పిప్పరి జగన్, నాగమల్ల శ్రీకర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్‌కు ఆర్థిక సహాయం



**రాయికల్-మీడియా టుడే-జూలై 19:** రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామానికి చెందిన అంగోత్ శ్రావణి క్లోమగ్రంధి వ్యాధితో బాదపడుతుంది. ఆపరేషన్ కు 15 నుండి 20 లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. అమె ఆర్థిక పరిస్థితి చూసి గ్రామానికి చెందిన బజరంగ్దళ్ యూత్ సభ్యులు ఆదివారం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ



**రాయికల్- మీడియా టుడే-జూలై 19:** రాయికల్ పట్టణంలోని లలితాంబిక శక్తిపీఠం ఆధ్వర్యంలో వారాహి నవరాత్రి సందర్భంగా ఆదివారం బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనంతో తరలివచ్చి లలితా మాతకు భోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు రామకృష్ణ, జగదీశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రతి రైస్ మిల్లు యజమానికి ఓటు హక్కు కల్పించాలి

**ఉమ్మడి వరంగల్ జిల్లా మిల్లర్ల డిమాండ్**

**రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో పాత బైలా రద్దు చేసి ఒక మిల్లు ఒక ఓటు విధానం అమలు చేయాలని తీర్మానం**



**ములుగు జిల్లా జూలై19(మీడియా టుడే)** రాష్ట్ర ప్రభుత్వానికి సీఎంఆర్ అందజేస్తున్న ప్రతి రైస్ మిల్లు యజమానికి రాబోయే రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా రైస్ మిల్లర్లు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో ములుగులో జరిగిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ పరిధిలోని ఆరు జిల్లాల అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, 2013 నుంచి రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌కు ఎన్నికలు జరగకపోవడంతో ఒకే కార్యవర్గం కొనసాగుతోందని, గ్రామీణ ప్రాంత మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆ కమిటీ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.మిల్లర్ల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా రైస్ మిల్లర్లు రాష్ట్ర అసోసియేషన్ నుంచి బయటకు వచ్చారని తెలిపారు. తిరుగుబాటుకు భయపడిన రాష్ట్ర కమిటీ కార్యవర్గాన్ని రద్దు చేయడం ఉమ్మడి జిల్లా మిల్లర్ల ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.ప్రస్తుతం అమల్లో ఉన్న 25 వేల మెట్రిక్ టన్నుల సీఎంఆర్‌కు ఒక ఓటు అనే నిబంధన చిన్న, మధ్యతరహా రైస్ మిల్లర్లకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక మిల్లు ఒక ఓటు విధానాన్ని అమలు చేసి, మిల్లు నడుపుతున్న ప్రతి యజమానికి ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లర్లను ఏకం చేసి ఎన్నికల కమిటీపై ఒత్తిడి తీసుకువస్తామని, అవసరమైతే ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆల్ ఇండియా రైస్ మిల్లర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు తోట సంపత్ కుమార్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవునూరి అంజయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనెల రవీందర్, జనగామ జిల్లా అధ్యక్షుడు ముత్తయ్య, భూపాలపల్లి జిల్లా గౌరవాధ్యక్షుడు కోరే రవి, మహబూబాబాద్ జిల్లా కోశాధికారి సతీష్‌తో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

# మెకానిక్‌ల ఐక్యత ఆపదలో ఆదుకుందాం

**మర్కూక్ లో టూ వీలర్ మెకానిక్ ల సర్వసభ్య సమావేశం**

**మృత మెకానిక్ కుటుంబానికి 50 వేల ఆర్థిక సాయం - మెకానిక్ లకు అండగా నిలిచిన సంఘం**

**మహేష్ బాబు కుటుంబానికి ఆర్థిక చేయూత - టూ వీలర్ మెకానిక్ ల మహా సర్వసభ్య సమావేశం**



**మర్కూక్ జూలై 19(మీడియా టూ డే )** మర్కూక్ మండల కేంద్రంలో టూ వీలర్ మెకానిక్స్ మండల అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షులు కొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా మెకానిక్ సంఘం మహా సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు తాడిసిన వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొంతం చందు, కోశాధికారి టి. నరసింహ చారి, మర్కూక్ గ్రామ సర్పంచ్ బుల్లె రాణి మల్లేశం పాల్గొన్నారు. ఈ సమావేశానికి గజ్వేల్, దుద్దెడ, జగదేవ్‌పూర్, నంగునూర్, వర్గల్ , సిద్దిపేట నుండి మెకానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా ఇటీవల మృతి చెందిన కొండ మహేష్ బాబు ఆత్మకు శాంతి చేకూరాలని 2 నిమిషాలు మౌనం పాటించారు. సమావేశంలో గుండెపోటు కారణంగా మెకానిక్ కొండ మహేష్ బాబు మరణించడం చాలా బాధాకరమైన విషయమని తెలిపారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయంగా సిద్దిపేట జిల్లా మెకానిక్ యూనియన్ తరపున 10,000, మర్కూక్ మండల మెకానిక్ యూనియన్ 30,000,మర్కూక్ సర్పంచ్ రాణి మల్లేశం 5,000,జగదేవ్‌పూర్ రాగుల కనకయ్య 5,000 అందజేసి మృతుని కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా మర్కూక్ గ్రామ సర్పంచ్ రాణి మల్లేశం మాట్లాడుతూ మర్కూక్ మండల కేంద్రంలో మెకానిక్ భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మెకానిక్ సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ మనలో ఎవరికైనా కష్టం వస్తే అందరం కలిసి ఆదుకోవాలనీ ఇదే మన సంఘ యొక్క బలం అని పేర్కొన్నారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అందరూ ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి,మర్కూక్ మండల అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షులు కొండ బాలకృష్ణ, కోశాధికారి శ్రీరామ్ నరేష్, ప్రధాన కార్యదర్శి గణేష్, సహాయ కార్యదర్శి ఆనంద్ యాదవ్, కార్యవర్గ సభ్యులు పులి రవి, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, మరియు వివిధ మండలాల మెకానిక్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవే నా ధ్యేయం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**భైంసా, జూలై 19 మీడియా టుడే జిల్లా ప్రతినిధి** రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన ధ్యేయమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం భైంసా పట్టణంలోని ఎస్.ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 125 మంది లబ్ధిదారులకు రూ.55 లక్షల 58 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజలకు ఆరోగ్యపరమైన అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో తన కార్యాలయంలోనే ప్రత్యేకంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తులు త్వరగా పరిశీలించి ప్రభుత్వం నుంచి సహాయం అందేలా ప్రత్యేకంగా ఇద్దరు పీఏలను నియమించినట్లు చెప్పారు.గతంలో కంటే వేగంగా సేవలు అందిస్తూ, గత రెండున్నర సంవత్సరాల కాలంలో 5 వేల మందికి పైగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించినట్లు ఎమ్మెల్యే వివరించారు. పేద కుటుంబాలకు ఇలాంటి సహాయం ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉండటం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు.నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని చెబుతూ, ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మహిళా సంఘ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణం వంటి అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం సహకారంతో భారీ ఎత్తున నిధులు తీసుకొస్తున్నామని చెప్పారు.దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రూ.325 కోట్ల నిధులు కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి ఓ దాత రూ.30 కోట్ల విరాళం ప్రకటించడం ఎంతో శుభపరిణామమని, దీని ద్వారా ఆలయ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అంతకుముందు మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తాత్రి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, కుంటాల మండల నాయకుడు బి.వి. రమణారావు, కుంటాల సర్పంచ్ గజేందర్, భైంసా పట్టణ, మండల అధ్యక్షులు రావుల రాము, సిరం సుష్మారెడ్డి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏనుపోతుల మల్లేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యేగా పవార్ రామారావు పటేల్ గుర్తింపు పొందారని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు తీసుకొచ్చి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్న నాయకుడని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి. గంగాధర్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# టూ వీలర్ మెకానిక్‌లు ఐక్యమంత్యంగా ఉండాలి

**-మృతి చెందిన తోటి మెకానిక్ కుటుంబానికి నగదు అందజేత**

**-మర్కుక్ మండల అధ్యక్షులు రాజు,ఉపాధ్యక్షులు కొండ బాలకృష్ణ**



**మర్కుక్ జూలై 19 : మీడియా టుడే** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో టూ వీలర్ మర్కూక్ మండల అధ్యక్షులు రాజు ఉపాధ్యక్షులు కొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో మహా సర్వసభ్య సమావేశం ఆదివారం నాడు మర్కుక్ లో గల ప్రవేటు హాల్ లో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు తడిసిన వెంకట్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు కొంతం చందు,కోశాధికారి టి.నరసింహ చారి,సహాయ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి,కార్యవర్గ సభ్య లు పులి రవి,శ్రీనివాస్ రెడ్డి,కుమార్,మర్కూక్ గ్రామ సర్పంచ్ బుల్లె రాణి మల్లేష్ హాజరయ్యారు.వారు మాట్లాడుతూ టూ వీలర్ మెకానిక్ సభ్యులందరూ ఐక్యమత్యంగా ఉండాలని సూచించారు. మర్కుక్ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మార్కుక్ మండల కేంద్రంలో మెకానిక్ భవన నిర్మాణం గురించి తమ వంతు కృషి చేసి అతి త్వరలో భవన పనులు ప్రారంభం అయేవిదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో గజ్వేల్,దుద్దెడ,జగదేవ్ పూర్, నంగునూర్,వర్గల్,సిద్దిపేట మెకానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.చేబర్తి గ్రామానికి చెందిన కొండ మహేష్ బాబు ఇటీవల ఆకస్మాతుగా గుండె పోటుతో మరణించాడు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని 2 నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా సిద్దిపేట జిల్లా మెకానిక్ యూనియన్ సభ్యులు 10,000 రూపాయలు,మర్కూక్ మెకానిక్ యూనియన్ సభ్యులు 30,000 రూపాయలు, మర్కూక్ గ్రామ సర్పంచ్ రాణి మల్లేష్ 5000 రూపాయలు,జగదేవపూర్ రాగుల కనకయ్య 5000 రూపాయల నగదును మృతుని కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు కొండ బాలకృష్ణ మాట్లాడుతూ మనలో ఎవరికైనా కష్టం వస్తే అందరం కలిసి ఆదుకోవాలని, ఇదే మన సంఘ బలం" అని పేర్కొన్నారు.మృతుని కుటుంబానికి మండల మెకానిక్ తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మర్కూక్ మండల అధ్యక్షులు రాజు,ఉపాధ్యక్షులు కొండ బాలకృష్ణ,కోశాధికారి శ్రీరామ్ నరేష్,ప్రధాన కార్యదర్శి గణేష్,సహాయ కార్యదర్శి ఆనంద్ యాదవ్ వివిధ మండలాల మెకానిక్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మహబూబ్‌నగర్. జూలై19( మీడియా టుడే ప్రతినిధి):-** మహబూబ్ నగర్ జిల్లాలోని ఏనుగోండ లో మరియు లక్ష్మి నగర్ కాలనీ లో గల పీఎస్ నెంబర్.81,82,83,84,85 లలో ఎస్ ఐ ఆర్-2026 ఫారమ్‌ల డిజిటలైజేషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ఎస్ ఐ ఆర్ 2026 ఫారమ్‌ల డిజిటలైజేషన్ పురోగతిని సమీక్షించి, జరుగుతున్న పని నాణ్యత మరియు ఖచ్చితత్వాన్ని పరిశీలించారు అలాగే ఈ ప్రక్రియలో నిమగ్నమైన అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడారు. అత్యున్నత స్థాయి ఖచ్చితత్వం, పారదర్శకత మరియు డేటా సమగ్రతను పాటిస్తూ, నిర్ణీత గడువులోగా డిజిటలైజేషన్ పనిని పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో భాగంగా, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎస్ ఐ ఆర్. -2026 కార్యక్రమం మరియు పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కిరన్, మండల గిర్దావర్ నర్సింగ్ పాల్గొన్నారు.

